అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :239 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ గురువారం- 05 - మార్చి - 2026

## 12 ఏళ్లకోసారి వచ్చే మహా ఘట్టం - ఇంద్రకీలాద్రిపై 'మహా కుంభాభిషేకం'



విజయవాడ కనకదుర్గమ్మ సన్నిధిలో అద్భుత ఆధ్యాత్మిక ఘట్టం

మార్చి 6 నుంచి 8 వరకు వేడుకలు

విచ్చేయనున్న కంచి కామకోటి పీఠాధిపతి

ముఖ్యమంత్రి, మంత్రులకు ప్రత్యేక ఆహ్వానాలు

అమరావతి : బెజవాడ దుర్గమ్మ ఆలయం ఒక అద్భుతమైన ఆధ్యాత్మిక ఘట్టానికి వేదిక కాబోతోంది. అదే 'మహా కుంభాభిషేకం'. ఇది ప్రతి ఏటా వచ్చే పండుగ కాదు. పన్నెండేళ్లకు (పుష్కర కాలం) ఒకసారి మాత్రమే వచ్చే అత్యంత అరుదైన, పవిత్రమైన క్రతువు. ఆగమ శాస్త్రోక్తంగా ఈ నెల 6 నుంచి 8వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఇంద్రకీలాద్రిపై ఈ మహా యజ్ఞం కన్నుల పండువగా జరగనుంది. ఈ ఉత్సవం కేవలం ఒక పండుగ మాత్రమే కాదు, మిగతా..2లో

## ఆరంభంలోనే నిప్పులు కక్కుతున్న సూర్యుడు



వడదెబ్బ బారిన పడకుండా ఈ జాగ్రత్తలు తీసుకోండి

మార్చి ఆరంభంలోనే మండిపోతున్న ఎండలు

వరంగల్ జిల్లాలో 36 డిగ్రీలకు చేరుకున్న ఉష్ణోగ్రత

వాతావరణ శాఖ విడుదల చేసిన వెదర్ ఔట్ లుక్ లో వెల్లడి

హైదరాబాద్: ఈ ఏడాది ఫిబ్రవరిలోనే ఎండలు మొదలయ్యాయి. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. దీంతో ఈ నెల, ఏప్రిల్ , మే నెలల్లో పరిస్థితి ఏమిటనే ఆందోళన మొదలైంది. వరంగల్ జిల్లా డోర్నకల్ లో ఉష్ణోగ్రత మంగళవారం 36 డిగ్రీలకు చేరుతుంది. గత వారం రోజుల నుంచి ఉక్కపోత అధికంగా ఉండటంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. మరి రానున్న రోజుల్లో పగలు, రాత్రి వేళల్లో సాధారణం కన్నా అధిక ఉష్ణోగ్రత నమోదయ్యే అవకాశం ఉందని మిగతా..2లో

### రాష్ట్రంలో 25 వేల మంది
## బోగస్ ఉద్యోగులు



2

- నకిలీ ఉద్యోగులను సృష్టించిన ఏజెన్సీలపై ఆడిట్ చేసి కేసులు పెట్టాలని ఆదేశం
- మార్చి 6 నుంచి 99 రోజుల పాటు 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం
- ఇసుక మాఫియా, అక్రమ మైనింగ్‌పై కఠినంగా లేకుంటే కలెక్టర్లపై చర్యలని హెచ్చరిక

### ఇవి మనిషి సృష్టించిన
# తీవ్ర విషాదాలు

- ఇరాన్‌లోని పాఠశాలపై మిస్సైల్ దాడిలో 165 మంది విద్యార్థినులు మృతి
- తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన కేటీఆర్
- ఈ యుద్ధాలు రాబోయే తరాలకు తీరని శోకాన్ని మిగిలిస్తాయని వ్యాఖ్య



హైదరాబాద్ : ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా జరుపుతున్న దాడులు తీవ్రరూపం దాల్చాయి. దక్షిణ ఇరాన్‌లోని మినాబ్ పట్టణంలో ఉన్న 'షజ్రే తయ్యెబా' బాలికల ప్రాథమిక పాఠశాలపై జరిగిన మిస్సైల్ దాడిలో 165 మంది విద్యార్థినులు మరణించారన్న వార్త ప్రపంచవ్యాప్తంగా విషాదం కలిగించింది. ఈ ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల శిథిలాల కింద చిక్కుకుని మరణించిన ఆ 165 మంది బాలికల సామూహిక అంత్యక్రియలకు సంబంధించిన వీడియోలు, ఫొటోలను కేటీఆర్ తన అధికారిక ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. యుద్ధం వెనుక కారణాలు ఏవైనా, ఇలాంటి మారణహోమాలు మనిషి సృష్టించిన తీవ్ర విషాదాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ యుద్ధాలు రాబోయే తరాలకు కేవలం తీరని శోకాన్ని, వినాశనాన్ని మాత్రమే మిగుల్చుతాయని కేటీఆర్ హెచ్చరించారు.

### ఐఏఎస్, ఐపీఎస్‌లను
# బెదిరిస్తున్నారు


**ముఖ్యమంత్రిపై హరీశ్ రావు సంచలన ఆరోపణలు**

- ముఖ్యమంత్రికి పరిపాలన చేయడం రావడం లేదని విమర్శ
- ఐపీఎస్, ఐఏఎస్‌లను పదేపదే బదిలీ చేస్తున్నారన్న హరీశ్ రావు
- రెండున్నరేళ్లలో రెండుసార్లు భారీ ఎత్తున బదిలీ చేశారన్న హరీశ్ రావు



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐఏఎస్, ఐపీఎస్‌లను బెదిరిస్తున్నారంటూ బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన ఆరోపణలు చేశారు. కలెక్టర్ల సదస్సులో ఆయన బెదిరింపు ధోరణిలో మాట్లాడుతున్నారని ఆరోపించారు. మిగతా..2లో

### శ్రీలంక తీరంలో ఇరాన్ నౌకపై సబ్‌మెరైన్ దాడి.. 101మంది గల్లంతు



2

- ఇజ్రాయెల్-అమెరికా కూటమి, ఇరాన్ మధ్య యుద్ధంతో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ శ్రీలంక దక్షిణ తీరంలో ఇరాన్‌కు చెందిన నౌకపై జలాంతర్గామి దాడి జరిగింది. ఈ దాడిలో 101 మంది గల్లంతయ్యారు.

కొలంబో: ఇజ్రాయెల్-అమెరికా కూటమి, ఇరాన్ మధ్య యుద్ధంతో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ శ్రీలంక దక్షిణ తీరంలో ఇరాన్‌కు చెందిన నౌకపై జలాంతర్గామి దాడి జరిగింది

### ప్రజలను ప్రేమించే నేను కావాలా?
## ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని నడిపే స్టాలిన్ కావాలా?

- అధికార డీఎంకే, సీఎం స్టాలిన్‌పై విరుచుకుపడ్డ విజయ్
- ఇప్పటికే తన అభిమానులు ఎన్నికల ప్రచారం మొదలుపెట్టేశారని వ్యాఖ్యలు



ఢిల్లి : తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌పై తమిళగ వెట్రి కజగం (టీవీకే) చీఫ్ విజయ్ తీవ్ర విమర్శలు చేశారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలను ప్రేమించే విజయ్ కావాలా? లేదా ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని నడిపే స్టాలిన్ సర్ కావాలా? అని ప్రజలను కోరారు. సీఎం స్టాలిన్ తనను సైలెంట్‌గా ఉంచడానికి ప్రయత్నించినప్పటికీ, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఇంట్లో ఉన్న విజయ్‌లను (అభిమానులు, కార్యకర్తలనుద్దేశించి) నిశబ్దంగా ఉంచలేరని ఎద్దేవా చేశారు. తంజావూరులో జరిగిన బహిరంగ సభలో విజయ్ ఈ మేరకు వ్యాఖ్యానించారు. "తాను నటించిన జననాయగన్ చిత్రానికి మద్దతు ప్రకటించినందుకు సీఎం స్టాలిన్‌కు ధన్యవాదాలు. తమిళనాడు త్వరలో టీవీకే సర్కార్ అధికారంలోకి వస్తుంది. మిగతా..2లో

### మోదీ పర్యటన తర్వాత ఇరాన్‌పై దాడులు..
## ఇజ్రాయెల్ రాయబారి ఏమన్నారంటే..

- ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడి చేయడానికి రెండు రోజుల ముందు భారత ప్రధాని నరేంద్ర మోదీ ఇజ్రాయెల్‌లో పర్యటించారు.
- ఫిబ్రవరి 25, 26 తేదీల్లో రెండు రోజుల పాటు మోదీ పర్యటన సాగింది.



ఇరాన్ - ఇజ్రాయెల్ దేశాల మధ్య గత ఐదు రోజుల నుంచి యుద్ధం నడుస్తోంది. ఫిబ్రవరి 28వ తేదీన ఇజ్రాయెల్, అమెరికా దళాలు సంయుక్తంగా ఇరాన్‌పై బాంబు దాడులు చేశాయి. ఇరాన్ నాయకులే లక్ష్యంగా టెహ్రాన్‌లోని 30 చోట్ల బాంబు దాడులు జరిగాయి. ఈ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ, ఆయన భార్య, కూతురు, అల్లుడు, మనవడు ప్రాణాలు కోల్పోయారు. శనివారం జరిగిన దాడుల్లో ఖమేనీ చనిపోగా.. మరుసటి రోజు ఈ విషయాన్ని ఇరాన్ అధికారికంగా ప్రకటించింది. ఇజ్రాయెల్, అమెరికాలపై ప్రతి దాడులకు దిగింది.

ప్రధాని పర్యటన ముగిసిన రెండు రోజులకు..

ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడి చేయడానికి రెండు రోజుల ముందు భారత ప్రధాని నరేంద్ర మోదీ ఇజ్రాయెల్‌లో పర్యటించారు. మిగతా..2లో

### సత్తెనపల్లిలో నాకున్న 22 ఎకరాల పొలాన్ని సర్వే చేయాలని నోటీసులు ఇచ్చారు



2

- తన ఆస్తులను లక్ష్యంగా చేసుకుని వేధిస్తున్నారన్న అంబటి
- చంద్రబాబు, లోకేశ్ కు వేరే పనేం లేదా అని ప్రశ్న
- గుంటూరులోని తన నివాసానికి కూడా నోటీసులు ఇచ్చినా ఆశ్చర్యపోనని వ్యాఖ్య

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ కక్ష సాధింపు చర్యలు మితిమీరిపోయాయని, కూటమి ప్రభుత్వం తన ఆస్తులను లక్ష్యంగా చేసుకుని వేధిస్తోందని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత అంబటి రాంబాబు ఆరోపించారు.

## వర్సిటీల్లో 3,371 పోస్టులు ఖాళీ
# 3 నెలల్లో యుద్ధప్రాతిపదికన భర్తీ



- పాఠశాల విద్యాశాఖ, ఉన్నత విద్యాశాఖ బడ్జెట్ డిమాండ్లపై అసెంబ్లీలో మాట్లాడిన మంత్రి నారా లోకేశ్
- 2019-24 మధ్య విద్యాశాఖలో తీవ్ర విధ్వంసం జరిగిందని, 10 లక్షల మంది విద్యార్థులు బడులకు దూరమయ్యారని వెల్లడి

అమరావతి : విద్యా రంగంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయని మంత్రి నారా లోకేశ్ అన్నారు. అలానే ఆంధ్రా మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రపంచానికి చూపిస్తామని తెలిపారు. పాఠశాల విద్యాశాఖ బడ్జెట్ రూ.32,308 కోట్లు, ఉన్నత విద్యాశాఖ రూ.2,566 కోట్ల బడ్జెట్ డిమాండ్లపై మంత్రి అసెంబ్లీలో మాట్లాడారు. 2019-24 మధ్య విద్యాశాఖలో తీవ్ర విధ్వంసం జరిగిందని, 10 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ బడులకు దూరమయ్యారని మండిపడ్డారు. మిగతా..2లో

### మంత్రి ఆనంపైకి దూసుకొచ్చిన
## వైఎస్సార్‌సీపీ సభ్యులు

**మండలిలో గందరగోళం**



- శ్రీవారి లడ్డూ అంశంపై శాసనమండలిలో వాగ్వాదం
- మంత్రి ఆనం పైకి దూసుకొచ్చిన వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ మాధవరావు
- మంత్రుల జోక్యంతో సర్దుమణిగిన ఇరువర్గాల మధ్య ఘర్షణ

అమరావతి : తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారం పై దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మిగతా..2లో

## మొదటి పేజీ తరువాయి

## సత్తెనపల్లిలో నాకున్న 22 ఎకరాల పొలాన్ని సర్వే చేయాలని నోటీసులు ఇచ్చారు

తన కుటుంబంపై జరిగిన దాడులను రాష్ట్ర ప్రజలంతా గమనిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. సత్తెనపల్లిలో తనకు ఉన్న 22 ఎకరాల పొలాన్ని సర్వే చేయాలంటూ ఎమ్మార్వో కార్యాలయం నుంచి నోటీసులు ఇచ్చారని ఆయన తెలిపారు. రీజినల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల ఆదేశాల మేరకు తనిఖీలు చేస్తున్నామని రెవెన్యూ సిబ్బంది తనకు చెప్పారని వెల్లడించారు. తన పొలంలో ఉన్న స్విమ్మింగ్ పూల్, గెస్ట్ హౌస్‌ను సాకుగా చూపి తనను ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. "సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌లకు నా ఆస్తులపై పడటం తప్ప వేరే పనేం లేదా?" అని ఆయన నిలదీశారు. తాను ఆ పొలాన్ని చట్టబద్ధంగా కొనుగోలు చేశానని, తాను కొనకముందే అందులో ఒక చిన్న బావి, పెంకుటిల్లు ఉన్నాయని స్పష్టం చేశారు. తన వద్ద దాపరికాలు లేవని, చంద్రబాబు లేదా లోకేశ్ ఎవరైనా వచ్చి తన పొలాన్ని చూసుకోవచ్చని సవాల్ విసిరారు. తనను భయపెట్టడానికే ఈ నోటీసులు ఇస్తున్నారని, రేపు తన గుంటూరు నివాసానికి కూడా నోటీసులు ఇచ్చినా ఆశ్చర్యపోనని వ్యాఖ్యానించారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, కక్ష సాధింపు రాజకీయాలు మానుకోవాలని అంబటి రాంబాబు హితవు పలికారు.

## ఐఏఎస్, ఐపీఎస్‌లను బెదిరిస్తున్నారు

ఆయన మీడియాతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రికి పరిపాలన చేయడం రావడం లేదని విమర్శించారు. ఐఏఎస్, ఐపీఎస్‌లను పదేపదే బదిలీ చేస్తున్నారని మండిపడ్డారు. రెండున్నరేళ్లలోనే ఐదుసార్లు భారీ ఎత్తున అధికారులను బదిలీ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తరచూ బదిలీలతో పాలన కుంటుపడుతోందని అన్నారు. పరిస్థితులను అర్థంచేసుకునే లోపే అధికారులను బదిలీ చేస్తున్నారని విమర్శించారు. జీహెచ్‌ఎంసీ కమిషనర్లు కూడా రెండున్నరేళ్లలో నలుగురు మారారని తెలిపారు. ముఖ్యమంత్రి లేదా మంత్రులకు నచ్చకపోతే ఆ అధికారులను వెంటనే బదిలీ చేస్తున్నారని ఆరోపించారు. కొందరికి పోస్టింగులు ఇచ్చి జాయిన్ చేసుకోవడం లేదని విమర్శించారు. త్వరలో కాంగ్రెస్ నేతల అవినీతిని, బినామీలను బయటపెడతామని హెచ్చరించారు.

## రాష్ట్రంలో 25 వేల మంది బోగస్ ఉద్యోగులు

హైదరాబాద్ : రాష్ట్రంలో సుమారు 25 వేల మంది బోగస్ ఉద్యోగులు ఉన్నారని, వారంతా కనీసం ఆధార్ కార్డు కూడా లేకుండా ఏళ్లుగా జీతాలు తీసుకుంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి సంచలన విషయం వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖల్లో ఉన్న 1.70 లక్షల మంది ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల్లో ఈ నకిలీ ఉద్యోగులను గుర్తించినట్లు తెలిపారు. ఇలాంటి బోగస్ ఉద్యోగులను సృష్టించి ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలపై సమగ్ర ఆడిట్ చేయించి, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆర్థిక శాఖ అధికారులను ఆయన తీవ్రంగా ఆదేశించారు. కలెక్టర్లు ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మంగళవారం సచివాలయంలో జిల్లా కలెక్టర్లతో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు 'ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాన్ని అమలు చేయడంపై ఆయన దిశానిర్దేశం చేశారు. గ్రామ సర్పంచులు, మున్సిపల్ ఛైర్మన్లు, మేయర్లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీల భాగస్వామ్యంతో ఈ ప్రణాళికను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు ఈ నెల 12న జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రతి జిల్లాకు ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని నోడల్ అధికారిగా నియమించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక ఆదేశాలు, హెచ్చరికలు జారీ చేశారు. ధాన్యం సేకరణలో మోసాలకు పాల్పడే మిల్లర్ల పట్ల కఠినంగా వ్యవహరించాలని, వారి నుంచి ధాన్యాన్ని వెనక్కి రాబట్టాల్సిన పూర్తి బాధ్యత కలెక్టర్లదేనని స్పష్టం చేశారు. ఇసుక మాఫియా, అక్రమ మైనింగ్‌పై ఉక్కుపాదం మోపాలని, ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కలెక్టర్లు, ఎస్పీలపై చర్యలు తప్పవని హెచ్చరించారు. భూభారతి దరఖాస్తులను గడువులోగా పరిష్కరించాలని, ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని, దానికి సంబంధించిన కార్యక్రమాలను ఒక వేడుక వాతావరణంలో జరపాలని సీఎం అధికారులను ఆదేశించారు.

## శ్రీలంక తీరంలో ఇరాన్ నౌకపై సబ్‌మెరైన్ దాడి.. 101మంది గల్లంతు

. ఈ దాడిలో 101 మంది గల్లంతయ్యారు. మరో 78 మంది గాయపడినట్టు శ్రీలంక నేవీ, రక్షణ మంత్రిత్వ శాఖ వర్గాలు బుధవారంనాడు తెలిపాయి. వీరిలో 32 మంది పరిస్థితి తీవ్రంగా ఉందని పేర్కొన్నాయి. కాగా, 180 మందితో ఉన్న ఐఆర్ఐఎస్ దేనా నౌక మునిగిపోతున్నట్టు తమకు సమాచారం రావడంతో వెంటనే సహాయక సిబ్బందిని రంగంలోకి దించినట్టు విదేశాంగ మంత్రి విజిత హెరాథ్ తెలిపారు. నౌక వేగంగా మునిగిపోతున్న సమయంలో 32 మందిని సిబ్బంది రక్షించారు. గాలె నగర సమీపంలో దక్షిణ తీరానికి కొద్ది దూరంలో ఈ దాడి జరిగింది. క్షతగాత్రులను గాలెలోని స్థానిక ఆసుపత్రికి తరలించారు. సబ్‌మెరైన్‌తో దాడి జరిపిందెవరనేది వెంటనే వెల్లడి కాలేదు. ఐఆర్ఐఎస్ దేనా నౌక విశాఖపట్నంలో జరిగిన నావికా విన్యాసాల్లో పాల్గొని తిరిగి వెళ్తుండగా ఈ ఘటన జరిగినట్టు తెలుస్తోంది.

## ప్రజలను ప్రేమించే నేను కావాలా? ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని నడిపే స్టాలిన్ కావాలా?

మత్స్యకారులారా ఆశాజనకంగా ఉండండి. మీ రక్షణ పూర్తి హామీ ఇస్తాం. స్టాలిన్ నన్ను మౌనంగా ఉంచడానికి ప్రయత్నించవచ్చు. కానీ రాష్ట్రంలోని ప్రతి ఇంట్లో ఉన్న విజయ్‌లను మీరు మౌనంగా ఉంచలేరు. వారు ఇప్పటికే తమ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు" అని విజయ్ పేర్కొన్నారు.

## మోదీ పర్యటన తర్వాత ఇరాన్‌పై దాడులు.. ఇజ్రాయెల్ రాయబారి ఏమన్నారంటే..

ఫిబ్రవరి 25, 26 తేదీల్లో రెండు రోజుల పాటు మోదీ పర్యటన సాగింది. మోదీ పర్యటన ముగిసిన సరిగ్గా రెండు రోజులకు.. ఫిబ్రవరి 28వ తేదీన ఇజ్రాయెల్.. ఇరాన్‌పై దాడి చేసింది. ఈ విషయం ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సోషల్ మీడియాలో పలు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో భారత్‌లో ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజర్ ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న చర్చ, సోషల్ మీడియా ప్రచారాలపై స్పందించారు. రూవెన్ అజర్ మాట్లాడుతూ.. 'అదొక ఆపరేషనల్ అవకాశం మాత్రమే. ప్రధాని మోదీ వెళ్లిపోయిన తర్వాత ఆ అవకాశం వచ్చింది. మోదీ పర్యటన సందర్భంగా ఆయనతో దేశాభివృద్ధి గురించి మాత్రమే మాట్లాడాము. ఈ విషయం గురించి ఆయనతో చర్చించలేదు. దాడులు చేస్తామని ఆ సమయానికి మాకు కూడా తెలీదు. మోదీ వెళ్లిపోయిన తర్వాత ఇరాన్‌పై దాడి చేయాలా? వద్దా? అన్నదానిపై నిర్ణయం తీసుకోవడానికి రెండు రోజుల సమయం పట్టింది. ఇరాన్‌పై దాడులకు ఫిబ్రవరి 28వ తేదీ ఉదయం సెక్యూరిటీ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఆ తర్వాతే దాడులు జరిపాము. దాడులకు చాలా కాలం ముందునుంచే మేము అమెరికాతో సంప్రదింపులు జరుపుతూ ఉన్నాము. సరైన సమయం కోసం ఎదురు చూస్తూ ఉన్నాము' అని చెప్పుకొచ్చారు.

## శ్రీలంక తీరంలో ఇరాన్ యుద్ధనౌకను కూల్చేశాం.. అమెరికా సంచలన ప్రకటన



ఢిల్లీ: పశ్చిమాసియాలో ఉద్రిక్తతల వేళ అమెరికా రక్షణ శాఖ కీలక ప్రకటన చేసింది. శ్రీలంక సమీపంలోని హిందూ మహాసముద్రంలో ప్రయాణిస్తున్న ఇరాన్ యుద్ధనౌకను తమ సబ్‌మెరైన్ సాయంతో పేల్చివేసినట్లు అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ ధృవీకరించారు. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఓ శత్రు దేశానికి చెందిన యుద్ధనౌకను అమెరికా సబ్‌మెరైన్ టార్పెడోతో ధ్వంసం చేయడం ఇదే తొలిసారి అని ఆయన పేర్కొన్నారు. ఇరాన్ నౌకాదళానికి చెందిన అత్యాధునిక ఫ్రిగేట్ ఐరిస్ దేనా న అమెరికా నేవీకి చెందిన సబ్‌మెరైన్ నుంచి ప్రయోగించిన టార్పెడో ద్వారా దాడి చేసినట్లుగా పెంటగాన్ ప్రకటించింది. శ్రీలంకలోని గాలే నగరానికి సుమారు 44 నాటికల్ మైళ్ల దూరంలో అంతర్జాతీయ జలాల్లో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ సందర్భంగా పెంటగాన్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో పీట్ హెగ్సెత్ (గావివ ఎవస్త్రంవిష్ట) మాట్లాడుతూ.. అంతర్జాతీయ జలాల్లో తాము సురక్షితంగా ఉన్నామని భావించిన ఇరాన్ యుద్ధనౌకను అమెరికన్ సబ్‌మెరైన్ ముంచివేసిందని అన్నారు. టార్పెడో ద్వారా దాడి చేశామని అన్నారు. శత్రువులకు ఎక్కడా రక్షణ లేదని నిరూపించడమే తమ లక్ష్యమని పీట్ హెగ్సెత్ హెచ్చరించారు. అయితే, ఇరాన్‌కు చెందిన ఐరిస్ దేనా నౌకలో సుమారు 180 మంది సిబ్బంది ఉన్నట్లుగా సమాచారం. శ్రీలంక (గాతీఅశ్రీఖఅఝ) నౌకాదళం చేపట్టిన సహాయక చర్యల్లో ఇప్పటి వరకు 32 మందిని రక్షించగా.. మరో 28 మృతదేహాలను వెలికితీశారు. సుమారు 100 మందికి పైగా సిబ్బంది గల్లంతైనట్లుగా తెలుస్తోంది. ఈ నౌక భారత్‌లోని విశాఖపట్నంలో జరిగిన 'మిలాన్-2026' విన్యాసాల్లో పాల్గొని తిరిగి వెళ్తుండగా ఈ దాడి జరిగినట్లుగా ప్రాథమికంగా సమాచారం అందుతోంది.

# వర్సిటీల్లో 3,371 పోస్టులు ఖాళీ - 3 నెలల్లో యుద్ధప్రాతిపదికన భర్తీ

### మొదటి పేజీ తరువాయి

అన్ని సబ్జెక్టుల్లోనూ విద్యార్థుల్లో ప్రమాణాలు దారుణంగా పడిపోయాయని, అక్షరాస్యత విషయంలో ఏపీని అట్టడుగు స్థానానికి చేర్చారని దుయ్యబట్టారు. ఐబీ, సీబీఎస్ఈ సిలబస్, టోఫెల్ పేరుతో ప్రకటనలు, ప్రచారం తప్ప ఒక్క పనీ సరిగా చేయలేదని మంత్రి లోకేశ్ అన్నారు. నాడు–నేడు పేరుతో ప్రచార అర్భాటం తప్ప పనులు జరగలేదని విమర్శించారు. ఈ ఏడాది బడ్జెట్లో రూ.1200 కోట్లు కేటాయించామని వెల్లడించారు. ఏపీలో 100 శాతం అక్షరాస్యత సాధించేలా ప్రత్యేక ప్రాజెక్టు చేపట్టామని తెలిపారు. విద్యార్థులను యాక్టివ్ లెర్నర్లుగా మార్చేందుకు క్లిక్కర్ టెక్నాలజీ తెచ్చామని 300కు పైగా పాఠశాలల్లో పైలెట్ ప్రాజెక్టును త్వరలో రాష్ట్రమంతా అమలు చేస్తామని చెప్పారు. లీప్ యాప్ ద్వారా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పిల్లల్ని అనుసంధానం చేస్తున్నట్లు తెలిపారు. స్కూల్ కిట్లు, చిక్కీలు, గుడ్ల సరఫరాలో అవినీతి నివారించి రూ.1000 కోట్లు ఆదా చేస్తున్నట్లు మంత్రి లోకేశ్ చెప్పారు.

**వర్సిటీల్లో 3,371 పోస్టులు ఖాళీ - 3 నెలల్లో యుద్ధప్రాతిపదికన భర్తీ: మంత్రి లోకేశ్**

జీతభత్యాలు, సౌకర్యాలు ఏమీ లేకుండా నైతిక విలువలు పెంచటం బాధ్యతగా తీసుకున్న చాగంటి కోటేశ్వరరావుని సభాముఖంగా అభినందించారు. మా సొంత పిల్లలకు ఏం చేస్తామో అందరు పిల్లలకు అలాంటి సౌకర్యాలు ఉండాలని భావిస్తున్నట్లు స్పష్టం చేశారు. వైఎస్సార్సీపీ హయాంలో యూనివర్సిటీలను రాజకీయ కేంద్రాలుగా మార్చటం, తమ బంధువుల్ని వీసీలుగా రిజిస్ట్రార్లుగా నియమించటం ద్వారా ఉన్నత విద్యారంగాన్ని సర్వనాశనం చేశారని ఆరోపించారు. తన కుమారుడు దేవాన్ష్ ను బ్రాహ్మణి ఫోన్ కు దూరంగా ఉంచి పుస్తకాలు చదవటం అలవాటు చేసిందని అన్నారు. అమరావతిలో సెంట్రల్ లైబ్రరీ ఏర్పాటు కోసం శోభా రియాల్టీ వారు రూ.100 కోట్లు సీఎస్సార్ నిధులు సెంట్రల్ లైబ్రరికి ఇచ్చారని తెలిపారు. ఎమ్మెల్యేలు జీవీ ఆంజనేయులు, సుందరపు విజయ్ కుమార్ విద్యారంగంపై మాట్లాడారు. 3 నెలల్లో యుద్ధప్రాతిపదికన భర్తీ: విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను వచ్చే 3 నెలల్లో యుద్ధప్రాతిపదికన భర్తీ చేస్తామని మంత్రి లోకేశ్ ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయాల్లో 3,371 అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నాయని వీటి భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఉన్నత న్యాయస్థానంలో పెండింగ్ లో ఉన్న కేసులను పరిష్కరించి 3 నెలల్లో అవసరమున్న ఖాళీల భర్తీకి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.



రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టుల సంఖ్య, ఆయా ఖాళీలను ఎప్పటిలోగా పూర్తి చేస్తారని మండలిలో సభ్యుడు బొర్రా గోపిమూర్తి అడిగిన ప్రశ్నకు మంత్రి ఈ మేరకు సమాధానం ఇచ్చారు. ఖాళీల భర్తీకి 2018, 2023లో నోటిఫికేషన్ ఇచ్చారని వర్టికల్, హారిజాంటల్ రిజర్వేషన్ పాటించకపోవడంతో 2023 నోటిఫికేషన్ ను కోర్టు తప్పుబట్టినందున సదరు ప్రక్రియ నిలిచిపోయిందని తెలిపారు. ఇప్పటికే మేం ఏఏజీతో 3 సార్లు సమావేశమై పూర్తిస్థాయిలో చర్చించామని నూతన నోటిఫికేషన్ ఇవ్వాలని మేం నిర్ణయం తీసుకున్నామని మంత్రి లోకేశ్ తెలిపారు.

# 12 ఏళ్లకోసారి వచ్చే మహా ఘట్టం – ఇంద్రకీలాద్రిపై 'మహా కుంభాభిషేకం'

### మొదటి పేజీ తరువాయి

కనకదుర్గమ్మ ఆలయానికి ఒక 'పునర్జన్మ' లాంటిది. దైవిక శక్తిని తిరిగి మేల్కొలిపి, ఆలయానికి పునర్జీవం పోసే ఈ మహా కుంభాభిషేక వేడుకల కోసం ఇంద్రకీలాద్రి సర్వాంగ సుందరంగా సిద్ధమైంది. 12 ఏళ్లకు ఒకసారే ఎందుకు? : మహా కుంభాభిషేకానికి హిందూ ధర్మంలో, ఆగమ శాస్త్రాల్లో ఎంతో విశిష్టత ఉంది. దేవాలయాల్లో ప్రతిష్ఠించిన మూలవిరాట్ (విగ్రహాలు) ఎంతో శక్తివంతమైనవి. అయితే నిత్యం జరిగే పూజలు, అభిషేకాలు, లక్షలాది మంది భక్తుల తాకిడి వల్ల కాలక్రమేణా ఆ విగ్రహాలు తమ దైవిక శక్తిని కొంతమేర కోల్పోతాయని శాస్త్రాలు చెబుతున్నాయి. సరిగ్గా 12 ఏళ్లకు ఒకసారి ఆ దైవిక శక్తిని, చైతన్యాన్ని తిరిగి విగ్రహాల్లోకి నింపే పవిత్ర ప్రక్రియే ఈ 'కుంభాభిషేకం'. మన శరీరానికి ధ్యానం ఎంత అవసరమో, ప్రాణశక్తిని నిలపడానికి ఆలయానికి ఈ క్రతువు అంతే ప్రాణాధారం అని వేద పండితులు వివరిస్తున్నారు.

**12 ఏళ్లకోసారి వచ్చే మహా ఘట్టం - ఇంద్రకీలాద్రిపై 'మహా కుంభాభిషేకం'**

ప్రకృతిని శుద్ధి చేసే మహా యజ్ఞం : ఈ మూడు రోజుల పాటు ఇంద్రకీలాద్రిపై ఎన్నో ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరగనున్నాయి. యజ్ఞం చేయడం ద్వారా గాలిని శుద్ధి చేస్తారు. హోమం ద్వారా అగ్నిని పవిత్రం చేస్తారు. మంత్రోచ్చారణల ద్వారా ఆకాశాన్ని (శూన్యాన్ని) శుద్ధి చేస్తారు. ఇలా చేయడం వల్ల ఆలయ పరిసరాల్లో ఉన్న ప్రతికూల శక్తులన్నీ తొలగిపోయి, సానుకూల శక్తి వెల్లివిరుస్తుంది. ఈ ఘట్టం ఈనెల 6వ



తేదీ ఉదయం నుంచి అధికారికంగా ప్రారంభమవుతుంది. తొలిరోజు విఘ్నేశ్వరుడికి విశేష పూజలు చేస్తారు. అనంతరం పుణ్యాహవచనం, దీక్షాధారణ చేపడతారు. అంకురార్పణ, అగ్ని ప్రతిష్ఠాపనతో యజ్ఞశాల కార్యక్రమాలు శాస్త్రోక్తంగా మొదలవుతాయి. దేశంలోని పుణ్య నదుల నుంచి, సప్త సముద్రాల నుంచి సేకరించిన పవిత్ర జలాలతో అమ్మవారికి మంత్రమయ తర్పణాలు అర్పిస్తారు. "రాష్ట్ర ప్రభుత్వ సలహాలు, సూచనల మేరకు 12 ఏళ్లకు ఒకసారి వచ్చే ఈ మహా కుంభాభిషేకం కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నాం. సీనియర్ అర్చక స్వాములు, ప్రముఖ పీఠాధిపతులు, వేద పండితుల సమక్షంలో ఈ పవిత్ర కార్యక్రమం జరుగుతుంది. ఈ మూడు రోజుల్లో సుమారు లక్ష నుంచి లక్షన్నర మంది భక్తులు ఇంద్రకీలాద్రికి వస్తారని అంచనా వేస్తున్నాం. ఆ రద్దీకి తగ్గట్టుగా ఏర్పాట్లు చేశాం. భక్తులు కుంభాభిషేక కార్యక్రమాన్ని ఎక్కడినుంచైనా సౌకర్యవంతంగా వీక్షించడానికి వీలుగా కొండపై, కింద భారీ ఎల్ఈడీ తెరలు ఏర్పాటు చేస్తున్నాం. ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నాం." – బొర్రా రాధాకృష్ణ గాంధీ, దుర్గగుడి పాలకమండలి ఛైర్మన్ మార్చి 8న ప్రధాన ఘట్టం : ఈ కుంభాభిషేక మహోత్సవంలో ప్రధానమైన ఘట్టం మార్చి 8వ తేదీన జరగనుంది. ఆ రోజు ఉదయం 9:34 గంటలకు దివ్యమైన మేష లగ్నంలో ఈ మహా క్రతువు జరుగుతుంది. ఆలయ విమాన గోపురంపై ఉన్న 'బంగారు కలశానికి' పండితులు మహా కుంభాభిషేకం నిర్వహిస్తారు. కుంభాభిషేక సమయంలో గర్భాలయంలోని అమ్మవారి దైవ శక్తిని పండితులు తాత్కాలికంగా ఆ కలశాల్లోకి ఆవాహన చేస్తారు. అందుకే ఆ కలశానికి చేసే అభిషేకాన్ని కళ్లారా వీక్షించడం ఎన్నో జన్మల పుణ్యఫలంగా భక్తులు భావిస్తారు. కుంభాభిషేకం నేపథ్యంలో దుర్గగుడి పాలకమండలి భారీ ఏర్పాట్లు చేసింది. భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా సర్వ సన్నద్ధం అయ్యారు. ఈ వేడుకకు కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి విచ్చేస్తున్నారు. ఆయన చేతుల మీదుగా భక్తులకు అనుగ్రహ భాషణం జరగనుంది. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రులు, ఇతర ప్రముఖులకు ఆలయ అధికారులు స్వయంగా వెళ్లి ఆహ్వాన పత్రికలు అందజేశారు. "కంచి పీఠాధిపతి శ్రీ విజయేంద్ర సరస్వతి స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ కార్యక్రమం శాస్త్రోక్తంగా జరగబోతోంది. ఇది 'మినీ దసరా' ఉత్సవాల్లాగే ఉండబోతోంది. భక్తులకు ఏ చిన్న ఇబ్బంది కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నాం. కనకదుర్గా నగర్ నుంచి, అలాగే ఘాట్ రోడ్డు వైపు నుంచి భక్తుల కోసం ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశాం. వృద్ధులకు, విభిన్న ప్రతిభావంతులకు ఎలాంటి ఆటంకం కలగకుండా ప్రత్యేక దర్శన ఏర్పాట్లు ఉన్నాయి. రద్దీని నియంత్రించేందుకు దాదాపు 1000 నుంచి 1500 మంది పోలీసు సిబ్బందితో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశాం. భక్తులకు లడ్డూ ప్రసాదం కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకున్నాం.

# మంత్రి ఆనంపైకి దూసుకొచ్చిన వైఎస్సార్సీపీ సభ్యులు - మండలిలో గందరగోళం

### మొదటి పేజీ తరువాయి

ప్రకటన ఇచ్చే సమయంలో వైఎస్సార్సీపీ సభ్యులు దురుసుగా ప్రవర్తించారు. వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ మాధవరావు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పైకి దూసుకొచ్చారు. ఎమ్మెల్సీ మాధవరావుకు మద్దతుగా ఇతర వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీలు సైతం ఆనం వైపు కదిలారు. కోపంతో ఊగిపోయిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్సీ మాధవరావుకు ఎదురెళ్లారు. దాంతో ఎమ్మెల్సీలు బృందాలుగా ఏర్పడి ఎదురెదురుగా దూసుకెళ్లారు. చివరకు మంత్రులు జోక్యం చేసుకుని ఇరువర్గాలకు సర్ది చెప్పారు. అసలేం జరిగిందంటే?: తిరుమల ప్రసాదం కల్తీపై శాసనమండలిలో ప్రకటనకు సంబంధించిన కరపత్రాలను ప్రభుత్వం సభ్యులకు పంపిణీ చేసింది. కల్తీపై సమగ్ర వివరాలతో కూడిన 20 పేజీల ప్రకటన పంపిణీ చేశారు. లడ్డూ చారిత్రక నేపథ్యం, ప్రామాణిక పదార్థాలు, పోటు–మిరాసీ వ్యవస్థ అంశాలను ప్రకటనలో వివరించారు. 2014–19 మధ్య టెండర్ నిబంధనలు 2020లో నిబంధనల సడలింపు సవివరంగా వివరించారు. అంతేకాకుండా మారిన టెండర్ నివేదికలో మార్పులను ప్రభుత్వం స్పష్టం చేసింది. నాటి అదనపు ఈవో ధర్మారెడ్డి, ఈవో అనీల్ కుమార్ సింఘాల్ సిఫార్సులపై అప్పటి ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిబంధనల సడలింపును అప్పటి బోర్డు ఆమోదించిందని ప్రభుత్వం తెలిపింది. నెయ్యి కల్తీ గుర్తింపు, ల్యాబ్ నివేదికలను వివరించారు. నివేదిక ఆధారంగా ప్రసాదం కల్తీ జరిగిందని కేసు నమోదు చేసి సమగ్ర విచారణకు ఆదేశించినట్టు ప్రభుత్వం వెల్లడించింది. ఛార్జ్ షీట్ దాఖలు, చట్టపరమైన చర్యలు ప్రకటనలో వివరించారు. 2020లో టీటీడీ ఛైర్మన్ సుబ్బారెడ్డి పీఏ చిన్నప్పన్న కల్తీ నెయ్యి సరఫరాదారులను బెదిరించి, అంగీకరించని వారిని తనిఖీల పేరుతో లొంగదీసుకుని 4.69 కోట్లు లంచం రూపంలో తీసుకున్నట్లు విచారణలో రుజువైందని ప్రభుత్వం ఈ సందర్భంగా తెలిపింది. మొత్తం 36 మంది నిందితుల్లో భోలేబాబా ఉద్యోగులు ఆశిశ్ రోహిలా, మహేశ్ కుమార్ రోహిలా, బత్తుల సురేంద్రనాథ్ నేరాన్ని అంగీకరించారని వెల్లడించారు. వీరితోపాటు విజయభాస్కర్ రెడ్డి అనే డెయిరీ నిపుణుడు సైతం తప్పుడు సలహాలు ఇచ్చి రూ. 75 లక్షల ఆర్థిక లబ్ధి పొందినట్లు తెలిపారు. దాంతో ఏకసభ్య కమిటీ సిఫార్సులు వ్యవస్థాగత సంస్కరణలు పై ఇచ్చే నివేదిక ఆధారంగా తదనంతర చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం స్పష్టం చేసింది. వైఎస్సార్సీపీ సభ్యుల దురుసు ప్రవర్తన: శాసనమండలిలో బుధవారం తిరుమల



లడ్డూ ప్రసాదంపై చర్చ కొనసాగింది. అయితే ఈ క్రమంలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రకటన ఇచ్చే సమయంలో వైఎస్సార్సీపీ సభ్యులు తమ విచక్షణను కోల్పోయి ప్రవర్తించారు. సభా మర్యాదలను అతిక్రమించి వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ మాధవరావు ఆనంపైకి దూసుకొచ్చారు. దీనికితోడు మద్దతుగా ఇతర వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీలు వచ్చారు. ఆనం సైతం ఏ మాత్రం వెనకడుగు వేయకుండా సభ్యులవైపు వెళ్లగా మంత్రులు జోక్యం చేసుకుని వాగ్వాదాన్ని నిలువరించారు.

# ఆరంభంలోనే నిప్పులు కక్కుతున్న సూర్యుడు

### మొదటి పేజీ తరువాయి

తాజాగా వాతావరణ శాఖ విడుదల చేసిన వెదర్ ఔట్ లుక్ లో ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఈటీవీ–భారత్ ప్రత్యేక కథనం. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈసారి ఒక నెల ముందుగానే సూర్యుడు సెగ కక్కుతున్నాడు. ఉదయం 11 దాటాక వీధులు నిర్మానుష్యంగా కనబడుతున్నాయి. దీంతో ఎండలో బయటకు రావడానికి ప్రజలు ఇష్టపడడం లేదు. ఇక మహబూబాబాద్ జిల్లా విషయానికి వస్తే ఈ జిల్లాకు సమీపంలో బొగ్గు గనులున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సరిహద్దు ఉంది. అలాగే దీనికి తోడు డోర్నకల్ నుంచి జనగామ వరకు ఇరువైపులా రైతు పట్టాల సెగ వస్తుంది. ప్రతి ఏడాది రూ. కోట్లు ఖర్చు పెట్టి మొక్కలు నాటుతున్నా వాటి సంరక్షణ విషయంలో మాత్రం నిర్లక్ష్యధోరణి ప్రదర్శిస్తుండటంతో పరిసరాల్లో పచ్చదనం తగ్గిపోతుంది.

**ఈ జాగ్రత్తలు తప్పనిసరి :**

గొడుగు, టోపీ, తెల్లని రుమాలు ధరించండి. ఎండ తీవ్రత ఎక్కువ ఉంటే బయట వెళ్లకండి. తెల్లని నూలు వస్త్రాలు ధరించడం మంచిది. నీరు, ఇతర ద్రవ పదార్థాలు ఎక్కువ తీసుకోవాలి. కూల్ డ్రింక్స్ ,





మత్తు పానీయాల జోలికి వెళ్లకూడదు. వడదెబ్బ సోకిన వారికి 15 నిమిషాలకు ఒకసారి కోల్డ్ స్పాంజింగ్ చేయాలి. చికిత్స చేయించాలి. "ఎండకాలంలో అలసత్వం ప్రదర్శించడం తగదు. వడదెబ్బ బారిన పడకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలి. వ్యవసాయ కూలీలతో పాటు వృద్ధులు, పిల్లలు, వాహనదారులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి. మీకు వడదెబ్బ లక్షణం కనిపిస్తే సమీప సర్కారు ఆరోగ్య కేంద్రానికి వెళ్లాలి." – సాధ్విజ, వైద్యాధికారిణి, డోర్నకల్ పరీక్షలు రాస్తున్నారు. మార్చి 14 నుంచి పది పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ సమయంలో చదువు ఒత్తిడిలో పడి నీరు తాగడం మర్చిపోవద్దు. పుస్తకాల పక్కన నీళ్ల బాటిల్ కూడా ఉంచుకోండి. పళ్ల రసాలు, గ్లూకోజ్ , బార్లీ వంటివి తీసుకోవాలి. కాటన్ లేదా తేలికపాటి రంగు దుస్తులు ధరించాలి. వేసవిలో తేలిగ్గా జీర్ణమయ్యే ఆహారం తీసుకోవాలి. ఎండలో ఎక్కువగా ఉండేవారు తరచూ నీటిని తీసుకోవాలి. నిమ్మరసం, మజ్జిగ, టెంకాయ నీళ్లు తీసుకోవాలి. శరీరానికి తగిన నీరు లేకపోతే పెదాలు, నాలుక ఎండుతాయి. ఇలా అవుతే హెచ్చరికగా భావించాలి వేసవిలో వ్యాధుల ముప్పు : ఎండలో ఎక్కువగా తిరగడం వల్ల అనారోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. శరీరం పొడిబారడం, చెమటలు పట్టకపోవడం, ఎర్రగా మారడం, దురదలు, తలనొప్పి, వాంతులు, స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలు కనిపిస్తే తక్షణమే ఫస్ట్ ఎయిడ్ తీసుకొని వైద్యులను సంప్రదించాలి. మరి కొందరికి బీపీ, షుగర్ పెరగడంతో పాటు, గుండె జబ్బులు, పక్షవాతం, కడుపునొప్పి, మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యలు, చర్మ వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది.

# సముద్ర మార్గాల్లో చిక్కుకుపోయిన 37 భారత నౌకలు, 1,109 మంది నావికులు

### పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు

### జలసంధి మూసివేత– పర్షియన్ గల్ఫ్, ఒమన్ ప్రాంతాల్లో చిక్కుకున్న భారత నౌకలు

ఢిల్లీ : పశ్చిమ ఆసియాలో అమెరికా, ఇజ్రాయెల్– ఇరాన్ మధ్య భీకర యుద్ధం కొనసాగుతోంది. ప్రపంచ రవాణాకు కీలకమైన హర్మూజ్ జలసంధి మూతపడటంతో అంతర్జాతీయ షిప్పింగ్ మార్గాల్లో రవాణాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పర్షియన్ గల్ఫ్, ఒమన్ గల్ఫ్ ప్రాంతాల్లో సుమారు 37 భారత నౌకలు నిలిచిపోయాయి. వీటిలో 1,109 మంది నావికులు ఉన్నట్లు కేంద్ర వర్గాలు తెలిపారు. పోర్ట్ లకు రవాణా చేస్తున్నాయి. మరికొన్ని గల్ఫ్ దేశాల నుంచి పెట్రోలియం ఉత్పత్తులను తీసుకొచ్చేందుకు వెళ్తున్నాయి. కాగా, హర్మూజ్ జలసంధి మూసివేయడంతో రవాణాకు పూర్తిగా అంతరాయం కలిగింది. ఈ నేపథ్యంలో, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ ఆయా కంపెనీలతో క్రమం తప్పకుండా సంప్రదింపులు జరుపుతూ పరిస్థితిని సమీక్షిస్తోంది. భారతీయ నావికుల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఇటీవల పశ్చిమాసియాలో తలెత్తిన ఘర్షణల కారణంగా ముగ్గురు భారతీయ నావికులు మరణించారు. భారత్ తన చమురు అవసరాల్లో ఎక్కువ భాగం గల్ఫ్ దేశాల నుంచే దిగుమతి చేసుకుంటుంది. ఈ క్రమంలో పర్షియన్ గల్ఫ్, ఒమన్ గల్ఫ్ ప్రాంతాల్లో చిక్కుకుపోయిన 37 నౌకల్లో అత్యధిక శాతం ముడి చమురును, ఎల్ ఎన్ జీని తీసుకొస్తున్నాయి. మరికొన్ని నౌకలు పెట్రోలియం ఉత్పత్తులను తీసుకురావడానికి గల్ఫ్ దేశాల వైపు వెళ్తుండగా మధ్యలోనే నిలిచిపోయాయి. ఈ నౌకల రాకపోకలు ఆగిపోవడం వల్ల రాబోయే రోజుల్లో దేశీయంగా ఇంధన ధరలపై ప్రభావం పడే అవకాశం ఉందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

క్విక్ రెస్పాన్స్ టీమ్ ఏర్పాటు

సముద్ర మార్గాల్లో తీవ్రతను గమనించిన కేంద్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టింది. కేంద్ర షిప్పింగ్, ఓడరేవుల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ ఒక ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. నౌకాయాన మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో క్విక్ రెస్పాన్స్ టీమ్ ఏర్పాటు చేశారు. ఇది వివిధ అథారిటీల మధ్య సమన్వయం చేస్తూ, నావికులు, వారి కుటుంబాలకు అవసరమైన సహాయాన్ని ఈ టీమ్ అందించనుంది.డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ (డీజీఎస్) నిరంతరం షిప్పింగ్ కంపెనీలతో టచ్‌లో ఉంటూ నౌకల కదలికలను ట్రాక్ చేస్తుంది. నావికుల కుటుంబాల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్లను రిక్రూట్‌మెంట్ అండ్ ప్లేస్‌మెంట్ సర్వీస్ లైసెన్సీల (ఆర్పీఎల్ఎస్) అందుబాటులోకి తెచ్చారు.

భారత మిషన్లతో సన్నిహిత సమన్వయం

ఇదిలా ఉండగా, కేంద్రం నౌకాదళాన్ని కూడా అప్రమత్తం చేసింది. పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో భారత వాణిజ్య నౌకలకు రక్షణ కల్పించేందుకు 'ఆపరేషన్ సంకల్ప్' వంటి చర్యలను వేగవంతం చేసే ఆలోచనలో ఉంది. ఈ మేరకు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఇన్ఫర్మేషన్ ఫ్యూజన్ సెంటర్ గల్ఫ్ దేశాల్లోని భారత రాయబార కార్యాలయాలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారు. ఇదిలా ఉండగా, హర్మూజ్ జలసంధి మూసివేయడాన్ని అమెరికా అధ్యక్షుడు

# ఘనంగా ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి క్యాంపు కార్యాలయంలో హోలీ వేడుకలు..







**విజేత, హైదరాబాద్ బ్యూరో :** హోలీ పండుగ సామరస్యానికి, స్నేహభావానికి ప్రతీక అని మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూరి మల్లారెడ్డి పేర్కొన్నారు. హోలీ పండుగ సందర్భంగా బోయినపల్లి క్యాంపు కార్యాలయంలో ఆయన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, చిన్నారులతో కలిసి హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఐక్యతను పెంపొందించేందుకు ఇలాంటి పండుగలు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బోయినపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టి.ఎన్. శ్రీనివాస్, మాజీ బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జల నగేష్, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.ం

# డిప్యూటీ సీఈఓ గా పదోన్నతి పొందిన ఏలూరి కి ఘన సన్మానం



**విజేత ఖమ్మం ప్రతినిధి :** డిప్యూటీ సీఈఓ గా పదోన్నతి పొందిన టీజీవో రాష్ట్ర అధ్యక్షులు మరియు టి ఈ జేఏసీ రాష్ట్ర సెక్రెటరీ జనరల్ ఉద్యోగుల పెన్నిధి ఉద్యమాల సారధి ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ ఏలూరి శ్రీనివాసరావుని మర్యాద పూర్వకంగా టిఎన్జీవోఎస్ ఖమ్మం జిల్లా ప్రచార కార్యదర్శి ఎర్రమళ్ళ శ్రీనివాసరావు మాజీ కల్లూరు యూనిట్ అధ్యక్షులు సవర్జెన్ పాల్ లు కలిసి సన్మానించడం జరిగింది అనంతరం వారిని ఉద్దేశించి ఏలూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉద్యోగి ఐక్యంగా ఉండి బాధ్యతగా పనిచేసి మన హక్కులను సాధించుకోవాలని అన్నారు ప్రతి ఉద్యోగి ఉద్యోగ సంఘాలు ఇచ్చే ప్రతి కార్యక్రమంలో పాల్గొని సంఘాన్ని బలోపేతం చేయాలని సూచించారు ఉద్యోగులకు రావలసిన పెండింగ్ బిల్స్ ల కు ప్రభుత్వం ఇప్పుడు ఇచ్చే నిధులు కాకుండా పెంచి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు ఉద్యోగ సంఘాలు ఐక్యంగా ఉండి ఈ హెచ్ ఎస్ ద్వారా హాస్పిటల్స్ లలో క్యాష్ లెస్ ట్రీట్మెంట్ ప్రతి ఉద్యోగి మరియు పెన్షనర్స్ పొందే విధంగా ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరారు ఉద్యోగులకు రావలసిన ప్రమోషన్స్ విషయంలో ప్రభుత్వంతో మాట్లాడి వచ్చే విధంగా ప్రయత్నం చేస్తానని అన్నారు ప్రతి ఉద్యోగి బాధ్యతగా పనిచే సి ప్రజలకు సేవ చేయాలని ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందే విధంగా పనిచేయాలని సూచించారు.ం

# కండరాల క్షీణిత వ్యాధితో మంచాన పడ్డ పసునూటి బాలకృష్ణ

రెక్కాడితే గానీ డొక్కాడని నిరుపేద కుటుంబం

దాతలు ముందుకు వచ్చి ఆదుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు వేడుకోలు



**విజేత:మొగుళ్లపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని మేదరమట్ల గ్రామానికి చెందిన పసునూటి బాలకృష్ణ గత ఆరు సంవత్సరాల నుండి కండరాల క్షీణిత వ్యాధితో బాధపడుతుండేవాడు. రూ.10 లక్షల వరకు ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ ఖర్చు పెట్టుకున్నప్పటికీ..ఆ వ్యాధి నయం కాకుండా మంచాన పడ్డాడు. దీంతో విధి వక్రీకరించిన ఆ కుటుంబం వీధిన పడ్డట్లయ్యింది. పసునూటి బాలకృష్ణకు భార్య స్రవంతి ఇద్దరు కుమార్తెలు ఐశ్వర్య, విష్ణు ప్రియలున్నారు. రోజువారి కూలి పనులు చేసుకుంటూ..భార్య శిరీష కుటుంబ జీవనాన్ని వెల్లదీస్తుంది. దీనికి తోడు కండరాల క్షీణిత వ్యాధితో మంచాన పడ్డ పసునూటి బాలకృష్ణకు నెలకు రూ. 20వేల వరకు మెడిసిన్ ఖర్చు అవుతుంది. అలాగే అదే వ్యాధితో పసునూటి బాలకృష్ణ సోదరీమణులు బాధపడుతున్నారు. కండరాల క్షీణిత వ్యాధి నుంచి బాధపడుతున్న వీరిని రక్షించేందుకు మానవత్వం కలిగి ఉన్న దాతలు స్పందించి..రెక్కాడితే గానీ డొక్కాడని ఆ నిరుపేదల కుటుంబాలను ఆదుకునేందుకు ముందుకు రావాలని బాధిత కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. ఆ కుటుంబాలకు విరాళాలు ఇచ్చి..బాధిత కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ముందుకు వచ్చే దాతలు ఫోన్ పే నెంబర్ 8309029249, గూగుల్ పే నెంబర్ 9666321300 లకు విరాళాలు ఇవ్వాలని బాధిత కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.ం

# సికింద్రాబాద్‌లో ఘనంగా హోలీ సంబరాలు





**విజేత, హైదరాబాద్ బ్యూరో :** కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మదా మల్లికార్జున్ నివాసంలో హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. నాయకులు, కుటుంబ సభ్యులతో కలిసి రంగులు చల్లుకుంటూ ఆనందోత్సాహాల మధ్య వేడుకలు నిర్వహించారు. హోలీ సంబరాల్లో పాల్గొన్న వారు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఐక్యతను చాటుకున్నారు. సంగీతం మధ్య స్టెప్పులు వేస్తూ పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు బానుక మల్లికార్జున్, బి.ఎన్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులకు విద్యుత్ సేవలందించడంలో లైన్మెన్ ల పాత్ర అత్యంత కీలకం

మొగుళ్ళపల్లి విద్యుత్ ట్రాన్స్ కో ఇంచార్జీ ఏఈ సంజయ్



**విజేత:మొగుళ్ళ పల్లి :** వినియోగదారులకు నిరంతరం విద్యుత్ సేవలు అందించడంలో లైన్మెన్ ల పాత్ర అత్యంత కీలకమని మొగుళ్ళపల్లి విద్యుత్ ట్రాన్స్ కో ఇంచార్జీ ఏఈ సంజయ్ అన్నారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని విద్యుత్ ఉపకేంద్రంలో సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి, డీఈ పాపిరెడ్డి ఆదేశాల మేరకు విద్యుత్ ట్రాన్స్ కో ఇంచార్జీ ఏఈ సంజయ్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ లైన్మెన్ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి అంకితభావంతో పనిచేస్తున్న లైన్మెన్ లకు జాతీయ లైన్మెన్ దివాస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడారు. రైతులకు, వినియోగదారులకు 24 గంటల పాటు విద్యుత్ సేవలందించేందుకు లైన్మెన్ ల పాత్ర ఎంతో కీలకమని, చలి, ఎండ, వాన కాలాలను లెక్క చేయకుండా.. వినియోగదారులకు నిరంతర విద్యుత్ సేవలందించడమే వారు లక్ష్యంగా పనిచేస్తారన్నారు. అనంతరం లైన్మెన్ లను , ఏఎల్ఎంలను , ఆర్టిజన్ కార్మికులను , అన్ మ్యాన్డ్ కార్మికులను , స్పాట్ బిల్లర్లను శాలువాలతో ఘనంగా సత్కరించి, వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫోర్ మెన్ యాదగిరి, లైన్ ఇన్స్పెక్టర్లు గుగులోతు శ్రీనివాస్ నాయక్, దశరథం, లైన్మెన్లు మచ్చ సత్యం, రేణికుంట్ల శ్రీనివాస్, అనిల్, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెవిలియన్ గ్రౌండ్ లో ఘనంగా ఖమ్మం రంగోత్సవ్ హోలీ మేళ!







ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన జబర్దస్త్ టీం

**విజేత ఖమ్మం ప్రతినిధి :-** ఖమ్మం నగరంలోని స్థానిక పేవిలియన్ గ్రౌండ్లో టి ఆర్ ఆర్ ఆర్తో ఆక్సిడెంట్ కేర్ మరియు పలు సంస్థల సౌజన్యంతో ఖమ్మం రంగోత్సవ్ హోలీ మేళా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేలాది మంది యువతి యువకులు ఉత్సాహంగా పాల్గొని ప్రత్యేక ఆకర్షగా నిలిచిన జబర్దస్త్ టీం తో ఉత్సవ సంబరాలను ఆపాటలతో తీరొక్క రంగులతో రంగుల మయమై ఒకరినొకరు శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని ఉగ్రూతలూగించారు. ఈ రంగోత్సవ్ హోలీ మేళాలో ముఖ్యఅతిథిగా బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు తోట రామారావు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించి వారు సైతం యువతకేరింతల నడుమ తాను సైతం నృత్యాలు చేస్తూ హోలీ సంబరాల్లో పాల్గొన్నారు. వారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూహోలీ రంగులు, ప్రేమ మరియు ఆనందాల పండుగని. ఇది చెడు పై మంచి సాధించిన విజయాన్ని సూచిస్తుందని ఈ పండుగలో ప్రజలు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటు కులమతాలకతీతంగా భేదాభిప్రాయాలను మరిచి స్నేహంతో సంబరాలు చేసుకుంటారని కొనియాడుతూ ఈ హోలీపండగ మన జీవితాల్లో కూడా సంతోషాలను రంగులను నింపాలని ఆశిస్తూ! రసాయనాలు లేని ప్రకృతి సిద్ధమైన రంగులతో సురక్షితంగా ఆనందంగా హోలీ జరుపుకుందామని పిలుపునిచ్చి ఇంత మంచి ఈవెంట్ మన ఖమ్మంలో నిర్వహించటం చాలా గొప్ప శుభ పరిణామం అని నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు శుభాకాంక్షలు తెలియజేసి కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి హోలీ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ జబర్దస్త్ ఫ్రేమ్ తమ డాన్సులతో పాటలతో అలరించారు ఈ వీట్లో యువతీ యువకులకు ఖమ్మం నగర ప్రజలకు ప్రత్యేక అభినందనలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తోట లక్ష్మణ్, తోట రమేష్ , నలమోతు కోటయ్య, కిషన్ నాయక్ , మహేష్ రవీందర్, వీరేందర్, మోటే కుమార్, మరియు అనేక ప్రతినిధులు పాల్గొన్నారు.

# చిత్తశుద్ధితో ఇస్తేనే,నిజమైన జకాత్

అబ్దుల్ మాలిక్, ఖమ్మం







**విజేత ఖమ్మం ప్రతినిధి :** రంజాన్ పవిత్ర దినాలలో ముస్లిమ్ సోదరులకు జకాత్ ఇచ్చే సంప్రదాయం ఉంది. తమ ఆదాయంలో కనీసం 2.5 శాతం జకాత్ రూపంలో నిరుపేదలకు సాయం అందించాలని ప్రవక్త ఉద్బోధ. నమాజ్, జకాత్ ఇస్లామ్ మూల స్తంభాలు. జకాత్ను వ్యక్తిగతంగా చెల్లిం చడానికే పరిమితం కాకుండా, జకాత్ వ్యవస్థను స్థాపించాలన్నది ఖురాన్ పిలుపు. నమాజ్ను ఇంట్లోనే ఒంటరిగా చదువుకున్న దానికంటే మసీదుకు వెళ్లి సామూహికంగా ఆచరిస్తే ఎన్నోరెట్ల పుణ్యఫలం దక్కుతుంది. అలానే జకాత్ దానాన్ని వ్యక్తిగతంగా ఇవ్వడం కన్నా, సమష్టిగా వినియోగిస్తే అధిక పుణ్యం అని ఖురాన్ పేర్కొన్నది. జకాత్ డబ్బును ఏదో దానంగా ఇస్తున్నామని కాకుండా చిత్తశుద్ధిగా ఇవ్వాలి. కుడిచేత్తో ఇస్తే ఎడమచేతికి తెలియనంత గుప్తంగా ఇవ్వాలన్నది ప్రవక్త బోధనల సారాంశం. జకాత్ తీసుకునేవారికి ఆత్మాభిమానం దెబ్బతిన కుండా సొమ్ము ఇచ్చే ఏర్పాటు చేయాలి. సమ ష్టిగా జకాత్ ఇవ్వడం వల్ల ఈ సమస్య ఉత్పన్నం కాదు. జకాత్ సొమ్ము వల్ల ఇచ్చేవారి సంపదలు కరిగిపోవు. శుద్ధి అవుతుంది. సమాజంలో పేదరిక నిర్మూలనకు ఇది చక్కని మార్గం. 'తమ సంపదను చిత్తశుద్ధితో కేవలం అల్లాహ్ సంతోషం పొందే ఉద్దేశంతో వ్యయపరచేవారి వ్యయాన్ని మెట్టప్రదేశంలో ఉన్న తోటతో పోల్చవచ్చు. భారీ వర్షం కురిస్తే అది రెట్టింపు పంటను ఇస్తుంది. ఒకవేళ భారీవర్షం కురవక, సన్నని జల్లు పడినా అదే దానికి చాలు. మీరు చేసేదంతా అల్లాహ్ దృష్టిలో ఉంది' అని ఖురాన్ వచనం. పవిత్ర మనసుతో ఇచ్చిన జకాత్ పరిపూర్ణమైనదని సెలవిచ్చారు ప్రవక్త.

# కోనేటి లక్ష్మయ్య దశదినకర్మకు హాజరైన మున్నూరు కాపు జిల్లా నాయకులు





**విజేత ఖమ్మం ప్రతినిధి :-** నగరంలోని శ్రీరామ్ హిల్స్ లోని వారి స్వగృహ మందు కోనేటి లక్ష్మయ్య దశదినకర్మకు హాజరై నివాళులర్పించిన నగర మున్నూరు కాపు నాయకులు, వద్దే బోయిన నరసింహారావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, శెట్టి రంగారావు, ఆకుతోట రాజశేఖర్ అనంతల నరసింహారావు. ఈ సందర్భంగా వారి కుమారుడు కోనేటి నారాయణ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# మక్తల్ లో ఘనంగా హోలీ



**విజేత కృష్ణ :** హోలీ పర్వదినాన్ని పురస్కరించుకుని మక్తల్ టౌన్‌లో బిజెపి కార్యవర్గ సభ్యులు బి కొండయ్య ఆధ్వర్యంలో బిజెపి పార్టీ కార్యకర్తలతో కలిసి హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అందరితో మమేకమై హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు ఆయన మాట్లాడుతూ, హోలీ రంగులతో ఆడేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా కళ్లలో రంగులు పడకుండా జాగ్రత్తగా ఉండాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఇన్ఫెక్షన్లు రాకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రజలు తమ కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో, ఆనందోత్సాహాలతో హోలీ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డు కౌన్సిలర్ పీకే నరసింహ, కురువలింగం, బ్యాటరీ రాజు, రాజ గౌడ్, నాగరాజ్ గౌడ్, కల్లూరి ఆంజనేయులు, పార్టీ కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు

# గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న మొట్లపల్లి గ్రామ సర్పంచ్ నరహరి వెంకట్ రెడ్డి..

జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థుల అవసరాల కోసం రేకుల షెడ్డు నిర్మాణం..

అభినందించిన పాఠశాల ఉపాధ్యాయులు..



**విజేత:మొగుళ్ళపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలం మొట్లపల్లి గ్రామంలో గ్రామసర్పంచ్ నరహరి వెంకట్ రెడ్డి గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. అభివృద్ధిలో భాగంగా జెట్ పి హెచ్ ఎస్ పాఠశాలలో విద్యార్థుల అవసరాల నిమిత్తం పాఠశాల బిల్డింగ్ ముందు రేకుల షెడ్డు ను నిర్మించిన సర్పంచ్ నరహరి వెంకట్ రెడ్డి, అయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి తో పాటు గ్రామ పాఠశాల కూడా బాగుండాలనే ఉద్దేశం తో షెడ్డు నిర్మించనాని విద్యార్థుల కు ఈ రేకుల షెడ్డు ఎంతో ఉపయోగపడుతుందని 2022, 2023 ఎంపీటీసీ నిధుల నుండి మరియు జిపి ఫండ్స్ నుండి కొంత బడ్జెట్ తో నిర్మించినట్లు మొత్తం బడ్జెట్ రెండు లక్షల పది వేయిలు బడ్జెట్ తో షెడ్డు నిర్మించినట్లు ఆయన విలేకరులకు తెలిపారు.

# హైదరాబాద్ టు తుల్జాపూర్ పుణ్యక్షేత్ర టూర్ ప్యాకేజ్ ప్రకటించిన పికెట్ డిపో




**విజేత, హైదరాబాద్ బ్యూరో :** పుణ్యక్షేత్ర దర్శనాలకు వెళ్లాలనుకునే భక్తుల కోసం పికెట్ డిపో ఆధ్వర్యంలో హైదరాబాద్ నుండి తుల్జాపూర్ వరకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు సర్వీసును ఈనెల13 వ తేదీ నుండి నడపనున్నారు. ఈ యాత్రలో గానగాపూర్ దత్తాత్రేయ దేవాలయం, కొల్హాపూర్ మహాలక్ష్మి దేవాలయం, పండర్పూర్ విట్టల్ దేవాలయం మరియు తుల్జా భవాని దేవాలయం దర్శనములు కల్పించనున్నారు. జూబ్లీ బస్ స్టేషన్ నుండి రాత్రి 8 గంటలకు, ఎంజీబీఎస్ నుండి రాత్రి 9 గంటలకు బయలుదేరే ఈ బస్సు యాత్ర అనంతరం సోమవారం ఉదయం 5 గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది. సర్వీసు నెంబర్ 95565 కాగా, ఒక్కొక్కరికి రూ.3,500 చార్జి నిర్ణయించారు. ఆసక్తిగల భక్తులు పికెట్ డిపోను సంప్రదించాలని అధికారులు తెలిపారు.

# వైభవంగా శ్రీ వెంకటేశ్వర రథోత్సవం

పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,మేయర్ కొలగాని శ్రీనివాస్



**విజేత, చొప్పదండి :** కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల పరిధిలోని వెదురుగట్ట గ్రామం లో ప్రతి యెడు లాగే ఈ యెడు కూడా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా రథోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. భక్తుల గోవింద నామస్మరణతో పరిసరాలు మారుమోగగా, స్వామివారిని ప్రత్యేక రథంపై భక్తులు దర్శించుకున్నారు.ఈ వేడుకను వీక్షించడానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.కన్నుల పండుగ గా జరిగింది. ఈ కార్యక్రమనికి స్థానిక శాసనసభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షులు మేడి పల్లి సత్యం, కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ లు వేరువేరుగా హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు జరిపించి తీర్థ ప్రసాదాలు అందించారు.పూజ కార్యక్రమ అనంతరం వారిని సన్మానించారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ పెంచాల శ్రీనివాస్, ఉప సర్పంచ్ మారం సమత శ్రీనివాస్ వార్డ్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్పశ్రీనివాస్ రెడ్డి తో పాటు పురం రాజేశం,చిలుక సంజీవ్, పంతంగి ప్రభాకర్, అడ్డగుంట శంకర్, చిలుక చంద్రయ్య, జక్కుల శంకర్, పెంచాల సాగర్ తదితరులు పాల్గొన్నారు

# సరస్వతి శిశు మందిర్‌లో ఆధునిక కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం



విద్యార్థుల డిజిటల్ భవిష్యత్తుకు కొత్త దిశ.





**విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలం లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ప్రాథమిక పాఠశాలలో ఆధునిక సదుపాయాలతో ఏర్పాటు చేసిన నూతన కంప్యూటర్ ల్యాబ్‌ను ఈరోజు మధ్యాహ్నం 12 గంటలకు ఘనంగా ప్రారంభించారు. గత ఫిబ్రవరి 4వ తేదీన హైదరాబాద్‌లోని రిజర్వు బ్యాంక్ అఫ్ ఇండియా వారు పాఠశాలకు విరాళంగా అందజేసిన కంప్యూటర్లతో ఈ ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన శ్రీ నాగభూషణం (ఎస్‌బీఐ మేనేజర్, ఇచ్చోడ) మరియు మహేష్ (టి.జి.బి మేనేజర్, బజార్ హత్నూర్) రిబ్బన్ కట్ చేసి ల్యాబ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామీణ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంలో ముందుకు రావాలంటే ఇలాంటి ఆధునిక సదుపాయాలు ఎంతో అవసరమని తెలిపారు. విద్యార్థులు కంప్యూటర్ పరిజ్ఞానం పెంపొందించుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు నాగనాథ్, సమితి అధ్యక్షులు చట్ల ఉత్తమ్, ఉపాధ్యక్షులు కొత్త శంకర్, కార్యదర్శి రాజన్న, జె భూమన్న (హెచ్‌ఎం, జడ్‌పీఎస్‌ఎస్), ఉపాధ్యాయులు రమేష్ సర్, ఆర్‌టీఐ జిల్లా అధ్యక్షులు వొర్ని సంతోష్, ప్రధానాచార్యులు వొర్ని వెంకటరమణ, ఆచార్య బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగి, విద్యార్థుల్లో సాంకేతిక విద్యపై కొత్త ఉత్సాహాన్ని నింపింది.

# పలుఅభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



భూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణ రావు





**విజేత,జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** భూపాలపల్లి నియోజకవర్గంలో గండ్ర సత్య నారాయణ రావు శాయంపేట మండల పరిధిలోసీసీ రోడ్లు, వీవో మహిళా సమాఖ్య భవనాలు మరియు ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణ పనులకు బుధవారం శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సంబంధిత అభివృద్ధి శాఖ అధికారులు పాల్గొన్నారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఈసందర్భంగా అన్నారు.గ్రామాల్లో రహదారి సౌకర్యాల మెరుగుదల, మహిళా సంఘాల బలోపేతం, విద్యార్థులకు సురక్షిత విద్యా వాతావరణం కల్పించేందుకు ఈ పనులు ఎంతో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధి కార్యక్రమాల అమలులో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు ,మండల ముఖ్య నాయకులు , సర్పంచులు, ఉపసర్పంచ్ లు , గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మహిళా సంఘ సభ్యులు,మాజీ ప్రజాప్రతినిధులు సంబంధితశాఖల అధికారులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ చైర్మన్ పీఠం బిఆర్ఎస్ పార్టీదే

ఎవరు ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన ఫలించవు.

బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు నూకల యాదగిరి.



**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో ఎవరు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసిన పట్నం మున్సిపాలిటీపై బిఆర్ఎస్ జండా ఎగరవేస్తాం. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో చైర్మన్ పీఠం బిఆర్ఎస్ పార్టీదే అని బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నూకల యాదగిరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం పత్రిక ముఖంగా మాట్లాడుతూ... మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, మంచి రెడ్డి ప్రశాంత్ రెడ్డి (బంటి) సహాయ సహకారాలతో బిఆర్ఎస్ పార్టీ నుండి గెలుపొందిన టేకుల సుదర్శన్ రెడ్డి ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ గా, బిజెపి పార్టీ నుండి గెలుపొందిన ముత్యాల శ్యామల వైస్ చైర్మన్ గా ఎన్నిక అవుతారని, బిఆర్ఎస్ పార్టీ నుండి 13 మంది కౌన్సిలర్లు గెలిచారని, బిజెపి పార్టీ నుండి ఒక కౌన్సిలర్, స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన దాసరి మురళీకృష్ణ తోపాటు 15 మంది కౌన్సిలర్లు బిఆర్ఎస్ పార్టీ తరఫున ఉన్నారని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఎన్ని కుట్రలు, కుతంత్రాలు, చేసిన ఇబ్రహీంపట్నంలో బిఆర్ఎస్ జండా ఎగురుతుంది అన్నారు.

# కోట గుళ్ళ గణపేశ్వరునికి మోదుగ పూలతో ప్రత్యేక అలంకరణ






**విజేత ,గణపురం :** గణపురం మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవానీ సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల లో హటరీలీ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని మోదుగ పూలతో స్వామివారిని కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించారు. మోదుగు పూలతో అలంకరించడం గత 14 సంవత్సరాలుగా ఆనవాయితీగా వస్తుంది అలంకరణ కార్యక్రమానికి ముందు మంగళవారం చంద్రగ్రహణం అనంతరం ఆలయ ప్రాంగణంలోని గణపతి, నందీశ్వరుడు నాగదేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించి సంప్రోక్షణపూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు శాస్త్రోక్తంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలను ఆశీర్వచనాలను అందజేశారు.

# నిబంధనలను తుంగలో తొక్కిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

ఇబ్రహీంపట్నం బిఆర్ఎస్ పార్టీ నాయకులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు.



**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికల సమయంలో అధికారులు ఎన్నికలను నిబంధనలను పాటించని అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలి. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ ఎన్నికలో ఎన్నికల నిబంధనలు తుంగలో తొక్కిన ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఇబ్రహీంపట్నం ఆర్డిఓ అనంతరెడ్డి, ఏసిపి రాజులను వెంటనే విధుల నుండి తొలగించి సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి, పోలీస్ కమీషనర్ లకు ఇబ్రహీంపట్నం బిఆర్ఎస్ పార్టీ నాయకులు బుధవారం ఫిర్యాదు చేశారు.

# చేబర్తి ముదిరాజ్ సంఘం అధ్యక్షులుగా పోయిల కనకరాజు ముదిరాజ్ ఏకగ్రీవ ఎన్నిక





**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం చెబర్తి గ్రామ ముదిరాజ్ సంఘం ఆత్మీయ సమావేశం బుధవారం నిర్వహించారు. పెద్దమ్మతల్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ముదిరాజ్ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ముదిరాజ్ సంఘం అధ్యక్షులుగా పోయిల కనకయ్య ఉపాధ్యక్షులుగా తోట బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా దేశమైన రమేష్ కార్యదర్శిగా కొంతం కనకయ్య సంయుక్త కార్యదర్శులుగా గుర్రాల స్వామి, సలహాదారులుగా భీమరి వరదరాజు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన గ్రామ ముదిరాజ్ బంధువులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ముదిరాజుల ఐక్యత కు సంఘం అభివృద్ధికి కులస్తుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని పెద్దమ్మతల్లి అనుగ్రహంతో అందరూ బాగుండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తోట సాయిలు దేశమైన నర్సింలు, పోయిల మల్లేశం,పోయిల ఆంజనేయులు, తోట సత్యం, గుర్రాల ఆంజనేయులు, సురేష్, ముదిరాజ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి మల్లారెడ్డి తో హోలీ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ అభ్యర్థి జాలిగం రాకేష్!!





**విజేత,శివంపేట :** హోలీ సందర్భంగా బోయిన్ పల్లి లో గౌడ సంఘం ఆధ్వర్యంలో హోలీవేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మరియు కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీ మేనేజింగ్ డైరెక్టర్ జా లగం రాకేష్ హాజరైనారు. చిన్న పెద్ద తేడా లేకుండా కులాలకు అతీతంగా హోలీ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, జిహెచ్ఎంసి ఎన్నికల్లో కార్పొరేటర్ అభ్యర్థి, ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీ మేనేజింగ్ డైరెక్టర్ జాలిగం రాకేష్ మాట్లాడుతూ రంగుల పండుగ హోలీ మన అందరి మధ్య స్నేహం ఐక్యత సోదర భావాన్ని మరింత బలపరుస్తుందని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన బోయిన్ పల్లి గౌడ సంఘమును అభినందించారు. ఈ కార్యక్రమంలో బోయిన్పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టిఎన్ శ్రీనివాస్, మాజీ భేవరేజెస్ కార్పోరేటర్ చైర్మన్ గజాల నాగేష్, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కులు మహేశ్వర్ రెడ్డి, మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్, మరియు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు హోలీ వేడుకల్లో పాల్గొన్నారు.

# వెంగళరావునగర్ లో ఉరివేసుకుని యువకుడు మృతి



**విజేత, సత్తుపల్లి :** సత్తుపల్లి పట్టణంలోని స్థానిక వెంగళరావు నగర్ రోడ్ నెంబర్ 07 లో నివాసం ఉంటున్న కొల్లిపర మల్లికార్జున్ బుధవారం రోజు సొంత ఇంట్లో సీలింగ్ ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య కు పాల్పడ్డాడు. మృతునికి 25 సంవత్సరాలు వయస్సు ఉంటుంది. మృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీకి తరలించడం జరిగింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ములుగు మున్సిపాలిటీ పరిధిలోని 4 వార్డులో మంచినీటి సరఫరా కోసం బోర్లు వేయించిన మంత్రి సీతక్క

బోరు పాయింట్ వద్ద కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన ములుగు 4వ వార్డ్ కౌన్సిలర్ గుంటోజు పావని





**విజేత ములుగు ప్రతినిధి :** ఇటీవలే జరిగిన ములుగు మున్సిపాలిటీ ఎన్నికల్లో రంగారావు పల్లి గ్రామంలో నీటి సమస్య ఉన్నందున బోరులు వేపిస్తామని రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క హామీ ఇవ్వడం జరిగింది ఇచ్చిన హామీ ప్రకారం ఎన్నికలు జరిగిన నేల రోజుల్లోనే బోర్లు వేపిస్తున్న రాష్ట్ర మంత్రి సీతక్క కి గ్రామస్థులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు . ములుగు పట్టణ కేంద్రంలోని 4వ వార్డు రంగారావు పల్లె గ్రామంలో మున్సిపల్ చైర్మన్ చంద్రకళ బిక్షపతి,వైస్ చైర్మన్ ఆసియా షాహిన్ రియాజ్ మీర్జా వారి ఆధ్వర్యంలో 4వ వార్డ్ కౌన్సిలర్ గుంటోజు పావని నిరంజన్ చారీ బోరు పాయింట్ వద్ద కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించి మంత్రి సీతక్క రంగారావు పల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులు చేయడానికి ప్రత్యేక దృష్టి పెట్టారని గ్రామంలోని 4 వార్డుల్లో ఇచ్చిన ప్రతి పని చేస్తున్నామని రానున్న రోజుల్లో రంగారావు పల్లి గ్రామంలో మరింత అభివృద్ధి జరుగుతుందని ఈ సందర్భంగా వారు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు శివ,రవి, రూప్ సింగ్, అజ్మీర లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# వాకర్స్ క్లబ్ అద్వర్యంలో నూతన మున్సిపాలిటి పాలకవర్గం సభ్యులకు సన్మానం



**విజేత, చొప్పదండి :** చొప్పదండి మున్సిపాలిటి లో ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎన్నికైన నూతన పాలక వర్గశీ చైర్మెన్ వడ్లూరిసరితశ్రీనివాస్,వైస్ చైర్మేన్ పెరుమండ్ల మానసగంగయ్య లను అలాగే అన్ని వార్డుల పాలకవర్గ సభ్యులను వాకర్స్ క్లబ్ తరుపున బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారితో తమకు గల వాకర్స్ క్రీడా మైదానంలో నడకదారుల ఇబ్బందులు పడుతున్న సమస్యలను చైర్మేన్, వైస్ చైర్మేన్ల దృష్టికి పలు సమస్యలను తీసుకెళ్లగా క్రీడా మైదానంలో అభివృద్ధి లో బాగంగా వాకింగ్ ట్రాక్ కు 3లక్షల రూపాయాలు మంజూరు అయినవి అని . ఇట్టి సమస్యలను ఎమ్మేల్యే మేడిపల్లి సత్యం కి కూడా దృష్టికి తీసుకెళ్తామన్నారు ఇవి కాకుండా ట్రాక్ కొరకు అదనంగా నిధుల కొరకు మున్సిపాలిటి నుండి ఖర్చుపెట్టుకు బాద్యత తీసుకుంటామని చైర్మేన్ వడ్లూరి సరిత, వైస్ చైర్మేన్ పెరుమండ్ల మానస తెలిపారు . వాకర్స్ క్లబ్ తరపున అడిగిన సమస్యలను తీరుస్తామని మున్సిపాలిటి పాలకవర్గం ప్రకటించినందుకు వాకర్స్ క్లబ్ వారికి కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమం లో వాకర్స్ క్లబ్ అధ్యక్షులు తాటిపల్లి అంజయ్య గౌరవ అధ్యక్షులు గుర్రం సంజీవరెడ్డి కమిటి సభ్యులు ప్రధాన కార్యదర్శి దండె లింగన్న, కోశాదికారి దూస రాము, ఉపాధ్యక్షులు మహేశుని మల్లేశం, యేలిగేటి సురేష్, సంయూక్త కార్యదర్శి సిరిపురం తిరుపతి, మొలుమూరి రమేష్, కమిటి సభ్యులు కాసం శ్రీనివాస్, యెన్నం లహరి, సిరిపురం ఆనందం, చీకట్ల కుమార్, తొడుపునూరి లక్ష్మయ్య, మంచికట్ల విఠల్, ఎలిగేటి నాగరాజు, బొద్దుల కిషన్, వాకర్స్ క్లబ్ సభ్యులు కోడూరి క్రిష్ణమూర్తి, పెద్ది లక్ష్మికాంతం, కోటగిరి అజయ్,గర్షకూర్తి భీమయ్య, నర్సింహరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మండల విద్యాధికారిగా జి.నర్సింలు



**విజేత,రాయికోడ్ :** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల విద్యాధికారి గా జి.నర్సింలు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఎంఈఓ విధులను నిర్వహించిన మణయ్య పదవీవిరమణ చేయడంతో కర్చల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులను నిర్వహిస్తున్న జి.నర్సింలు నూతన మండల విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి జి.నర్సింలు మాట్లాడుతూ మండలంలో విద్యావ్యవస్థను గాడిలో పెట్టేందుకు ప్రణాళికలు రూపొందిస్తామని,అన్ని ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని,ప్రతిఒక్క ఉపాధ్యాయులు విద్యార్థులందరిపై ప్రత్యేక శ్రద్ధ చూపించి అందరూ నూటికి నూరు శాతం ఉతీర్ణత సాదించేందుకు కృషి చేయాలని సూచించారు అలాగే విద్యార్థుల సామర్థ్యము ను పరిశీలించేందుకు అన్ని పాఠశాలలను తరచు తనిఖీ చేస్తామని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ బీసీలకు మోసం చేస్తుందని భారతదేశంలో చర్చఅంశంగా మారుతుంది

ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు త్యాళ్లపల్లి కృష్ణ.



**విజేత, ఇబ్రహీంపట్నం :-** తెలంగాణలో రాజ్యసభ మెంబర్ బీసీలకు ఇవ్వాలి అని లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ బీసీలకు మోసం చేస్తుందని తెలంగాణనే కాకుండా భారతదేశం మొత్తంలో చర్చ అంశంగా మారుతుంది అని ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు త్యాళ్లపల్లి కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నుంచి రాజ్యసభ మెంబర్ కు రెడ్డిలు తప్ప బీసీలు లేరా 85 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఉండగా ప్రతి ఒక్కడు రెడ్డిని లీడర్లు చేయడం తప్ప రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపు మేరకు బీసీలకు 56 శాతం అని కామారెడ్డి డిక్లరేషన్ లో బహిరంగంగా చెప్పినప్పటికీ తెలంగాణలో రేవంత్ రెడ్డి సర్కార్ రెడ్డిలకు ప్రోత్సహిస్తూ బీసీలను ముఖ్యమైన పదవుల వరకు రాకుండా రెడ్డిలకు అంటగడుతూ బీసీలను తుంగలో తొక్కుతూ బీసీల జీవితాలను నాశనం చేస్తున్న రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకొని రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపు మేరకు రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నారు. రాహుల్ గాంధీ ఆశయం మేరకు కాంగ్రెస్ పార్టీ నుండి రాజ్యసభకు బీసీ అభ్యర్థిని ప్రకటించాలని బీసీల తరఫున డిమాండ్ చేస్తున్నాం. అలా కానిపక్షంలో రాహుల్ గాంధీ ఇచ్చిన మాట కాంగ్రెస్ పార్టీకి విలువలు లేకుండా పోతుందనే విధంగా రెడ్డి మాటనే వింటూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ద్రోహం చేస్తుందనేది తెలంగాణ వ్యాప్తంగానే కాకుండా దేశవ్యాప్తంగా బీసీలకు నష్టం చేకూరుస్తున్నది. బిజెపి ప్రభుత్వం కాదు కాంగ్రెస్ పార్టీ అని నిర్ధారించబడుతుంది. కాబట్టి తెలంగాణలో రాజ్యసభ మెంబర్ బీసీలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు..

# చేతి పంపును మరమ్మత్తు చేపించండి మహాప్రభో



**విజేత,పినపాక :** పినపాక మండలం గోపాలరావుపేట గ్రామంలోని పాతూరు నడి ఊరు బొడ్రాయి సెంటర్ లోని ఊరు మొత్తం త్రాగునీటి ఆసరా అయిన చేతి పంపు చిన్న సమస్య తో పనిచేయడం లేదు. సమస్య చిన్నదే అయిన నెలలు గడుస్తున్న పట్టించుకునే నాధుడే లేదు. గ్రామం మొత్తానికి త్రాగు నీరు వనరైనటువంటి చేతిపంపు అందుబాటులో లేకపోవడం తో గ్రామస్థులు అవస్థలు పడుతున్నారు. చేతి పంపు ఆర్ అండ్ బీ రోడ్ ప్రక్కన వుండడం పంచాయతీ అధికారులు కూడా రోజూ ఆ దారి గుండా ప్రయాణిస్తూ చోద్యం చూస్తున్నారని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని వెంటనే చేతిపంపును మరమ్మత్తు చేపించగలరని స్థానిక పంచాయతీ సర్పంచును , ఉన్నతాధికారులను ప్రజలు వేడుకుంటున్నారు. ?

# సన్మాన కార్యక్రమానికి ఎంఆర్పీఎస్ ఉద్యమానికి ఎలాంటి సంబంధం లేదు

### ఎంఆర్పీఎస్ సీనియర్ నాయకులు జాలని బలరాం మాదిగ



**విజేత గజ్వేల్ :** ఎస్సీ వర్గీకరణ ఏ పాలకుడి దయాదక్షిణ్యాలతో వచ్చింది కాదని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగ జాతి పోరాడి సాధించుకున్న విజయమనీ ఎంఆర్పీఎస్ సీనియర్ నాయకులు జాలని బలరాం మాదిగ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొంతమంది తమ వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాల కోసం పాలకులను ప్రసన్నం చేసుకోవడానికి ఎస్సీ వర్గీకరణ పేరుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సన్మానమని మాదిగ ఉద్యోగుల పేరిట కార్యక్రమానికి పూనుకున్నారు అని ఈ కార్యక్రమానికి మంద కృష్ణ మాదిగ నేతృత్వంలోని ఎంఆర్పీఎస్ ఉద్యమానికి ఎలాంటి సంబంధం లేదని,ఇది పూర్తిగా మాదిగ జాతికి వ్యతిరేకమైన కార్యక్రమమని,ఈ కార్యక్రమానికి మాదిగ జాతికి ఎలాంటి సంబంధం లేదని ఈ విషయాన్ని మాదిగ ఉద్యోగస్తులు మాదిగ ప్రజలు గమనించాలని కోరారు.ఎస్సీ వర్గీకరణ కోసం జరిగిన సుదీర్ఘ ఉద్యమ ప్రస్థానంలో మొదటి నుండి ఉద్యమానికి అండగా మాదిగ ఉద్యోగుల సమాఖ్య ( ఎంఈఎఫ్ ) నిలబడిందని,మొదటి నుండి మాదిగ ఉద్యోగుల సమాఖ్య ( ఎమ్ ఈ ఎఫ్ ) సమిష్టిగా నిర్ణయాలు తీసుకొని ఎంఆర్పీఎస్ కు అనుబంధంగా జాతి ప్రయోజనాలకి అనుగుణంగా ముందుకు సాగుతూ,ఎస్సీ వర్గీకరణ ఉద్యమం విజయం సాధించేంత వరకు దృఢంగా నిలబడిందన్నారు.మాదిగ ఉద్యోగ సమాఖ్యలోని ఎంతోమంది ఉద్యోగస్తులు తమ సమయాన్ని, తమ శక్తిని,తమ సంపాదనను,తన మేదస్సును జాతి కోసం ధారపోశారన్నారు.

# నేడు శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ విశ్వయోగి విశ్వం జి మహారాజ్ 82వ జన్మదినోత్సవ వేడుకలు!!



**విజేత, శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలోని గురు పీఠంలో హైకోర్టు సీనియర్ న్యాయవాది, శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ విశ్వ యోగి విశ్వం జి మహారాజ్ జన్మదినోత్సవ వేడుకలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, స్వామీజీ పాదుకాభిషేకం, అష్టోత్తర అర్చనలు, ప్రత్యేక హారతులు నిర్వహించడం జరుగుతుందని ఇట్టి కార్యక్రమానికి భక్త జనులందరూ హాజరై స్వామీజీ ఆశీస్సులు పొంది ఆధ్యాత్మిక ఆనందాన్ని అనుభవించావుతుందని అన్నారు. అనంతరం. అనంతరం వచ్చిన భక్తులకు అన్నప్రసాద విస్తరణ ఉంటుందని జిన్నార పెద్దగోని శివకుమార్ గౌడ్ తెలిపారు.

# మాజీ మంత్రి మల్లారెడ్డి తో హోలీ వేడుకల్లో పాల్గొన్న ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీ మేనేజింగ్ డైరెక్టర్ జాలిగం రాకేష్!!





**విజేత,శివంపేట :** హోలీ సందర్భంగా బోయిన్ పల్లి లో గౌడ సంఘం ఆధ్వర్యంలో హోలీవేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మరియు కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీ మేనేజింగ్ డైరెక్టర్ జా లగం రాకేష్ హాజరైనారు. చిన్న పెద్ద తేడా లేకుండా కులాలకు అతీతంగా హోలీ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, జిహెచ్ఎంసి ఎన్నికల్లో కార్పోరేటర్ అభ్యర్థి, ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీ మేనేజింగ్ డైరెక్టర్ జాలిగం రాకేష్ మాట్లాడుతూ రంగుల పండుగ హోలీ మన అందరి మధ్య స్నేహం ఐక్యత సోదర భావాన్ని మరింత బలపరుస్తుందని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన బోయిన్ పల్లి గౌడ సంఘమును అభినందించారు. ఈ కార్యక్రమంలో బోయిన్పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టిఎన్ శ్రీనివాస్, మాజీ భేవరేజెస్ కార్పోరేటర్ చైర్మన్ గజాల నాగేష్, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కులు మహేశ్వర్ రెడ్డి, మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్, మరియు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు హోలీ వేడుకల్లో పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు అండగా బీకేఆర్ ఫౌండేషన్



**అక్షర విజేత, దుండిగల్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని దుండిగల్, గాగిల్లాపూర్, మల్లంపేట్, బౌరంపేట్, బహదూర్‌పల్లి ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు బీకేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్షా ప్యాడ్‌లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీకేఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న ప్రతి విద్యార్థికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. చదువులో ప్రతిభ కనబరిచి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన వారికి తమ ట్రస్ట్ ద్వారా బహుమతులతో పాటు ఆర్థిక ప్రోత్సాహకాలు అందజేస్తామని ప్రకటించారు.మధ్యతరగతి, పేద విద్యార్థుల విద్యాభ్యాసానికి అన్ని విధాలుగా బీకేఆర్ ట్రస్ట్ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలు తెలుసుకుని, పరీక్షల సమయంలో ఏవైనా ఇబ్బందులు ఉంటే వెంటనే తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నవీన్ రెడ్డి, మాజీ సర్పంచ్ కావలి గణేష్, మల్లేష్ యాదవ్, ఏఆర్ సాధు యాదవ్, బెంబిడి మహేందర్ రెడ్డి, విజయ్ గౌడ్, వేణు కుమార్, శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి, పిట్ల శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పుష్కరాల సమయంలో పటిష్ట బందోబస్తు ను ఏర్పాటు చేయాలి

### కందకుర్తి వద్ద గల గోదావరి పుష్కరాల ఘాట్లను సందర్శించిన పోలీస్ కమిషనర్



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎటువంటి పార్కింగ్ సమస్యలు, ఇతర అవరోధాలు కలగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య అన్నారు. రెంజల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల కందకుర్తి పుష్కర ఘాట్లను బుధవారం ఆయన పర్యవేక్షించారు. ఇందులో భాగంగా 2027 సంవత్సర కాలంలో రాబోయే గోదావరి పుష్కరాలను ఉద్దేశించి పుష్కర ఘాట్ల ఏర్పాట్లు, మహిళలు దుస్తులు మార్చుకునే గదులు, పుష్కర ఘాటుకు వచ్చే రోడ్డు, వెళ్లే దారుల్లో, పార్కింగ్ ప్రదేశాలలో ఎటువంటి సమస్యలు ఉండకూడదన్నారు. అలాగే ఎవరు కూడా నీళ్లలో మునిగి ప్రాణ నష్టం జరగకుండా పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. గ్రామస్తులతో మాట్లాడి గత పుష్కరాల్లో ఏమేం లోటుపాట్లు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బోధన్ ఎ.సి.పి శ్రీనివాస్, బోధన్ రూరల్ సర్కిల్ సిఐ విజయ్ బాబు, రెంజల్ ఎస్.ఐ కే. చంద్రమోహన్, కందకుర్తి సర్పంచ్, ఉపసర్పంచ్ నాగేష్ తదితరులు పాల్గొన్నారు.ం



# కులం పేరుతో దూషించిన వ్యక్తులపై కేసు నమోదు చేసిన మొగుళ్ళపల్లి ఎస్ ఐ బోరగాల అశోక్..

### బాధితురాలి ఫిర్యాదు మేరకు విచారణ జరిపిన భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు



**విజేత:మొగుళ్ళపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని కొర్కిశాల గ్రామంలో కులం పేరుతో దూషించిన వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదయ్యింది. బాధితురాలు ఈత ఓదమ్మ ఫిర్యాదు మేరకు భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, మొగుళ్ళపల్లి ఎస్ఐ బోరగాల అశోక్ తో కలిసి బుధవారం విచారణ నిమిత్తం సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టి కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ బోరగాల అశోక్ తెలిపిన వివరాల ప్రకారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని కొర్కిశాల గ్రామానికి చెందిన ఈత ఓదమ్మ (60) కులం మాల, కాగా ఈనెల 2న గ్రామంలో ఉపాధి హామీ పనులకు వెళ్లగా..అక్కడికి తనతో పాటు ఉపాధి హామీ పనులకు వచ్చిన లింగంపల్లి సునీత అనునామే తనను ఏందే మాల లంజముండ అంటూ అకారముగా బూతులు తిట్టిందని, అయినప్పటికీ నేను తన జోలికి పోకుండా ఈనెల 3న ఉదయాన గ్రామ పెద్ద మనుషుల సమక్షంలో జరిగిన విషయాన్ని తెలుపుచుండగా..సదరు సునీత మరియు ఆమె భర్త రాయమల్లు అనువారు మళ్లీ ఏందే మాల లంజముండ అంటూ తనను బూతులు తిడుతూ..నకరాలు చేస్తున్నావు ఏందే మాల లంజముండ అంటూ పలుమార్లు కులం పేరుతో దూషిస్తూ..వారి కాళ్ల చెప్పులతో తనను విపరీతంగా కొడుతూ..తనపై దాడి చేయగా..తను పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిందని, బుధవారం డీఎస్పీ సంపత్ రావుతో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేసి బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ బోరగాల అశోక్ తెలిపారు.ం

# జన గణన శిక్షణకు జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి

### కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన సైన్స్ అధికారి రాజిరెడ్డి



**విజేత,పాపన్నపేట :** మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ను బుధవారం కలెక్టర్ చాంబర్ లో జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి గురువారం నుండి మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ హైదరాబాద్ నందు కొనసాగే జన గణన శిక్షణకు హాజరవుతున్నారు. జిల్లాలో రాబోయే వేసవి లో మొదటి దశ లోజరిగే ఇండ్ల గణనను సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నట్లు రాజిరెడ్డి తెలిపారు.

# పిట్లం పోలీస్ స్టేషన్లో అరైవ్ అలైవ్ కార్యక్రమం

### ఆటో డ్రైవర్లకు కంటి పరీక్షలు -- పిట్లంలో ప్రత్యేక వైద్య శిబిరం





**విజేత పిట్లం :** కామారెడ్డి జిల్లా పిట్లం పోలీస్ స్టేషన్‌లో ఈరోజు "అరైవ్ అలైవ్" కార్యక్రమం భాగంగా ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. బాన్సువాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ. తిరుపయ్య, పిట్లం ఉప ఇన్స్పెక్టర్ టీ. వెంకట్ రావు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. కంటి వైద్య నిపుణులు డా. హరి కృష్ణ, డా. సోయెల్ పాల్గొని ఆటో డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించారు. మొత్తం 56 మంది ఆటో డ్రైవర్లను పిలిపించి వారి చూపు సామర్థ్యాన్ని పరిశీలించారు. చూపు లోపం ఉన్న వారికి వెంటనే కళ్లద్దాలు అందజేశారు. రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ, సురక్షిత ప్రయాణానికి కంటి పరీక్షలు అవసరమని అధికారులు తెలిపారు. ఈ శిబిరం ద్వారా డ్రైవర్ల ఆరోగ్య పరిరక్షణతో పాటు ప్రమాదాల నివారణకు దోహదం అవుతుందని పేర్కొన్నారు.

# నేడు శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ విశ్వయోగి విశ్వం జి మహారాజ్ 82వ జన్మదినోత్సవ వేడుకలు!!






**విజేత, శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలోని గురు పీఠంలో హైకోర్టు సీనియర్ న్యాయవాది, శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ విశ్వ యోగి విశ్వం జి మహారాజ్ జన్మదినోత్సవ వేడుకలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, స్వామీజీ పాదుకాభిషేకం, అష్టోత్తర అర్చనలు, ప్రత్యేక హారతులు నిర్వహించడం జరుగుతుందని ఇట్టి కార్యక్రమానికి భక్త జనులందరూ హాజరై స్వామీజీ ఆశీస్సులు పొంది ఆధ్యాత్మిక ఆనందాన్ని అనుభవించవలసిందిగా జిన్నార పెద్దగోని శివకుమార్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

# జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ కి దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘన సన్మానం



**విజేత, మాసాయిపేట :** ఈరోజు మెదక్ జిల్లా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ కి హోలీ శుభాకాంక్షలు తెలుపుతూ మెదక్ జిల్లాలో ఉన్న దళిత సంఘాల ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు దళితుల భూ సమస్యలు అసైన్మెంట్ భూముల పట్టాల గురించి ఈనాం భూములు నూతన అంబేద్కర్ స్థల విషయంపై చర్చించడం జరిగింది. కలెక్టర్ గారు సానుకూలంగా స్పందించి వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ మెదక్ జిల్లా అధ్యక్షులు గరుగుల శ్రీనివాస్ జై భీమ్ జిల్లా అధ్యక్షులు పాతూరు రాజు ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి ,ఎంఆర్పిఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలరాజు ,డి బిఎఫ్ జిల్లా అధ్యక్షులు దుబాష్, సంజీవ్ ,దండోల్ల సామెల్ మైసయ్య ,గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవింగ్ వృత్తిలో కంటి చూపు కీలకం : ట్రాఫిక్ ఇన్స్పెక్టర్




**విజేత ఖమ్మం ప్రతినిధి :** డ్రైవింగ్ వృత్తిలో కంటి చూపు చాలా కీలకమైనదని, కంటి చూపు బాగుంటేనే వాహనాన్ని సమర్థవంతంగా నడపగలుగుతారని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా కొనసాగుతున్న "అరైవ్ -అలైవ్ "రెండో విడత అవగాహన కార్యక్రమంలో భాగంగా.ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు పర్యవేక్షణలో నగరంలోని ఎంటీఆర్ సర్కిల్ హైవే లో వెళ్తున్న భారీ వాహనాల డ్రైవర్లకు రహదారి భద్రతపై అవగాహన కల్పించడంతో పాటు మ్యాక్స్ విజన్ ఐ హాస్పిటల్ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైవర్లకు రోడ్డు భద్రతలో పాటించాల్సిన నియమాలపై సమగ్రంగా వివరించారు. ఈ శిబిరం ద్వారా 110 మందికి పైగా డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు ఇచ్చారు. వయస్సు పెరిగే కొద్ది కంటి చూపు మందగించడం సహజమని, క్రమం తప్పకుండా కంటి వైద్య పరీక్షలు నిర్వహించుకుని తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కంటి చూపు స్పష్టంగా ఉంటే ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి సూచనలు సరిగ్గా గుర్తించి సురక్షితంగా వాహనాలు నడపగలరని తెలిపారు. చాలా మంది డ్రైవర్లు కంటి చూపును అశ్రద్ధ చేస్తున్నారనే ఉద్దేశంతో కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.

# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కుమారుడి పెళ్లికొడుకు మహోత్సవ వేడుకలు

## పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే



**విజేత పిట్లం :** తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కుమారుడు సూర్య విక్రమాదిత్య -- సాక్షి వివాహం ఈ నెల 5వ తేదీన జరగనుంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని ప్రజా భవన్ లో పెళ్లికొడుకు మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు దంపతులు హాజరై, చిరంజీవి సూర్య విక్రమాదిత్యను ఆశీర్వదించారు. వివాహం విజయవంతంగా జరగాలని, వధూవరులు సుఖసంతోషాలతో దాంపత్య జీవితం గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# పోలీస్ విధుల్లో... క్రీడా రంగంలోనూ ప్రతిభావంతుడు సాయి

## నిరుపేద కుటుంబం నుండి జాతీయ స్థాయి క్రికెటర్ కు ఎదిగిన సాయి

## జిల్లా ఎస్పీ చేతుల మీదుగా సన్మానం

## నగదు ప్రోత్సాహకం అందజేత



**విజేత,పాపన్నపేట :** జాతీయ స్థాయి క్రికెట్ క్రీడాకారుడైన పోలీసు కానిస్టేబుల్ సాయి కుమార్‌ను మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఘనంగా సన్మానించి నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. క్రీడా రంగంలో ఆయన సాధించిన విజయాలను గుర్తించి అభినందించారు. తిరుపతిలో ఇటీవల నిర్వహించిన సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్‌లో సాయి అద్భుత ప్రదర్శనతో జట్టును సెమీ ఫైనల్ వరకు చేర్చడంలో కీలక పాత్ర పోషించారు. అలాగే ఎలైట్ క్రికెట్ ప్రీమియర్ లీగ్‌లో తెలంగాణ పోలీస్ క్రికెట్ జట్టు విజేతగా నిలవడంలోనూ ఆయన ప్రధాన పాత్ర పోషించారు. ఈ విజయాలతో జిల్లా పోలీస్ శాఖకు రాష్ట్ర, జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు తీసుకువచ్చారని ఎస్పీ ప్రశంసించారు.విధి నిర్వహణతో పాటు క్రీడా రంగంలోనూ రాణిస్తూ యువ పోలీస్ సిబ్బందికి ఆదర్శంగా నిలుస్తున్న సాయి, నిరుపేద విద్యార్థులకు ఉద్యోగ మార్గదర్శకత్వం అందిస్తూ సేవా కార్యక్రమాలను కొనసాగించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శైలేందర్, ఎస్బీ ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి, సీసీ రాజేందర్ పాల్గొన్నారు.

# పిట్లం మండలంలో యూరియా కొరత లేదు

## వ్యవసాయ అధికారి వినోద్



**విజేత పిట్లం :** కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలో యూరియా కొరత లేదని మండల వ్యవసాయ అధికారి వినోద్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా మొత్తం 16,000 మంది రైతులు ఉన్నారని తెలిపారు. ఇప్పటివరకు 4,460 మంది రైతులు 12,560 యూరియా బస్తాలను ఎరువుల యూరియా యాప్ ద్వారా పొందినట్లు వెల్లడించారు. రైతులు యాప్‌ను వినియోగించడం వల్ల ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారదర్శకంగా యూరియా పంపిణీ జరుగుతోందని చెప్పారు. యాప్ ద్వారా సకాలంలో ఎరువులు అందుకోవడం సులభతరమైందని పేర్కొన్నారు. ఈ విధానంపై రైతులు మక్కువ చూపుతున్నారని, యాప్ వినియోగం రోజురోజుకు పెరుగుతుండడం ఆనందకర విషయమని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. రైతులు అందరూ యాప్‌ను ఉపయోగించి ప్రభుత్వ సూచనలు పాటించాలని వ్యవసాయ అధికారి సూచించారు.

# హోలీ సంబరాల్లో మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్



**విజేత, హైదరాబాద్ బ్యూరో :** మారేడ్పల్లి డెక్కన్ క్లబ్‌లో మోండా మార్కెట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ ఆధ్వర్యంలో హోలీ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పరస్పరం రంగులు చల్లుకుంటూ పండుగను ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కొంతం దీపిక నరేష్ మాట్లాడుతూ, హోలీ పండుగ శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసే రంగుల పండుగగా హోలీ నిలుస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల జీవితాలు సప్తవర్ణ శోభితంగా మారాలని ఆకాంక్షిస్తూ హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ అధ్యక్షులు జితూ గుప్తా, ప్రశాంత్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా హెూలీ సంబరాలు



**విజేత తాండూరు :** తాండూర్ నియోజకవర్గంలో బుధవారం హోలీ పండుగను జరుపుకున్నారు. తాండూరు బషీరాబాద్ పెద్దముల్ యాలాల్ మండలాలలో తో పాటు తో పాటు పలు గ్రామాలలో హెూలీ సంబరాలు ఘనంగా జరిగాయి, ఈ సందర్భంగా పిల్లలు,పెద్దలు,యువకులు మరియు నాయకులు,ప్రజాప్రతినిధులు ఆనందోత్సాహాలతో ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆత్మీయంగా ఆలింగనం చేసుకుంటూ హెూలీ పండగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు అనంతరం అందరూ వివిధ పాటలకు నృత్యాలు చేశారు.

# పుష్కరాలకు పటిష్ట బందోబస్తు ను ఏర్పాటు చేయాలి



కందకుర్తి వద్ద గల గోదావరి పుష్కరాల ఘాట్లను సందర్శించిన పోలీస్ కమిషనర్







**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎటువంటి పార్కింగ్ సమస్యలు, ఇతర అవరోధాలు కలగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య అన్నారు. రెంజల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల కందకుర్తి పుష్కర ఘాట్లను బుధవారం ఆయన పర్యవేక్షించారు. ఇందులో భాగంగా 2027 సంవత్సర కాలంలో రాబోయే గోదావరి పుష్కరాలను ఉద్దేశించి పుష్కర ఘాట్ల ఏర్పాట్లు, మహిళలు దుస్తులు మార్చుకునే గదులు, పుష్కర ఘాటుకు వచ్చే రోడ్డు, వెళ్లే దారుల్లో, పార్కింగ్ ప్రదేశాలలో ఎటువంటి సమస్యలు ఉండకూడదన్నారు. అలాగే ఎవరు కూడా నీళ్లలో మునిగి ప్రాణ నష్టం జరగకుండా పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. గ్రామస్తులతో మాట్లాడి గత పుష్కరాల్లో ఏమేం లోటుపాట్లు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బోధన్ ఎ.సి.పి శ్రీనివాస్, బోధన్ రూరల్ సర్కిల్ సిఐ విజయ్ బాబు, రెంజల్ ఎస్.ఐ కే. చంద్రమోహన్, కందకుర్తి సర్పంచ్, ఉపసర్పంచ్ నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ సర్పంచులపై వివక్ష తగ్గదు?.. మండల పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి

## కాంగ్రెస్ పార్టీ లో ఉన్న సర్పంచులకు మాత్రమే ఎమ్మెల్యే వా ?

## తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తీరు మార్చుకోవాలి..





**విజేత తాండూరు :** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సిరెడ్డి,ఆధ్వర్యంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీ సర్పంచుల మీడియా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సర్పంచులు మండల అధ్యక్షులు నర్సిరెడ్డి, మాట్లాడుతూ.... తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సర్పంచులపై సవతి తల్లి ప్రేమ చూపించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలతోపాటు అన్ని గ్రామాలకు ఎనర్జీస్ నిధుల కోత ఎందుకు చేస్తున్నారో అని ప్రశ్నించారు. గతంలో పరిపాలించిన మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి గానీ పట్నం మహేందర్ రెడ్డి, ఎం నారాయణ రావు కావచ్చు ఇతర నాయకులు పరిపాలన చేసిన అందరూ కూడా ప్రతి గ్రామం మీద ఏ సర్పంచ్ మీద ఏ పార్టీ మీద కానీ వివక్ష చూపలేదు. అన్ని గ్రామాలు సమాన అభివృద్ధి లక్ష్యంగా పనిచేశారు. మరి ఈ రోజు బీఆర్ఎస్ పార్టీలో ఉన్న సర్పంచులపై వివక్ష తగదు అన్ని గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే తాండూర్ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుంది అని విమర్శించారు. ముందు మీరు ఇచ్చినటువంటి ఆరు గారంటీలో మీద ఆరాటపడండి ప్రజలకు రైతుబంధు నిధులు విడుదల చేయండి డిఎంఎఫ్ నిధులు ఇచ్చి అన్ని గ్రామాలు అభివృద్ధి చేసే విధంగా చూడండి వచ్చేనిధులకు గ్రామాలకు కూతబెట్టి నిధులు దారి మళ్లించి గ్రామాలు అభివృద్ధిని అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. దీనికి ప్రజలు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి మనోహర్ రెడ్డి, తగ్గిన గుణపాఠం చెబుతారు తస్మా జాగ్రత్త ఇలానే కొనసాగితే గ్రామాల్లో తిరగనివ్వం అడుగడుగున ప్రశ్నిస్తాం ప్రజలకు అభివృద్ధిపై చైతన్య పరుస్తాం. ఎంపీటీసీ జడ్పిటిసి స్థానాలు మావే తాడోపేడో తేల్చుకుందాం అభివృద్ధి చేసుకుందాం. అని అన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని 20 గ్రామాలకు మాత్రమే నిధులు కేటాయించి 19 గ్రామాలపై వచ్చే నిధులను అడ్డుకోవడం ఎంతవరకు సమంజసం ఆలోచన చేయాలి అని అన్నారు . ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రవీందర్ సింగ్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఉప సర్పంచ్ అబ్దుల్ రజాక్, మాజీ, ఎంపిటిసి నాగేంద్రయ్య, సర్పంచులు పాండురంగారెడ్డి, రామ్ శెట్టి, నగేష్, నరేందర్ రెడ్డి, వీరయ్య, శ్రీనివాస్, గిరిజ, కృష్ణ కుమార్, తదితరులు పాల్గొన్నారు

# జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ వారి సేవలు అభినందనీయం

## విద్యార్థులకు ప్యాడ్స్,పెన్నులు బాక్స్ అందజేత

## మండల విద్యాధికారి ఏ.వెంకటరాములు



**విజేత గజ్వేల్ :** మర్కూక్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దామరకుంట,మర్కూక్,పాములపర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న పదవ తరగతి విద్యార్థులకు జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మండలంలోని 183 మంది విద్యార్థులకు పదవ తరగతి పరీక్షా సమయంలో ఉపయోగపడే ట్రాన్స్పరెంట్ పరీక్ష పాడ్,రెండు పెన్నులు,బాక్స్ విద్యార్థులకు అవసరమయ్యే పరీక్ష సామాగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఏ.వెంకటరాములు మాట్లాడుతూ జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ వారు మధ్య తరగతి విద్యార్థులకు మంచి సేవా దృక్పథంతో చేసినటువంటి ఈ కార్యక్రమం చాలా అభినందనీయమని విద్యార్థులు సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని రాబోయే పరీక్షల్లో ఉత్తమ రిజల్ట్ సంపాదించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం ఎగ్జిక్యూటివ్ శ్రీనివాస్ గురువుల గురుకులం వారి నుండి విద్యార్థులను పరీక్షకు సన్నద్ధం చేయుటకు మోటివేషనల్ స్పీకర్స్ గా జీ.నవనీత మరియు వాలంటీర్ పోచాలు మరియు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు వి పండరి,పాములపర్తి ప్రధానోపాధ్యాయులు,లతిసైద,మర్కూక్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశం పాల్గొని విద్యార్థులకు ప్రేరణ కల్పించారు.

# తెలంగాణ క్రీడా పాఠశాలలలో ప్రవేశానికిఅర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





**విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** తెలంగాణ క్రీడా పాఠశాలలలో ప్రవేశానికి అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. బుధవారం ఐడిఓసీ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో తెలంగాణా క్రీడా పాఠశాల ఆహ్వాన పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ2026-27 సంవత్సరానికి గానుతెలంగాణ ప్రభుత్వ స్పోర్ట్స్ స్కూల్, హకీంపేట్ లో 10 బాలురు మరియు 10 బాలికలు చొప్పున 2026-27 సంవత్సరానికి గాను నాల్గవ తరగతిలో ప్రవేశానికి ఎంపిక కొరకు జిల్లా యువజన మరియు క్రీడల శాఖ కార్యాలయము, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆధ్వర్యంలో మండల స్థాయి మరియు జిల్లా స్థాయి ఎంపిక పోటీలు నిర్వహించనున్నాము. అభ్యర్థులు ఈ క్రింద తెలిపిన వివరములు చూడగలరు.1. అర్హులు అయిన విద్యార్థిని, విద్యార్థులుhttps:tgss.telangana.gov.in/ వెబ్ సైట్ లో తేది : 26.02.2026 నుండి 04.03.2026 లోపు పేరు నమోదు చేసుకోగలరు.

2. ఎంపికలకు వచ్చే అభ్యర్థుల వయస్సు 4వ తరగతి కొరకు 8 సంవత్సరాలలోపు అనగా 01.09.2017 నుండి 31.08.2018 లోపు మధ్యలో జన్మించి వుండాలి.

3. నాల్గవ తరగతి చదువబోతున్న విద్యార్థులు అర్హులు.

4.మండల స్థాయి పోట్టిలు తేది. 13.03.2026 నుండి 17.03.2026 లోపు మండల విద్య అధికారి ద్వారా నిర్వహించబడును.

5. మండల స్థాయిలో ఎంపికైన 4వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు జిల్లా స్థాయి ఎంపికల తేదిని త్వరలోనే తెలియచేస్తాము. స్తలం : అంబేద్కర్ స్టేడియం, కృష్ణ కాలనీ , భూపాలపల్లి లో నిర్వహించబడును.

6. రాష్ట్ర స్థాయిలో జరుగు ఎంపిక తేది: 27.04.2026 నుండి 01.05.2026 వరకు జరుగును.మండల మరియు జిల్లా స్థాయి క్రీడా పోటిలకు హాజరగు విద్యార్థిని, విధ్యార్థులు ఈ క్రింద తెలిపిన ధ్రువ పత్రములు ఒరిజినల్ మరియు జిరాక్స్ కాపీ తమ వెంబడి తిసుకోనిరగలరు:. ప్రస్తుత పాఠశాల నుండి వయస్సు & స్టడీ సర్టిఫికేట్.2. ఎమ్మార్వో/ పంచాయతీ/ మున్సిపాలిటీ/ కార్పొరేషన్ నుండి జనన నమోదు ధృవీకరణ పత్రం.

3. 3వ తరగతి పురోగతి నివేదికల కాపీలు. 4. ఆధార్ కార్డ్ .5. కుల ధృవీకరణ పత్రం .

6. (02) ప్రస్తుత పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు.జిల్లా స్థాయి మరియు రాష్ట్ర స్థాయి ఎంపిక కొరకు నిర్వహించబడే పరిక్షలు:

1. ఆంత్రో క్రోమాటిక్ :a) ఎత్తు b) బరువు 2.మోటర్ క్వాలిటీస్ :a) 30 మీటర్స్ ఫ్లయింగ్ స్టార్ట్ b) స్టాండింగ్ బోర్డ్ జంప్ c) 6x10 మీటర్ షటిల్ రన్ d) వర్టికల్ జంప్ వ) ఫ్లెక్సిబిలిటి టెస్ట్ f) 1కేజీ. మెడిసిన్ బాల్ పు ట్ g) 800 మీటర్స్ రన్ 3. మెడికల్ టెస్ట్: ఏజ్ వెరిఫికేషన్.కావున ఆసక్తిగల విద్యార్థిని, విద్యార్థులు ఆన్లైన్ లో పేరు నమోదు చేసుకొని మండల విద్య శాఖ అధికారిని సంప్రదించి పోటి లలో పాల్గొనాలి. ఇతర వివరాలకు మి మండల విద్య శాఖ అధికారి గారిని సంప్రదించగలరు. మండల స్థాయిలో ఎంపిక అయిన విద్యార్థిని, విద్యార్థులు జిల్లా స్థాయిలో ఎంపికల తేదిని త్వరలోనే తెలియచేస్తాము. స్తలం : అంబేద్కర్ స్టేడియం, కృష్ణ కాలనీ , భూపాలపల్లిలో నిర్వాహించడం జరుగుతుంది తెలిపారు.

# బోధన్ ఇఫ్తార్ విందులో పాల్గొన్న పోలీస్ కమీషనర్





**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ జామ మసీద్‌లో మజీద్ కమిటీ అధ్యక్షుడు గుల్షని ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ పోలీస్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ముక్తి జావేద్ నిర్వహించిన దువాలో సీపీ పాల్గొని, అనంతరం ఉపవాస విరమణ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ రంజాన్ మాసం విశిష్టతను విశ్లేషణాత్మకంగా వివరించారు. రంజాన్ అనేది కేవలం ఉపవాసాల నెల మాత్రమే కాకుండా, మనస్సును పరిశుభ్రం చేసుకునే ఆత్మపరిశీలన కాలమని అన్నారు. ఉపవాసం ద్వారా నియమం, సహనం, క్రమశిక్షణ పెంపొందుతాయని, పేదల పట్ల కరుణాభావం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. దానధర్మాలు, సహనశీలత, సోదరభావం వంటి విలువలు ఈ పవిత్ర మాసంలో మరింత ఆవిష్కృతమవుతాయని చెప్పారు. అల్లా కృపతో సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, సుఖసంతోషాలు నెలకొనాలని ఆకాంక్షించారు. అలాగే అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ముందుకు సాగి బోధన్‌కు జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఎసిపి శ్రీనివాస్ , సీఐలు వెంకటనారాయణ, విజయబాబు, కృష్ణ , ఎస్సై హబీబ్, మజీద్ కమిటీ సభ్యులు మహబూబ్ గుల్ షాని , సయ్యద్ జాకీర్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు. సీపీ హాజరుకావడం పట్ల కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# హోలీ సంబరాలు వాడవాడలా సందడే సందడి





**విజేత తాండూరు :** హోలీ సంబరాలు వాడవాడలా సందడే సందడి అంబరాన్నంటాయి. చిన్నా, పెద్దా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచి యువత డీజే పాటలకు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ.. కేరింతలు కొడుతూ... వేడుకలు చేసుకున్నారు. హోలీ పర్వదినంతో వీధులన్నీ రంగులమయంగా మారి సందడి వాతావరణం నెలకొంది. రంగుల కేళి హోలీ వేడుకల్లో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. హ్యాపీ హోలీ అంటూ కేరింతలు కొట్టారు.

# రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే మా లక్ష్యం




డీసీసీ అధ్యక్షులు నగేష్ రెడ్డి



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి** :వికారాబాద్ జిల్లాలో ఉమ్మడి తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల డీసీసీ అధ్యక్షులకు నిర్వహించిన శిక్షణ శిబిరం మాలో కొత్త స్పూర్తిని నింపిందని, రాహుల్ గాంధీని ప్రధాన మంత్రి ని చేయడమే మా లక్ష్యమని డీసీసీ అధ్యక్షుడు నగేష్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇంచార్జ్ సచిన్ రావు, సీఎం రేవంత్ రెడ్డి, ఏపీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ఈ శిక్షణ శిబిరంలో పాల్గొని దిశా నిర్దేశం చేశారన్నారు. 10 రోజుల పాటు ప్రతి రోజు ఉదయం యోగా చేయించడంతో పాటు దేశ స్వాతంత్ర్యం తర్వాత దేశాభివద్దిలో కాంగ్రెస్ పాత్రను వివరించారన్నారు. శిక్షణ శిబిరంలో తన రాజకీయ అనుభవాలను పంచుకుంటూ 1988 లో తాను సర్పంచ్ గా గెలిచిన సమయంలో తన గ్రామంలో నెలకొన్న తీవ్రమైన కుల వివక్షను గుర్తు చేసుకున్నారు. టీ హోటళ్లలో దళితులకు వేరే గ్లాసులు ఉంచేవారని, ఆ వివక్షను నిర్మూలించి అన్ని వర్గాలకు సమాన న్యాయం చేయాలనే లక్ష్యంతో నాటి పంచాయతీలో మొదటి తీర్మానం కుల వివక్షకు వ్యతిరేకంగా చేశానని శిబిరంలోని నేతలకు వివరించినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అంటే పదవుల కోసం పాకులాడే వేదిక కాదని, కింది స్థాయి కార్యకర్తలకు, ఓటర్లకు సేవ చేసే సైన్యమని ఆయనన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కింది స్థాయి నుంచి వచ్చిన కార్యకర్తలకు సర్వేలు చేసి డీసీసీ లుగా నియమించారని హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ ను కేసీఆర్ తన దొంగ దీక్షలతో సాధించలేదని, సోనియా గాంధీ ఇస్తేనే రాష్ట్రం ఏర్పడిందని ఆయన విమర్శించారు. మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని 13 లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టిన ఘనత కేసీఆర్దేనని దుయ్యబట్టారు. దళితుడిని సీఎం చేస్తానని మోసం చేసి కేసీఆర్ గద్దెనెక్కి కూర్చున్నాడని, అభివద్ధి శూన్యం చేసి ప్రజా ధనాన్ని దోచుకున్నారని మండిపడ్డారు. జిల్లాలోని ఆరు నియోజకవర్గాల్లో నాయకులను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తున్నామని, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చొరవతో భీంగల్ మున్సిపాలిటీలో 12 స్థానాలకు 8 గెలుచుకున్నామని తెలిపారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలను కైవసం చేసుకున్నామని, రాబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లోనూ ఇదే జోరు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బొబ్బిలి రామక్రిష్ణ, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి, రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యుడు జావీద్ అక్రమ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, ఎఐసిసి పరిశీలకులు గన్ రాజ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు విపుల్ గౌడ్, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు సంతోష్, జిల్లా ఓబీసీ అధ్యక్షుడు రాజా నరేందర్ గౌడ్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు యాదగిరి, నగర ఎస్టీ సెల్ అధ్యక్షుడు సుభాష్ జాదవ్, నితిన్,మాజీ సర్పంచ్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాచారం గ్రామంలో యధావిధి స్థానంలో అంబేద్కర్ విగ్రహాన్ని నెలకొల్పాలి



**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం నాచారం గ్రామంలో బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయు క్రమములో ఆ గ్రామ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో అక్కడ ఏర్పాటు చేసిన సిమెంట్ పిల్లర్ నీ అర్ధరాత్రి తొలగించడమే కాకుండా గతములో అంబేద్కర్ సంఘం నాయకుల పైన పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని యదావిధిగా అక్కడే నిర్మించాలని ప్రభుత్వం డిమాండ్ చేస్తున్నాం లేని పక్షము రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేస్తాం. ఈ కార్యక్రమంలో మాల సంగతి చేసే వైస్ చైర్మన్ తుమ్మ శ్రీనివాస్ దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కార్యదర్శి చిప్పల యాదగిరి అల్మాల స్టూడెంట్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బండారు దేవేందర్ మరియు మాల మహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి అభినవ అంబేద్కర్ సంఘం బహిరం శివకుమార్ టిఆర్పి జిల్లా ఉపాధ్యక్షులు నర్సింగరావు బీసీ సంఘం జిల్లా నాయకులు బాకీ స్వామి దళిత సంఘాల ఐకాస జిల్లా కార్యదర్శి నరేష్ మరియు జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్ గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు వెంకట్ స్వామి గణేష్ నరేష్ గ్రామ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# ఎండు మిర్చిని తినవచ్చా..? వీటితో ఎలాంటి లాభాలు కలుగుతాయి..? ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి..?



ఎండు మిర్చిని మనం రోజూ వంటల్లో వేస్తూనే ఉంటాం. వీటితో కూరలు, పచ్చళ్లు చేస్తుంటారు. చారు, రసం వంటి వాటి తయారీలోనూ ఎండు మిర్చిని ఉపయోగిస్తారు. పులిహోరలో వేసే ఎండు మిర్చి ఎంతో రుచిగా ఉంటుంది. ఘాటు కావాలని కోరుకునే వారు ఎండు మిర్చిని ఎక్కువగా తింటుంటారు. ఎండు మిర్చి వేయడం వల్ల వంటకాలకు చక్కని రుచి, రంగు, వాసన వస్తాయి. అయితే ఎండు మిర్చి మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఎండు మిర్చిలో క్యాప్సెయిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది మనల్ని ఆరోగ్యంగా ఉంచడంలో, రోగాలను నయం చేయడంలో సహాయం చేస్తుంది. ఎండు మిర్చిని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలు కలుగుతాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. వీటిని తింటుంటే పలు వ్యాధులు నయం అవుతాయని అంటున్నారు.

**బరువు తగ్గేందుకు..**

ఎండు మిర్చిలో అధికంగా ఉండే క్యాప్సెయిసిన్ కారణంగా బరువు తగ్గాలనుకునే వారికి ఎంతో మేలు చేస్తుంది. క్యాప్సెయిసిన్ వల్ల శరీరం వేడెక్కి మెటబాలిజం పెరుగుతుంది. దీంతో క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు త్వరగా కరిగిపోతుంది. ఫలితంగా అధిక బరువు వేగంగా తగ్గుతారు. ఆకలి నియంత్రణలో ఉంటుంది. ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. అధిక బరువును తగ్గించుకోవాలని చూస్తున్నవారు ఎండు మిర్చిని తింటుంటే ప్రయోజనం ఉంటుంది. ఎండు మిర్చిలో ఉండే క్యాప్సెయిసిన్ కారణంగా నొప్పి నివారిణిగా పనిచేస్తుంది. కనుక ఎండు మిర్చిని తింటే శరీరంలోని నొప్పులు తగ్గుతాయి. ముఖ్యంగా కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది.


**కొలెస్ట్రాల్ స్థాయిలకు..**

ఎండు మిర్చిని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. ట్రై గ్లిజరైడ్ స్థాయిలు తగ్గుతాయి. దీని వల్ల రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. గుండె సంబంధిత వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఎండు మిర్చిలో విటమిన్ సి కూడా అధిక మొత్తంలో ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. దీని వల్ల ఇన్‌ఫెక్షన్లు తగ్గిపోతాయి. తెల్ల రక్త కణాల ఉత్పత్తి పెరుగుతుంది. వ్యాధుల నుంచి బయట పడవచ్చు. ఎండు మిర్చిలో విటమిన్ సితోపాటు కెరోటినాయిడ్స్, ఫ్లేవనాయిడ్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు కూడా అధికంగానే ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. ప్రాణాంతక వ్యాధులు రాకుండా రక్షిస్తాయి. ఎండు మిర్చిని తీసుకోవడం వల్ల జీర్ణ వ్యవస్థకు రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీని వల్ల జీర్ణ రసాలు ఉత్పత్తి అవుతాయి. దీంతో తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అజీర్తి తగ్గుతుంది.

**జాగ్రత్తలు తప్పనిసరి..**

100 గ్రాముల ఎండు మిర్చిలో 318 క్యాలరీల శక్తి ఉంటుంది. పిండి పదార్థాలు 57 గ్రాములు, ఫైబర్ 25 గ్రాములు, ప్రోటీన్లు 12 గ్రాములు, కొవ్వులు 17 గ్రాములు ఉంటాయి. అలాగే విటమిన్లు సి, బి6, ఎలతోపాటు ఐరన్, పొటాషియం వంటి పోషకాలు కూడా అధిక మొత్తంలో ఉంటాయి.

# చూచిరాత.. మెదడుకు మేత!



చూచిరాత అనేది ఒకప్పుడు స్కూల్స్‌లో సర్వసాధారణ విషయం. రోజూ తెలుగు, ఇంగ్లిష్ అవసరమైతే హిందీ చూచిరాత పిల్లలకు హోమ్‌వర్క్‌లో భాగంగా ఉండేది. పరీక్షలో తక్కువ మార్కులు వచ్చినా, క్లాస్ అల్లరి చేసినా ప్రశ్నలకు జవాబులను పదిసార్లో, ఇరవైసార్లో చూసి రాయమనడం శిక్షగా ఉండేది. ఇది తెలియకుండానే పిల్లలను పాఠాలు నేర్చుకునేటట్లు చేసేది. ఇప్పుడు పరిస్థితి మారింది. నోట్ పుస్తకాల స్థానంలో ఫోన్ నోట్స్, ట్యాబ్‌లు వచ్చేశాయి. పిల్లలు రోజూ కాపీ రైటింగ్ రాయడం అనేది తగ్గిపోయింది. దీని ప్రభావం పిల్లలు నేర్చుకోవడంపై పడుతున్నది. పెద్దల మాట చద్దన్నం మూట అన్నట్లుగానే చేత్తో రాయడం అనేది నేర్చుకునే ప్రక్రియను పరిపుష్టం చేస్తుంది. స్మార్ట్‌ఫోన్‌లు, డిజిటల్ టెక్నాలజీతో అలవాటు పడిన ఈ రోజుల్లో చేతితో రాసే పద్ధతి పాతదిగా అనిపించవచ్చు. తరగతిలో నోట్స్ చేతితో రాసుకోవడం మంచిదని అనేక పరిశోధనలు చెబుతున్నాయి. చిన్నపిల్లలకు చేతితో రాయడం నేర్పించడం చాలా అవసరం. ఇటీవల సైంటిస్టులు చేతితో రాయడం వల్ల కలిగే ప్రయోజనాలను తెలుసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. అవి ఇలా ఉన్నాయి. గుర్తించడం సులభం.. ఫ్రాంటియర్స్ ఇన్ సైకాలజీలో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం విద్యార్థులు చేతితో నోట్స్ రాసుకున్నప్పుడు వారి మెదడులోని మోటార్, విజువల్, సెన్సరీ, మెమొరీకి సంబంధించిన భాగాలు ఎక్కువ పని చేస్తున్నాయి. మన చేతి వేళ్లు అక్షరాలను రాసేటప్పుడు మెదడులోని వివిధ భాగాలు చురుకుగా పనిచేస్తాయి. దీంతో అక్షరాలను గుర్తించడం, వాటిని గుర్తుపెట్టుకోవడం సులభం అవుతుంది. బుర్రలో కసరత్తు.. కంప్యూటర్‌లో టైప్ చేసేటప్పుడు, మనం కేవలం లెక్చరర్ చెప్పింది వినకుండా టైప్ చేస్తాం. అప్పుడు మనం విన్న సమాచారాన్ని మెదడులో ప్రాసెస్ చేయడం తక్కువగా ఉంటుంది. చేతితో రాసేటప్పుడు ప్రతి పదాన్ని రాయడం కష్టం. దానివల్ల మనం ముఖ్యమైన పాయింట్లను మాత్రమే ఎంచుకొని వాటిని మనకు ఇప్పటికే తెలిసిన విషయాలతో పోల్చి రాసుకుంటాం. ఇలా చేయడం వల్ల మనం కొత్త విషయాలను సులభంగా అర్థం చేసుకోగలుగుతాం. వేళ్ల కదలిక.. చేతితో రాసేటప్పుడు, మన వేళ్లు అక్షరాలను రాసేటప్పుడు, ప్రతి అక్షరానికి ఒక ప్రత్యేకమైన కదలిక అవసరం.

# ఉల్లిపాయలను నేరుగా తినడం ఇష్టం లేదా..? అయితే వాటితో టీ ఇలా తయారు చేసి తాగండి.. ఎన్నో లాభాలు కలుగుతాయి..!



ఉల్లిపాయలను మనం రోజువారి ఆహారంలో భాగంగా తింటూనే ఉంటాం. ఉల్లిపాయలను మనం రోజూ కూరల్లో లేదా వివిధ రకాల వంటల్లో వేస్తుంటాం. దీని వల్ల వంటలకు చక్కని రుచి వస్తుంది. ఉల్లిపాయలను కొందరు రోజూ పచ్చిగానే తింటుంటారు. అయితే ఉల్లిపాయలు ఘాటుగా ఉంటాయి కనుక కొందరు పచ్చిగా తినేందుకు ఇష్టపడరు. పైగా ఉల్లిపాయలను తింటే నోరు వాసన వస్తుంది. కనుక ఉల్లిపాయలను తినేందుకు కొందరు ఇష్టపడరు. అయితే ఉల్లిపాయలతో టీ తయారు చేసి తాగవచ్చు. దీంతో అనేక లాభాలు కలుగుతాయి. ఉల్లిపాయలను పచ్చిగా తింటే ఎలాంటి లాభాలు కలుగుతాయో, దీంతో టీ తయారు చేసి తాగినా కూడా అలాంటి లాభాలే కలుగుతాయి. పైగా ఘాటుదనం కాస్త తగ్గుతుంది. నోరు కూడా వాసన రాదు. కనుక ఉల్లిపాయల టీని ఎవరైనా సరే తాగవచ్చు. దీంతో అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

**సీజనల్ వ్యాధులకు చెక్..**

ఉల్లిపాయల టీని పలు సంప్రదాయ వైద్య విధానాల్లో ఔషధంగా కూడా ఉపయోగిస్తారు. ఇది గొంతు సమస్యలను తగ్గిస్తుంది. దగ్గు నుంచి ఉపశమనం లభించేలా చేస్తుంది. ఉల్లిపాయల్లో క్వర్సెటిన్, ఇతర యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి కనుక ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ వైరల్ గుణాలను కలిగి ఉంటాయి. ఇవి ఇన్ ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తాయి. దీంతో సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. దగ్గు, జలుబు వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఉల్లిపాయల్లో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. దీని వల్ల శరీరం ఇన్‌ఫెక్షన్లు, వ్యాధులకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. దీంతో రోగాల నుంచి త్వరగా బయట పడవచ్చు.

**జీర్ణ వ్యవస్థకు..**

ఉల్లిపాయల్లో ఉండే క్వర్సెటిన్ యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటుంది కనుక శరీరంలోని తీవ్రమైన వాపులు సైతం తగ్గిపోతాయి. ముఖ్యంగా కీళ్ల నొప్పులు, ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. కీళ్ల నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఉల్లిపాయల టీ సహజసిద్ధమైన ఎక్స్ పెక్టొరెంట్ గా పనిచేస్తుంది. ఇది గొంతు, ఊపిరితిత్తులలో ఉండే కఫాన్ని తొలగిస్తుంది. దీని వల్ల ఛాతి పట్టేయడం, ముక్కు దిబ్బడ వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. బ్రాంకైటిస్ తగ్గుతుంది. ఉల్లిపాయల టీ జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. అజీర్తిని తగ్గిస్తుంది. ఈ టీ ప్రీ బయోటిక్ ఆహారంగా కూడా పనిచేస్తుంది. దీని వల్ల జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. జీర్ణ సమస్యలు రాకుండా చేస్తుంది.

**ఎలా తయారు చేయాలి..?**

బీపీ ఉన్నవారికి ఉల్లిపాయల టీ ఎంతో మేలు చేస్తుంది. ఉల్లిపాయల్లో ఉండే క్వర్సెటిన్, సల్ఫర్ సమ్మేళనాలు రక్త నాళాలను ప్రశాంతంగా మారుస్తాయి. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. ఇక ఉల్లిపాయల టీని ఎలా తయారు చేయాలో చూద్దాం. ఇందుకు గాను 1 మీడియం సైజ్ ఉల్లిపాయ, 2 నుంచి 3 కప్పుల నీళ్లు, కొన్ని అల్లం ముక్కలు, 2 టీస్పూన్ల తేనె, కొద్దిగా నిమ్మరసం తీసుకోవాలి. ఉల్లిపాయను చిన్న ముక్కలుగా కట్ చేయాలి. పాత్రలో నీటిని పోసి అందులో ఉల్లిపాయ, అల్లం ముక్కలు వేసి నీటిని బాగా మరిగించాలి. స్టవ్‌ను సిమ్‌లో పెట్టి నీళ్లను 10 నుంచి 15 నిమిషాల పాటు మరిగించిన తరువాత ఆ నీళ్లను వడకట్టి అందులో తేనె, నిమ్మరసం కలపాలి. దీంతో ఉల్లిపాయల టీ రెడీ అవుతుంది. దీన్ని గోరు వెచ్చగా ఉన్నప్పుడు తాగేయాలి. ఈ టీని రోజూ ఒక కప్పు మోతాదులో తాగుతున్నా చాలు, అనేక లాభాలు కలుగుతాయి.

# చార్యపాము చావలే!



పడగ నలిగింది కానీ
కర్ర విరగలే పాము చావలే
సరిహద్దుల ఆవల
వీలు చూసుకొని బుస కొడుతున్నది!
మన దురదృష్టమేమంటే
చిత్రమేమంటే పాములు పట్టేవాడు
పాము ఆడించినట్లు ఆడుతున్నాడు
ఇక్కడే పుటి ఇక్కడే పెరిగినా
ఈ మట్టి వాసన అతనికబ్బలే!
అతనిప్పుడు ఏమైనా కావచ్చు
అవకాశం వచ్చింది కదా అని
ప్రాంతాన్ని తల తాకట్టు పెడితే
చరిత్రహీనుల లిస్టులో చేరిపోతాడు!
అరుదైన అవకాశం దొరికినప్పుడైనా
చెట్టంత ఆదర్శంగా ఎదగాలి
పోరు నేలలో మొలకెత్తిన బిడ్డలు
ఎన్నడూ లొంగుబాటును సహించరు
ఈ రోజు నీ మాట చెల్లుబాటు కావచ్చు
చరిత్రకారులకు ఆధారాలతో చిక్కిపోతావు
పాము కుక్క ఎన్నటికీ ఒకటి కాదు
దానికి పగ తప్ప విశ్వాసం ఉండదు
నువ్వు ఎన్ని పాలు తాగించినా
నీవే కాదు ఎవరినైనా
కాటు వేయడం దాని సహజ లక్షణం!
ఇది నీకు పరీక్షా కాలం
నీవు నిటారుగా నిలబడని రోజు
జాతి మొత్తం దుమ్మెత్తి పోస్తుంది!!

## ఎనుకట బతుకమ్మ కథ గిదీ..



నా పేరు దానెపెల్లి లింగమ్మ. నాకు టొంబయైదేండ్లు ఉంటయ్. మా అమ్మమ్మకు నా కన్న అరువై ఏండ్లన్నా ఎక్కువుంటయ్ గదా! అంటే నూటయాభై ఏండ్ల కింది నుంచి ఆడోళ్ల పెద్ద పండుగు బతుకమ్మ పండుక్కు బతుకమ్మ పాటలు మా పెద్దోళ్ల నుంచే నేర్చుకొని పాడుకునేది. వందలేండ్ల నుంచి సదువు రాని మేమేమో వందల పాటలు నేర్చుకొని పాడుకుంటే, ఇప్పటి ఆడిపిల్లలేమో వందల పుస్తకాలు సద్వుకొని ఎన్నో డిగిరీలు పాసైతుండ్రు, నౌకర్లు జేత్తుండ్రు గానీ, ఒక్క బతుకమ్మ పాట గూడ నేర్చుకుంటలేరు, పాడుతలేరు. గవ్వెందో డీజేలు వెట్టి, కోలలు వట్టి ఎగురుతుండ్రు. నా కండ్ల ముందట్నే వందలేండ్ల ఆషారం పాడైపోతంటే బాధపడుకుంట మా ఎనుకట మేము ఎట్లెట్ల బతుకమ్మ పాటలు నేర్చుకొని పాడుకునేదనే ముచ్చట జెప్పున్న. కనీసం నాదు గట్లుండెనట అనన్నా తెల్వుకుంటరు గదా! రామగుండం దగ్గరి మంతినిలో ఉండే మా అమ్మమ్మ వాళ్ల చెల్లెకు పిల్లలు పుట్టకపోతే మా తల్లిని పెంచుకొని పెద్దగైనంక పెండ్లి జేసి ఎగులాసపురం ఇచ్చింది. మంతినిలో బాగ మందికి బాగ బతుకమ్మ పాటలు అచ్చేటియట. మా అమ్మ కొన్ని పాటలు నేర్చుకున్నది. ఆమె నుంచి నేను నేర్చుకున్న. ఎనుబయైదేండ్ల కింద మా ఎగులాసపురంలో మురళయ్య దొర ఇంటి ముందటే ఊర్లె ఆడిపిల్లలందరం ఆడుకునేటోళ్లం. దొర తల్లి కిట్టవ్వ ఆడిపిచ్చేది. పెత్రమాసకు ముందుగాల్ల చ్చే పున్నాన్ని బొడ్డెమ్మ పున్నం అనేటోళ్లు.

ఆనాటి నుంచి బొడ్డెమ్మలు ఆడుకునేటోళ్లం. అట్ల సద్దుల బతుకమ్మ నాటికి మూడు వారాలు ఆడుకునేటోళ్లం. మాకు పిల్లలకు బొడ్డెమ్మ పాటలు గాని, బతుకమ్మ పాటలు గాని అంత ఎక్కువ రాకపోవు. రాకపోతే మా ఊర్లె ఒక మన్నె పు ముసలోడు రోజుకు అరసోడు జొన్నలిత్తె పాడేటోడు. ఆయనెనుక మేం పాడేటోళ్లం. అట్లనే ఇంకో మన్నెపు ముసలవ్వ గూడ రోజుకు అరసోడు జొన్నలిత్తె పాడేది. అళ్ల నుంచి కొన్ని బతుకమ్మ పాటలు నేర్చుకున్న %-% రజాకార్ల జమానాకు ముందుగాల్నే. ఇగ రజాకార్ల జమానా అయిపోయి మన దేశానికి గాంధీ, నైరు సతంత్రం దెచ్చినంక నాకు లగ్గమయి ఎల్లటూరు మండలం మంగలిగడ్డకు అచ్చి పది పన్నెండే ద్లు అయినంక శెగ్యామ పటేండ్ల చేన్లు, పొలాలకు కయికిలికి కలువపోతుంటి. నా తీర సుట్టుపక్కల ఊళ్లు ఉండెడ, యెమునూరు కాన్నుంచి కూడ మాదిగి మన్నెపోళ్లు కయికిలికి అచ్చేటోళ్లు. మన్నెపు ఆడోళ్లు బతుకమ్మ పాటలు బాగ పాడుతుండిరి. అయ్యి ఇని నేర్చుకున్న. మా మామ పెద్ద సాలీడు/ పెద్దకులస్థుడు కాబట్టి, మా ఇంటి ముందట్నే బతుకమ్మ బాయి తోడుతుండిరి. మా వాడకట్టోళ్లందరు అక్కడనే బతుకమ్మలాడుతుండిరి. నేను ముందు పాడితే నా ఎనుక అందరూ పాడుతుండిరి. మా అత్తమామ కాలం జేసినంక అళ్లున్న ఇంటి పై కప్పు పోయి గోడలే మిగిల్నయి. నా నడిపి బిడ్డ సూరక్క, సుట్టుపక్కల ఆడిపిల్లలు బతుకమ్మలను తీసుకపోయి బతుకమ్మబాయి కాడ పెట్టి పాటలు పాదరాక ఆ గోడలకానుకొని బీరిపోయి నిల్చునేటోళ్లు. ఇగ నేనే పొయ్యి పాడితే అప్పుడు పిల్లలందరూ సంబురపడుకుంట నా ఎనుక పాడుతుండిరి. నలుపయ్యేడ్ల కింద నా పెద్ద బిడ్డ సుగుణ యాదాది కొడుకు చచ్చిపోయి, నా తల్లి గూడ అదే యేడు చచ్చిపోయి దుః ఖంల ఉండి నేను ఆడకపోతే బతుకమ్మ బాయి కాడ గూడ అందరూ ఆడుకోకుండ ఉత్తగనే నిల్చున్నరు- పాటలు రాక. మళ్ల నేనే పొయ్యి దేవునికి శమించుమని మొక్కి పాడితే అందరూ నా ఎనుక పాడిండ్రు. ఒక్కసారి బతుకమ్మ పండుక్కు మా తల్లిగారింటికి పోయిన. అప్పుడు ఓ రోజు కయికిలికి కలువపోయినకాడ ఒకరు బతుకమ్మ పాటలు పాడుమంటే పాడిన. అది ఇన్న ఓ పెద్ద మనిషి శాలోళ్ల ఇండ్లకాన్నే బతుకమ్మ పాటలు పాడుమన్నడు. అట్లనే శాలోళ్ల వాడకట్టుకే పాడుకుంట ఉన్న. దొరగారి కిట్టవ్వ ఆడిపిల్లల్ని మా దగ్గరికి రానియ్యలే. కానీ అళ్ల దగ్గర పాడేటోళ్లు ఎవ్వరు లేక ఒకరెనుక ఒకరు అందరూ మా బతుకమ్మకాడికే ఉరికచ్చిండ్రు. ఇగ అటెనుక తప్పక కిట్టవ్వ నన్ను అచ్చి పాడుమని మనిషిని పంపితే నేను ఆనాడు పోలేదు గానీ తెల్లారినాడు పోయి పాడిన.

45 ఏండ్ల కింద గోదారి వరదలకు బయపడి మా సొంతూరు మంగలిగడ్డను ఇడిసిపెట్టి పక్కూరు శెగ్యామకచ్చినంక గూడ మా వాడకట్టుకు నేనే పాడు దు. పతి వాడకట్టుకొక్కరే పాడేటోళ్లుండురు. ఐతే శెగ్యామ మన్నెపు ఆడోళ్లకు గూడ బాగనే పాటలత్తయ్. గానీ, నాడు ఆ మాదిగి మన్నెపోళ్లు, రెడ్లు, ఎల్మలు గూడ బతుకమ్మ ఆడకపోతుండిరి. తరువాత్తరువాత పెద్ద కులపోల్లు గూడ అల్ల ఇండ్లల్లనే బతుకమ్మలను పెట్టి చిన్న కులపోల్లను ఆడుమంటుండిరి. ఈ మద్దె అందరాడుతున్నరు. బతుకమ్మ పాటలు ఎన్ని పాటలైన పాడచ్చు. కథ తెలిత్తే అల్లుకుంట పోవుడే. అట్ల నేను ఎన్నో కథలను బతుకమ్మ పాటల తీర కైగట్టి పాడేది. పురాండం, రామాండం, భారతం, సతీసావిత్రి పాము పాట, ఎల్లమ్మ కథ, మల్లన్న కథ, ఒగ్గు పట్నాల కథ, పసుపు బండారి తెచ్చే కథ%ొ% ఇట్ల ఎన్నో పాటలు పాడేది. ఊల్లెకే అచ్చి మాదిగి మన్నెపోళ్లను అడుక్కునేటోళ్లు చిందోళ్లు, మాట్లోళ్లు%ొ% ఇట్ల ఎందరో ఎన్నో కథలు ఆడేటోళ్లు, పాడేటోళ్లు గదా! అళ్ల నుంచి ఎన్నో కథలు నేర్చుకొని బతుకమ్మ పాటల తీరుగ కైగట్టి పాడేది. నా నుంచి నా చిన్నబిడ్డ దేవక్క బతుకమ్మ పాట లు బాగ నేర్చుకున్నది. ఆమెను ధర్మపురి మండలంల రాయపట్నంకు ఇచ్చినం. ఆమె అత్తగారింటికి పోయినంక మళ్లిన్ని పాటలు నేర్చుకున్నది. పెద్ద పెద్ద పాటలు, గురువమ్మ పాట నాకు అచ్చినట్టే దేవక్కకు గూడ అచ్చు. గానీ, నాకు రాని గుర్రం మీది రాజు పాట కొత్తగ నేర్చుకున్నది. మస్తు పాటలు పాడుతది. ఇగ అట్ల ఆమెతో పాడిచ్చి కొన్ని ముక్కెమైన పాటల్ను నా చిన్న కొడుకు సత్యనారాయణ రాత్తే ఆ పుస్తకాన్ని మూడేండ్ల కింద పబుత్తమే చెపాయించింది. అయన్ని ఎనుకటి నుంచి అత్తన్న పాటలు. గసొంటియి పాడుకోవాలె, గమ్ముతుంటది. ఈ మద్దె ఆడిపిల్లగాండ్లు ఏందేందో పిచ్చి పిచ్చి పాటలు, ఏందో డీజేలని పెట్టుకుంట పిచ్చిపిచ్చిగ ఎగురుతుండ్రు, దునుకుతుండ్రు. కోలలు కొడుతండ్రు. కోలలు గొట్టుడు ఎక్కడ్నుంచి అచ్చిందో! మాకైతే ఎరుకనే లేదు. ఇప్పుడు సెల్‌పోన్లల్ల, డీజేలల్ల పెట్టుకుంటున్న పాటలు గూడ నాటి ఆషారపు పాటలు కాదు. ఏవో పిచ్చిపిచ్చి పాటలు. ఆటివల్ల పిడిపిడీల నుంచి అత్తన్న మన ఆషారాలు బొషత్

### పిల్లలకెట్ల తెలుత్తయ్?

నాడు తంగెడుపూలు, గునుకపూలు, కట్లపూలు, గోరంటపూలు, బంతిపూలు, గుమ్మడిపూలు, బీరపూలు%ొ% ఇట్ల ఎన్నో తీరొక్క పూలు తెచ్చి బతుకమ్మను ఎంతో శుంగారంగ పేరిచ్చుకునేది. బతుకమ్మ ఎంత పెద్దగుంటే అంత గొప్ప అని పోటీవడి పేర్చుకునేది. చవితి తెల్లార్ల నుంచి శిబ్బిల పూలేసుకొని పోయి వాడకట్టుకు ఆడుకునేది. ఇరువయేదొద్దులు అట్ల ఆడుకున్నంక పెత్రమాసనాడు పొద్దుగాల పెద్దలకు బియ్యమిచ్చి పూలు, పత్రి పెట్టి పూజించి తిన్నంక ఇగ మిగిల్న పూలు ముందటేసుకొని చిన్న బతుకమ్మ, పెద్ద బతుకమ్మల పేరిచ్చుడు. అందుకే ఆటిని ఎంగిలి పూల బతుకమ్మలంటరు. ఆనాడు బతుకమ్మ బాయి తవ్వి, అండ్ల ఎంపలి చెట్టు నాటి, ఆనాటి నుంచి బాయి చుట్టూ సప్పట్లు కొట్టుకుంట తిరుక్కుంట ఆడిపాడుకునుడు. ఆనాడు గూడ ఆడిపిల్లలు, పెద్ద మనుషులు అందరాడేది. అట్ల అర్రెం (ఆరో దినం) ఇడిసి ఏడు దినాలు ఆడుకున్నంక ఎనిమిదో దినం సద్దుల బతుకమ్మ నాడు ఆడోళ్లందరూ ఒగలకొగలు చెంపలకు పసుపు బెట్టుకొని, బతుకమ్మల మీది గౌరమ్మల దగ్గర అన్నం, పెరుగు, నెయ్యి, శక్కరి కలిపి సేసిన సద్దులు వెట్టేది. అందుకే ఆ బతుకమ్మలను సద్దుల బతుకమ్మలు అనేది. మా తల్లి మక్కపిండిల బెల్లం, పాలు కలిపి మక్క సత్తు సేసేది. మా కమ్మగుండు. ఇప్పుడేందో పిలాస్టిక్ బతుకమ్మ, లేపోతే ఇన్నన్ని బంతిపూలను చిన్న తట్టలేసుకొని దాన్నే బతుకమ్మ అంటుండ్రు. ఇయ్యన్ని ఇచ్చంత్రాలు జూత్తె కడుపు కోసుకపోతంది గానీ ఏం జెయ్యాలె? నాటి బతుకమ్మలు ఎంత ముద్దుగుండేటియి! ఎంత ఆరోగ్గెంగ ఉండేటియి! అప్పటి ఆతావరణమే ఎంతో మంచిగుండె. ఇప్పుడు గూడ పిలాస్టిక్‌ను బంద్ జేత్తున్నట్టు పిలాస్టిక్ బతుకమ్మలను గూడ బంద్ వెట్టి పబుత్తం మంచిగ నాటి పాటలను పషారం జేత్తె అందరికీ మంచిగుంట ది. ఇప్పుడు పతొక్కల సేతుల్ల సెల్లు పోన్లేనాయే. పషారం జేత్తె అయిపాయె.

# చీర కాదు కదా దారం పోగూ ఇవ్వలే!




సంస్కృతి, సంప్రదాయాలకు తెలంగాణ పుట్టినిల్లు. ప్రపంచవ్యాప్తంగా పూలతో ఆ దేవుడిని పూజిస్తే, పూలనే దైవంగా భావించి పూజించే సంస్కృతి ఈ నేలది. ఆడబిడ్డలను దేవతామూర్తులుగా కొలుస్తుందీ గడ్డ. అలాంటి ఆడబిడ్డలు కొలిచే బతుకమ్మకు స్వరాష్ట్రంలో పూర్వవైభవం తీసుకువచ్చారు కేసీఆర్. తెలంగాణలోని ప్రతీ ఆడబిడ్డను తన ఇంటి బిడ్డగా భావించారు. బతుకమ్మ సందర్భంగా నూతన వస్త్రాలు ధరించి ప్రతీ ఇంటి ఆడబిడ్డ కళకళలాడాలని చీరె సారె ఇచ్చి గౌరవించారు కేసీఆర్. కానీ, కాంగ్రెస్ సర్కారు గత రెండేండ్లుగా బతుకమ్మ చీరలు ఇవ్వకుండా తెలంగాణ అస్తిత్వానికి అయిన బతుకమ్మను అవమానిస్తున్నది.

పండుగ పూట రాష్ట్ర ప్రభుత్వం అమ్మవార్లకు చీరె సారెలు సమర్పించడం తరాలుగా వస్తున్న ఆనవాయితీ. తెలంగాణలో జరుపుకొనే అతిపెద్ద పండుగల్లో బతుకమ్మ కూడా ఒకటి. తెలంగాణలోని ప్రతీ ఆడబిడ్డలను దేవతగా భావించిన కేసీఆర్ సర్కార్ తరఫున బతుకమ్మ చీరల రూపంలో సారెలను సమర్పించారు. 2017, సెప్టెంబర్ 27న సిద్దిపేటలో తొలిసారి కేసీఆర్ ఈ పథకాన్ని ప్రారంభించారు. ఆ ఏడాది సెప్టెంబర్ 30న దసరా పండుగకు ముందు మూడే మూడురోజుల్లో ఎలాంటి హంగూ ఆర్భాటాల్లేకుండా రేషన్ షాపుల ద్వారా కోటి మంది ఆడబిడ్డలకు చీరలను పంపిణీ చేశారు. నాటినుంచి 2023 వరకు ఏడేండ్ల పాటు నిర్విరామంగా రేషన్‌కార్డులో పేరున్నా, లేకపోయినా 18 ఏండ్ల నుంచి పండు ముదుసలి దాకా అందరికీ ఏటా చీరెలను పంచారు కేసీఆర్. ఏటా రూ.370 కోట్లు కేటాయించి 100కు పైగా రంగు లు, 250కి పైగా వెరైటీలు, కండ్లు మిరుమిట్లు గొలిపే డిజైన్లతో పట్టును మించిన నేత చీరలను పంచేవారు. తద్వారా నేతన్నలకు ఉపాధి కల్పించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో పుట్టబోయే బిడ్డ నుంచి గిట్టబోయే ముసలొళ్ల వరకు అందరికీ 420 హామీలిచ్చిన కాంగ్రెస్ బతుకమ్మను వదల్లేదు. కేసీఆర్ సర్కార్‌ను మించి ఒకటికి రెండు చీరలిస్తామని వాగ్దానం చేసి నేడు నిండాముంచింది. రెండు చీరల సంగతేమో గానీ ఒక్క చీరకూ దిక్కు లేదు ఇప్పుడు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఇది రెండో బతుకమ్మ. చావు కబురు చల్లగా చెప్పినట్టు పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క ఈ ఏడాది కూడా బతుకమ్మ చీరలు పంచడం లేదని చెప్పి చేతులు దులుపుకొన్నారు.

వాస్తవానికి 2023లో బతుకమ్మ పండుగ తర్వాత అంటే, డిసెంబర్‌లో కాంగ్రెస్ సర్కార్ గద్దెనెక్కింది. అప్పటినుంచి 2024 బతుకమ్మ దాదాపు ఏడాది సమయం ఉంది. కానీ, ఒడ్డుకు చేరాక తెప్ప తగలేసే అలవాటున్న కాంగ్రెస్ బతుకమ్మలకు ఇచ్చిన హామీని ఉద్దేశపూర్వకంగానే విస్మరించింది. పుణ్యకాలం కాస్త గడిచిపోయాక గతేడాది చీరలు ఇవ్వకుండానే, బతుకమ్మ చీరల పథకానికి ఇందిరమ్మ తోకను తగిలించారు. ఈ ఏడాది మొదటినుంచీ హడావుడి చేశారు. రేషన్‌కార్డుల ప్రకారం కాకుండా స్వయం సహాయక సంఘాల సభ్యులందరికీ ఒకటి కాదు, రెండు చీరలు ఇస్తామని గప్పాలు కొట్టారు కాంగ్రెస్ పాలకులు. రాష్ట్రవ్యాప్తంగా 63 లక్షల మంది సభ్యులుండగా, సెర్ప్ ద్వారా 65 లక్షల చీరలకు ఆర్డర్లు ఇచ్చినట్టు చెప్పా రు. ఒక్కో చీరను రూ.800 వెచ్చించి నాణ్యతతో తయారు చేయిస్తున్నట్టు గొప్పలకు పోయారు. దసరాకు ముందే సెప్టెంబర్ 21 నుంచి 30 వరకు చీరలను పంపిణీ చేస్తామని కూడా కాంగ్రెస్ పాలకులు చెప్పుకొచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా కాకుండా మొదటి విడతలో హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో పంపి ణీ చేస్తామన్నారు. కానీ, బతుకమ్మ అయిపోతున్నా ఒక్కటంటే ఒక్క చీర ఇవ్వలేదు తెలంగాణ ఆడబిడ్డలకు.గత బీఆర్ఎస్ సర్కారు ఒక్కరినీ విస్మరించకుండా ప్రతీ ఆడబిడ్డకు ఒక్కో చీర చొప్పున సుమారు కోటీకి పైగా చీరలను పంపిణీ చేసింది. కానీ, కాంగ్రెస్ కాంగ్రెస్ సర్కారు ఒక్క చీర ఇవ్వకముందే సగం మంది మహిళలకు కుచ్చుటోపీ పెట్టింది. మహిళా సంఘాల్లోని సభ్యులకు ఇస్తామని ప్రకటించి, అందులో సభ్యత్వం లేని యువతులకు మొండిచెయ్యి చూపింది.

గతంలో ఇచ్చినట్టే కోటి చీరలనే ఇస్తానని చెప్తూనే, ఒక్కొక్కరికీ రెండు చీరలు ఇస్తానని పోజులు కొట్టింది. చివరికి అవి కూడా ఇవ్వలేదు. నిజానికి, ఒక్కో సభ్యురాలికి రెండు చీరలు ఇవ్వాలంటే సుమారు 1.30 కోట్ల చీరలకు ఆర్డర్లు ఇవ్వాలి. కానీ, కాంగ్రెస్ సర్కారు 65 లక్షల చీరలే ఆర్డర్లు ఇచ్చింది. దీన్నిబట్టి రేవంత్ సర్కారు నైజం ఏమిటో అర్థమవుతున్నది. ఇప్పుడు బతుకమ్మ పండుగ వచ్చింది కాబట్టి, నాలుగు రోజులు అదిగో ఇస్తున్నాం, ఇదిగో ఇస్తున్నామని హడావుడి చేస్తారు. ఆ తర్వాత గత రెండేండ్లుగా చేస్తున్నట్టే యథావిధిగా మర్చిపోతారు. ఇప్పటికే రెండేండ్లు గడిచిపోయాయి. కాంగ్రెస్ సర్కారు ఉండేది ఇంకా మూడేండ్లే. ఈ మూడేండ్లలో అయినా తెలంగాణ ఆడబిడ్డలు బతుకమ్మ చీరలకు నోచుకుంటరో లేదో? అయినా తెలంగాణ తల్లి విగ్రహం నుంచి బతుకమ్మను మాయంజేసిన నాడే అర్థం జేసుకోవాల్సింది కాంగ్రెస్ వాళ్లు చీర కాదు కదా, దారం పోగు కూడా ఇవ్వరని.

# తెలంగాణను కన్నతల్లి బీఆర్ఎస్




ఏండ్ల తరబడి పురిటి నొప్పులు భరిస్తూ, ప్రాణాలకు తెగించి మరీ బీఆర్ఎస్ ప్రసవించిన బిడ్డ తెలంగాణ. బిడ్డకు తల్లిని మించిన సంరక్షకులు లేనట్టే, తెలంగాణకు బీఆర్ఎస్‌ను మించిన రక్షకులు లేరన్నది చరిత్ర నిరూపించిన సత్యం. ఎలాగంటే, ఆరు దశాబ్దాల పాటు అన్య పార్టీల పాలనలో అట్టడుగున ఉన్న 'చీకటి వెలుగుల ఆకలి తెలంగాణ' నవ వసంతాల బీఆర్ఎస్ పాలనలో 'వెలుగుల అన్నపూర్ణ'గా భారతాగ్ర రాష్ట్రాల సరసన తలెత్తుకు నిలబడటమే అందుకు నిలువెత్తు నిదర్శనమంటున్నారు ఆర్థికవేత్తలు. బీఆర్ఎస్ పాలనలో వివిధ రంగాల్లో తెలంగాణ 100 శాతం నుంచి 400 శాతం వరకు వృద్ధి సాధించింది. అభివృద్ధి, సంక్షేమాలను రెండు పట్టాలుగా నిర్మించి, వాటిపై 'వందే తెలంగాణ' అని కూత పెట్టిస్తూ ప్రగతి రైలును పరుగులు పెట్టించిన ఏకైక పార్టీ బీఆర్ఎస్. తత్కారణంగా ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందిన రెండో ప్రాంతంగా తెలంగాణను గుర్తించారు ప్రగతి పరిశోధకులు. అందుకు మేమే సాక్షులమంటున్నాయి ఆర్‌బీఐ, నీతిఆయోగ్ నివేదికలు. అలా బీఆర్ఎస్ పాలనలో శుక్లపక్ష చంద్రునిలా దినదినాభివృద్ధి చెందిన తెలంగాణ రెండేం డ్ల పాలనలోనే కృష్ణ పక్ష చంద్రునిలా నానాటికీ దిగజారుతుండటాన్ని చూశాక ఇప్పుడు వెనక్కి తిరిగి ఆత్మవిమర్శ చేసుకుంటున్నారు ప్రజలు. వాళ్ల ఊకదంపుడు ఉపన్యాసాలను, అబద్ధపు హామీలను, కూలీ ఇచ్చి వాళ్లు చేయించుకునే మీడియా ప్రచారాలను నమ్మి, ఆశపోతులకు అధికారమిస్తే అభివృద్ధి సంగతి దేవుడెరుగు.. ఉన్న ప్రభుత్వ ఆస్తులను కార్పొరేట్లకు తెగనమ్మి, లక్షల కోట్ల అప్పులను తమ నెత్తిన పెడుతారని కేంద్రంలో బీజేపీ, తెలంగాణలో కాంగ్రెస్ పాలన ద్వారా తెలిసిందంటున్నారు ప్రజలు. బీఆర్ఎస్‌ను జారవిడుచుకోవడం తల్లిని కోల్పోవడమేనంటూ ఇప్పుడు వాపోతున్నది తెలంగాణ.

అతి స్వల్పకాలంలో ఇంతటి అభివృద్ధిని ఎలా సాధించగలిగారు కేసీఆర్? దేశవ్యాప్తంగా తలెత్తిన ఈ ప్రశ్నకు రాజకీయ పరిశీలకులు చెప్తున్న జవాబిది. నాయకుడికి కేవలం ప్రజల పట్ల ప్రేమ ఉంటే చాలదు. వాళ్ల సమస్యల పరిష్కారం కోసం, రాష్ట్ర ప్రగతి కోసం ఏం చేయాలో స్పష్టమైన జ్ఞానం కూడా కావాలి. నిరంతర పరిశీలన, అధ్యయనాల వల్లనే నాయకుడికి జ్ఞానపుష్టి కలుగుతుంది. కానీ, నేడు రాబోయే ఎన్నికల గురించి ఆలోచించే రాజకీయ వ్యాపారులే తప్ప, భావితరాల భవితవ్యం కోసం అధ్యయనం చేసే రాజనీతిజ్ఞులే కరువయ్యారు. 'వేలాది మందిలో ఎవడో ఒకడు జ్ఞానసిద్ధికి యత్నిస్తాడు. అట్టి జ్ఞానార్థుల్లోనూ ఎవడో ఒకడు సత్యాన్ని యథాతథంగా గ్రహించగలుగుతాడు' అంటున్నది భవద్గీత (గీత 7-3). అరుదైన అలాంటి జ్ఞానశ్రేష్ఠుల్లో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అగ్రగణ్యులు. వివిధ దేశాల పరిశీలన, నిరంతర అధ్యయనాల వల్లనే తెలంగాణల ప్రగతికి సుస్థిర పునాదులను నిర్మించి చరితార్థులయ్యారు కేసీఆర్. 'నీళ్లు ఎక్కడో, అభివృద్ధి అక్కడ!' అన్న చారిత్రక అనుభవాన్నిబీ వ్యవసాయం, పారిశ్రామిక రంగాలు ప్రగతి రథానికి రెండు చక్రాలన్న చారిత్రక సత్యాన్ని గ్రహించిన కేసీఆర్ తొలుత ఆ దిశగానే తమ కృషిని ప్రారంభించారు.

మిషన్ కాకతీయ పేరిట కాకతీయుల కాలం నాటి చెరువుల పునరుద్ధరణ, కాళేశ్వరం పేరిట ప్రపంచైక భారీ ఎత్తిపోతల పథకం ద్వారా 100 శాతానికి పైగా సాగు, తాగునీటిని విస్తరింపజేసి వ్యవసాయాభివృద్ధికిబీ ప్రభుత్వ పాఠశాలల ఆధునికీకరణ, వేలాది గురుకులాలు, ఎడ్యుకేషన్ హబ్‌ల ద్వారా విద్యాభివృద్ధికిబీ ప్రభుత్వ ఆసుపత్రుల ఆధునికీకరణ, జిల్లాకో మెడికల్ కళాశాల ద్వారా వైద్యాభివృద్ధికిబీ విస్తృత మౌలిక వసతుల కల్పన, 'టీ పాస్-ఐపాస్' విధానం ద్వారా పారిశ్రామికాభివృద్ధికిబీ ఐటీ హబ్‌ల ద్వారా సాంకేతిక విద్యాభివృద్ధికి దృఢమైన పునాది నిర్మించారు తెలంగాణ పిత కేసీఆర్. గొలుసుకట్టు చెరువుల ద్వారా వాన నీటిని వృథా పోకుండా, ఎత్తు నుంచి పల్లపు ప్రాంతాలకు సాగు, తాగునీటినందించి చరితార్థులయ్యారు కాకతీయులు. అలాగే నదీజలాలను వృథాగా పోనివ్వకుండా గొలుసుకట్టు రిజర్వాయర్ల ద్వారా పల్లపు ప్రాంతం నుంచి 1,600 అడుగుల ఎత్తున గల గ్రామాల దాకా 1,530 కిలోమీటర్ల దూరం వరకు గోదావరి జలాలను ప్రవహింపజేసి అభినవ భగీరథునిగా చరితార్థులయ్యారు కేసీఆర్. ఇంతటి బృహత్తర ప్రాజెక్టును నిర్మించడం మాట అటుంచి.. తెలంగాణ కాంగ్రెస్, బీజేపీ నేతల్లో ఏ ఒక్కరూ కనీసం దాన్ని ఊహించలేరని చెప్తున్నారు తెలంగాణ ప్రజలు.

ఇలా తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి దృఢమైన పునాదిని రూపొందించడమే గాక, అపూర్వ ఆధ్యాత్మిక శిల్పకళా క్షేత్రం యాదగిరిగుట్ట, ఎడ్యుకేషన్ హబ్, ఐటీ హబ్, సుందర, కళాత్మక సచివాలయం, అద్భుతమైన అంబేద్కర్ విగ్రహాలను తెలంగాణ తల్లికి చిరస్మరణీయ ఆభరణాలుగా సమర్పించారు కేసీఆర్. అంతేకాదు, బీజేపీ పాలనలో పుల్వామా, పహల్గాం వంటి ఉగ్రవాద విధ్వంసాలు, పలు మత ఘర్షణలతో మన దేశం కల్లోల భారతం కాగా, బీఆర్ఎస్ పాలనలో ఒక్క ఉగ్ర విధ్వంసం గాని, మత ఘర్షణకు గాని తావులేని ప్రశాంత రాష్ట్రంగా విరాజిల్లింది తెలంగాణ. బీజేపీ హయాంలో ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరంగా రాజధాని ఢిల్లీ తలవంచుకుంటే, బీఆర్ఎస్ హయాంలో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ 'క్లీన్ అండ్ గ్రీన్ సిటీ'గా తలెత్తుకు నిలిచింది. దటీజ్ బీఆర్ఎస్. దటీజ్ కేసీఆర్. ఈ నేపథ్యంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేని కాంగ్రెస్.. 'రాష్ట్రాన్ని బీఆర్ఎస్ అప్పుల కుప్పగా మార్చి వెళ్లింది' అంటూ అనుకూల మీడియా ద్వారా హోరెత్తిస్తున్నది. అది పచ్చి అబద్ధమని పార్లమెంట్ స్పష్టం చేసింది. 2014 నుంచి 2024 మార్చి వరకు తెలంగాణ అప్పులెన్ని? పెరిగిన ఆస్తులెన్ని? అంటూ ఎంపీ రఘునందన్‌రావు అడిగిన ప్రశ్నకు పార్లమెంట్ ఈ విధంగా జవాబిచ్చింది. 'తెలంగాణ అప్పులు మొత్తం రూ.3.50 లక్షల కోట్లు. అందులో కొత్తగా రేవంత్ సర్కార్ చేసిన అప్పు రూ.40 వేల కోట్లు పోను, కేసీఆర్ సర్కార్ చేసిన అప్పు రూ.3.10 లక్షల కోట్లు మాత్రమే. బీఆర్ఎస్ హయాంలో పెరిగిన ఆస్తులు 4.15 లక్షల కోట్లు' అని. అయితే, రెండేండ్లలో రూ.2 లక్షల కోట్ల అప్పులు చేసిన కాంగ్రెస్ పార్టీ పదేండ్లలో రూ.3.10 లక్షల కోట్లు మాత్రమే అప్పు చేసిన బీఆర్ఎస్ వైపు వేలెత్తిచూపడం విడ్డూరమంటున్నారు తెలంగాణ ప్రజలు. అంతేకాదు, పున్నమి చంద్రునిలో మచ్చల్ని లెక్కించి, వెక్కిరించాలన్న వక్రబుద్ధితో కాళేశ్వరంపై కమిషన్లు వేసి, విచారణలు చేసి వాటికి సాక్ష్యాలను సృష్టించే పనిలో బిజీ బిజీగా ఉన్నారు కాంగ్రెస్, బీజేపీ నేతలు. కేసీఆర్ మీదే కాదు, తమకు రాజకీయ లబ్ధి కలుగుతుందనుకుంటే కాకతీయులు, కాటన్ దొరల మీద కూడా విచారణ కమిషన్లు వేసేందుకు వెనుకాడని పార్టీలు కాంగ్రెస్, బీజేపీ. ఇలాంటి రాజకీయ కాలుష్య సమయంలో మంచేదో, చెడేదో సహేతుకంగా వివరిస్తూ, ప్రగతి మార్గాన పయనించేలా ప్రజలను చైతన్యపరచాల్సిన మేధావులు, మీడియా పెద్దలు ఏటివెంట కొట్టుకెళ్లే నిర్జీవపు కొయ్య మొద్దుల్లా అధికార ప్రవాహం వెంట కొట్టుకుపోతున్నారు. కాబట్టి, తెలంగాణ ప్రజలారా, సామాజిక శ్రేయోభిలాషులారా దయచేసి ఆలోచించండి. 'అంతరాత్మ సహాయంతో ప్రజలు తమకు తామే ఉద్ధరించుకోవాలి' అన్న భగవద్గీత (గీత 6-5) ప్రబోధాన్ని పాటించండి. మనకేదీ శ్రేయస్కరమో దాన్ని స్వయంగా ఎంచుకోవాలన్నది దీని భావం. ఆయా పార్టీల పాలనా ఫలితాలను బేరీజు వేసుకొని, మనకు ఏ పార్టీ పాలన శ్రేయస్కరమో దాన్ని ఎన్నుకుందాం.

# పెరుగులో బెల్లం కలిపి తింటే ఇన్ని లాభాలు ఉన్నాయా..? తెలిస్తే వెంటనే తినడం ప్రారంభిస్తారు..!



పెరుగును మనం రోజువారి ఆహారంలో భాగంగా తింటూనే ఉంటాం. భోజనం చివర్లో పెరుగును తినకపోతే చాలా మందికి భోజనం చేసిన సంతృప్తి ఉండదు. అలాగే బెల్లాన్ని కూడా మనం వాడుతూనే ఉంటాం. దీన్ని తీపి పదార్థాల తయారీలో ఎక్కువగా ఉపయోగిస్తారు. అయితే పెరుగులో బెల్లం కలిపి తింటే అనేక లాభాలు ఉంటాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. ఈ మిశ్రమం అత్యంత ఎక్కువ పోషక విలువలను కలిగి ఉంటుందని అంటున్నారు. కనుక దీన్ని తింటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని సూచిస్తున్నారు. పెరుగులో బెల్లం కలిపి తింటే ప్రీ బయోటిక్ ఆహారంగా పనిచేస్తుంది. ఇది జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియాను వృద్ధి చేస్తుంది. దీని వల్ల జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణ సమస్యలు రాకుండా అడ్డుకోవచ్చు. మలబద్దకం ఉన్నవారు రోజూ ఈ మిశ్రమాన్ని తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది.

### జీర్ణ సమస్యలకు..

పెరుగులో బెల్లం కలిపి తినడం వల్ల అనేక జీర్ణ సమస్యలను తగ్గించుకోవచ్చు. ముఖ్యంగా పొట్టలో ఉండే అసౌకర్యం తొలగిపోతుంది. జీర్ణక్రియ మెరుగు పడుతుంది. ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. కడుపు ఉబ్బరం తగ్గుతుంది. బెల్లంలో ఉండే సహజసిద్ధమైన చక్కెరలు మన శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి. దీని వల్ల శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. నీరసం, అలసట ఉండవు. ఉత్సాహంగా పనిచేస్తారు. యాక్టివ్‌గా ఉంటారు. చురుకుదనం వస్తుంది. బద్దకం పోతుంది. పెరుగులో ఉండే ప్రోటీన్లు, కొవ్వులు షుగర్ లెవల్స్‌ను నియంత్రిస్తాయి. దీని వల్ల డయాబెటిస్ అదుపులో ఉంటుంది. కనుక డయాబెటిస్ ఉన్నవారు కూడా ఈ మిశ్రమాన్ని తినవచ్చు.

### ఎముకల ఆరోగ్యానికి..

ఈ మిశ్రమంలో ఐరన్ అధికంగా ఉంటుంది. ఇది రక్తం వృద్ధి చెందేలా చేస్తుంది. రక్తహీనతను తగ్గిస్తుంది. ఈ మిశ్రమంలో ఉండే మెగ్నిషియం, పొటాషియం, ఫాస్ఫరస్ వంటి పోషకాలు ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ మిశ్రమాన్ని తినడం వల్ల క్యాల్షియం కూడా అధిక మొత్తంలో లభిస్తుంది. ఇది ఎముకలను దృఢంగా మార్చి ఆరోగ్యంగా ఉంచుతుంది. అనేక రకాల బి విటమిన్లు సైతం ఈ మిశ్రమం ద్వారా మనకు లభిస్తాయి. పెరుగు శరీరానికి చల్లదనం అందిస్తుంది. కనుక ఈ మిశ్రమాన్ని తింటే శరీరంలో ఉండే వేడి పోతుంది. డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు. కొందరికి సీజన్లతో సంబంధం లేకుండా శరీరంలో వేడి ఎల్లప్పుడూ ఉంటుంది. అలాంటి వారు ఈ మిశ్రమాన్ని తింటుంటే ఫలితం ఉంటుంది.

### లివర్ ఆరోగ్యానికి..

పెరుగులో బెల్లం కలిపి తినడం వల్ల లివర్, రక్తం శుద్ధి అవుతాయి. ఆయా భాగాల్లో ఉండే వ్యర్థాలు బయటకు వెళ్లిపోతాయి. దీంతో శరీరం అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. ఈ మిశ్రమం వల్ల జీర్ణ వ్యవస్థ సైతం శుభ్రంగా మారి ఆరోగ్యంగా ఉంటుంది. పెరుగులో బెల్లం కలిపి తింటే శరీర రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దీని వల్ల శరీరం ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. రోగాలను తగ్గిస్తుంది. ముఖ్యంగా సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. దగ్గు, జలుబు వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇక ఈ మిశ్రమం ఆరోగ్యకరమే అయినప్పటికీ కొన్ని రకాల అనారోగ్య సమస్యలు ఉన్నవారు మాత్రం దీన్ని తినకూడదు. అధిక బరువు తగ్గాలని చూస్తున్నవారు, విరేచనాలు అవుతున్నవారు, అలర్జీలు ఉన్నవారు ఈ మిశ్రమాన్ని తినకపోవడమే మంచిది. ఇలా జాగ్రత్తలను పాటిస్తూ పెరుగు, బెల్లం మిశ్రమాన్ని తింటుంటే అనేక లాభాలను పొందవచ్చు.

## ఆన్‌లైన్ షాపింగ్ చేస్తున్నారా..? ఆర్డర్ పెట్టండి.. కానీ, డెలివరీకిగ్యారంటీ లేదు!




ఆన్ లైన్ షాపింగ్..ప్రధాన షాపింగ్ ప్లాట్‌ఫారమ్‌లు, అమెజాన్, షీన్, టెము తమ కస్టమర్లకు కీలక సూచన చేసింది. ఈ కామర్స్ ప్రకారం.. మేము ఆర్డర్ తీసుకుంటాము, కానీ డెలివరీకి ఎటువంటి హామీ లేదు! అని స్పష్టంగా చెప్పాయి. ఈ రోజుల్లో డెలివరీలో ఆలస్యం జరగవచ్చు. మీరు ఇటీవల ఆర్డర్ చేసి ఉంటే, అది సమయానికి వస్తుందనే మీ అంచనాలను తగ్గించుకోవాలని చెప్పింది. మీరు మిడిల్ ఈస్ట్‌లో నివసిస్తున్నారా..? లేదంటే, అక్కడి నుండి కొన్ని వస్తువులను ఆర్డర్ చేయాలని ఆలోచిస్తున్నట్టయితే.. ఇది మీకో పెద్ద షాకింగ్ న్యూస్ అవుతుంది. ఎందుకంటే ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ మధ్య యుద్ధం ప్రపంచంలోనే అత్యంత సురక్షితమైనవిగా చెప్పబడే షిప్పింగ్ మార్గాలను కదిలించింది. ఇప్పుడు ఇది మీ ఆన్‌లైన్ షాపింగ్‌పై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతోంది. అమెరికా, చైనా ప్రధాన షాపింగ్ ప్లాట్‌ఫారమ్‌లు, అమెజాన్, షీన్, టెము తమ కస్టమర్లకు కీలక సూచన చేసింది. ఈ కామర్స్ ప్రకారం.. మేము ఆర్డర్ తీసుకుంటాము, కానీ డెలివరీకి ఎటువంటి హామీ లేదు! అని స్పష్టంగా చెప్పాయి. ఈ రోజుల్లో డెలివరీలో ఆలస్యం జరగవచ్చు. మీరు ఇటీవల ఆర్డర్ చేసి ఉంటే, అది సమయానికి వస్తుందనే మీ అంచనాలను తగ్గించుకోవాలని చెప్పింది. కంపెనీలు ఈ నిర్ణయం ఎందుకు తీసుకున్నాయి?: ఈ ప్రాంతంలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు, భద్రతా పరిస్థితి నేరుగా కార్గో రవాణాను ప్రభావితం చేస్తున్నాయని కంపెనీలు చెబుతున్నాయి. ఓడలు, వాయు కార్గో మార్గాలను మారుస్తున్నారు. అనేక ప్రదేశాలలో తనిఖీలను కఠినతరం చేశారు. ఈ కారణంగానే పార్శిళ్లను ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి డెలివరీ చేయడానికి ఎక్కువ సమయం పడుతోంది. ఏయే అంశాలు ఎక్కువగా ప్రభావితమవుతాయి?: ప్రస్తుతం ఎలక్ట్రానిక్ వస్తువులు, మొబైల్ ఉపకరణాలు, దుస్తులు, సౌందర్య ఉత్పత్తులు, చిన్న గృహోపకరణాల డెలివరీలు ముఖ్యంగా ప్రభావితమవుతున్నాయి. గతంలో 7 నుండి 10 రోజులు పట్టే పార్శిళ్లు ఇప్పుడు 15 నుండి 20 రోజులు లేదా అంతకంటే ఎక్కువ సమయం పట్టవచ్చు. కొంతమంది కస్టమర్లు తమ ఆర్డర్ ట్రాకింగ్‌లో తమ వస్తువులు చాలా రోజులు ఒకే చోట నిలిచిపోయాయని చూపిస్తున్నట్టుగా చెబుతున్నారు. మీ పార్శిళ్లు ఎందుకు ఇరుక్కుపోతున్నాయి?: భద్రతా కారణాల దృష్ట్యా ఇరాన్, పొరుగు దేశాలు తమ వైమానిక ప్రాంతాన్ని తాత్కాలికంగా మూసివేసాయి. దీని వలన కార్గో విమానాలు ఎక్కువ దూరం ప్రయాణించాల్సి వచ్చింది. ఇంతలో, ఎర్ర సముద్రం, హార్ముజ్ జలసంధిలో నౌకలపై దాడులు పెరుగుతాయనే భయాలు కార్గో నౌకలను దారి మళ్లించవలసి వచ్చింది. ఇంకా, పెరుగుతున్న సరకు రవాణా ఖర్చులు, బీమా ధరలు వస్తువుల ధరను మరింత పెంచుతాయని భావిస్తున్నారు. చేతులు ఎత్తేసిన వ్యాపారులు: అమెజాన్, షీన్ వంటి ప్లాట్‌ఫామ్‌ల ద్వారా మధ్యప్రాచ్యంలో తమ వస్తువులను విక్రయించే చాలా మంది ప్రధాన చైనీస్ వ్యాపారులు ప్రస్తుతం కొత్త స్టాక్‌ను పంపడానికి నిరాకరించారు. ఈ సంవత్సరం మధ్యప్రాచ్య మార్కెట్ నాశనమైందని వారు అంటున్నారు. షిప్పింగ్ ఖర్చులు, సమయం రెండూ రెట్టింపు అవుతాయని భావిస్తున్నారు. రంజాన్ షాపింగ్ పై ప్రభావం: మధ్యప్రాచ్యం ప్రస్తుతం పవిత్ర రంజాన్ మాసాన్ని ఆస్వాదిస్తోంది. ఈద్ త్వరలో రాబోతోంది. ఇది అక్కడ అతిపెద్ద షాపింగ్ సీజన్. అందువల్ల, డెలివరీ ఆలస్యం వినియోగదారులకు పెద్ద తలనొప్పిగా మారింది. పరిస్థితి త్వరలో మెరుగుపడకపోతే వస్తువులు ఆలస్యం కావడమే కాకుండా, ధరలు కూడా ఆకాశాన్ని అంటుతాయని నిపుణులు భావిస్తున్నారు. అందువల్ల ప్రజలు తమ ఆర్డర్ చేసిన బహుమతులు, దుస్తులు సమయానికి వస్తాయో లేదో అని ఆందోళన చెందుతున్నారు.

## ఈ ఒక్క కార్డు ఉంటే అకౌంట్లోకి రూ.20 లక్షలు.. ప్రతీఒక్కరూ పొందొచ్చు.. అంతా ఉచితమే..



బ్యాంక్ అకౌంట్ ఉన్న ప్రతీఒక్కరికీ ఖచ్చితంగా ఏటీఎం కార్డ్ అనేది ఉంటుంది. కస్టమర్లు వద్దనుకుంటే ఏటీఎం కార్డును తిరస్కరించవచ్చు. కానీ ప్రస్తుతం బ్యాంకులు అకౌంట్ ఓపెన్ చేయగానే ఏటీఎం కార్డును ఆటోమేటిక్‌గా ఇచ్చేస్తున్నాయి. ఇక ఇటీవల ఏటీఎం కార్డులపై కూడా బ్యాంకులు అనేక ఆఫర్లు కస్టమర్లకు కల్పిస్తున్నాయి. ఏటీఎం కార్డులపై ఇటీవల బ్యాంకులు ఆన్‌లైన్ షాపింగ్‌పై డిస్కౌంట్లతో పాటు బుక్ మై షో వెబ్‌సైట్‌లో ఫ్రీ టికెట్లు, ఆన్ లైన్ ట్రాన్సాక్షన్లపై క్యాష్ బ్యాక్స్ వంటి బెనిఫిట్స్ అందిస్తున్నాయి. అయితే డెబిట్ కార్డు తీసుకున్నవారికి ఉచిత బీమా సౌకర్యాన్ని కూడా బ్యాంకులు కల్పిస్తున్నాయి. అంటే మీరు ఎలాంటి ప్రీమియం చెల్లించకుండానే రూ.2 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు బీమా సదుపాయం పొందవచ్చు. ఈ మేరకు కస్టమర్లకు డెబిట్ కార్డుపై ప్రమాద బీమా సౌకర్యం అందుబాటులోకి తెచ్చాయి.

డెబిట్ కార్డులపై ఉచిత బీమా

దేశంలోని ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డెబిట్ కార్డు తీసుకున్న కస్టమర్లకు ఉచిత ప్రమాద బీమా అందిస్తోంది. కార్డును బట్టి రూ.2 నుంచి రూ.20 లక్షల వరకు పరిమితి ఉంటుంది. బయట ప్రమాద బీమా తీసుకోవాలంటే ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. కానీ ఎస్‌బీఐ ఎలాంటి ప్రీమియం తీసుకోకుండానే డెబిట్ కార్డు వినియోగదారులకు ఉచిత ప్రమాద బీమా అందిస్తోంది. ప్రమాదంలో చనిపోతే కుటుంబసభ్యులకు ఈ సొమ్ము అందుతోంది.

ఈ డెబిట్ కార్డులు ఉన్నవారికి..

రోడ్డు, ఇతర ప్రమాదాల్లో మరణిస్తే ఎస్‌బీఐ గోల్డ్ మాస్టర్ లేదా వీసా కార్డు, ప్రైడ్ బిజినెస్ డెబిట్ కార్డులు ఉన్నవారికి రూ.2 లక్షల ప్రమాద బీమా కలి?ప్పిస్తోంది. ఇక ఎస్‌బీఐ ప్లాటినమ్, ఎస్‌బీఐ ప్రీమియం బిజినెస్ బెడిట్ కార్డులు ఉన్నవారికి రూ.5 లక్షల బీమా ఉంటుంది. ఇక ఎస్‌బీఐ వీసా సిగ్నేచర్ డెబిట్ కార్డు ఉన్నవారికి రూ.10 లక్షల బీమా సదుపాయం ఉంది. ఇక విమాన ప్రమాదాలకు సంబంధించి ఎస్‌బైౖగోల్డ్, ప్రైడ్ బిజినెస్ కార్డ్ ఉన్నవారికి రూ.4 లక్షలు, ఎస్‌బీఐ ప్లాటినమ్, ఎస్‌బీఐ ప్రీమియం బిజినెస్ ఉన్నవారికి రూ.10 లక్షలు అందిస్తోంది. ఇక ఎస్‌బీఐ వీసా సిగ్నేచర్ కార్డు ఉన్నవారికి రూ.20 లక్షల బీమా వర్తిస్తుంది.

అర్హతలు ఇవే..

ప్రమాదం జరిగిన 90 రోజుల ముందే ఏటీఎం కార్డును ఉపయోగించి ఉండాలి

కార్డు వాడకపోతే బీమా సౌకర్యం వర్తించదు


స్వైపింగ్ మెషిన్, ఆన్ లైన్ వెబ్ సైట్లలో కార్డు ఉపయోగించి ట్రాన్సాక్షన్లు చేసినా వర్తిస్తుంది

బ్యాంక్ మిత్రలు, బిజినెస్ కరస్పాండెంట్ల ద్వారా లావాదేవీలు చేసినా చెల్లుబాటు అవుతుంది

క్లెయిమ్ ఎలా చేసుకోవాలంటే..?

ప్రమాదంలో ప్రమాదవశాత్తూ మరణించిన తర్వాత కుటుంబసభ్యులు బ్యాంక్‌ను సంప్రదించాలి. అనంతరం క్లెయిమ్ కోసం దరఖాస్తు ఫారం పెట్టుకోవాలి. ప్రమాదంకు సంబంధించి పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ కాపీని అందించాలి. కేవలం ప్రమాదంలో మరణిస్తేనే బీమా సొమ్ము అందుతుంది. సహజ, అనారోగ్య కారణాలతో మరణిస్తే బీమా అందదు.

## ఇరాన్-ఇజ్రాయెల్ వార్ ఎఫెక్ట్.. భగ్గుమంటున్న డ్రై ఫ్రూట్స్ ధరలు..




మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న యుద్ధం భారత్‌పై తీవ్ర ప్రభావం చూపబోతుందా..? అంటే అవుననే సంకేతాలు వస్తున్నాయి. ఇరాన్‌తో ఇజ్రాయెల్, అమెరికా సాగిస్తున్న వార్‌ఎఫెక్ట్ మన దేశంపై కూడా ఎక్కువగానే పడే సూచనలు కనిపిస్తున్నాయి. చమురు ఒక్కటే కాదు.. ఇతర నిత్యావసరాలు సైతం కూడా ఖరీదయ్యే అవకాశం ఉంది. భారీగానే ఐటీ రాజధాని బెంగళూరులో డ్రై ఫ్రూట్స్ సరఫరాలో సమస్య ఏర్పడే అవకాశం ఉంది. దీని ఫలితంగా ధరలు పెరిగే అవకాశం ఉంది. ఎందుకంటే నగరానికి వచ్చే డ్రై ఫ్రూట్స్, ముఖ్యంగా అంజూర, పిస్తాపప్పులు ఖర్జూరాలు ఇరాన్ నుండి దిగుమతి అవుతాయి. పవిత్ర రంజాన్ మాసంలో ఖర్జూరాలకు అధిక డిమాండ్ ఉంటుందని, ప్రస్తుతం వాటి స్టాక్ ఉందని వ్యాపారులు తెలిపారు. మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న వివాదం (ఇజ్రాయెల్-ఇరాన్ వివాదం) బెంగళూరుపై తీవ్రమైన ప్రభావం చూపుతోంది. అక్కడ ధరలు భారీగా పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. ముఖ్యంగా డ్రై ఫ్రూట్స్ ధర పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. సరఫరా సమస్య కూడా ఉండవచ్చని స్థానిక వ్యాపారులు చెప్పారు. నగరానికి దిగుమతి చేసుకునే డ్రై ఫ్రూట్స్ పెద్ద మొత్తంలో ఇరాన్ నుండి వస్తాయి. అంజూర పండ్లతో పాటు, మమ్రా బాదం, పిస్తాపప్పులు, పైన్ గింజలు, మజాఫతి ఖర్జూరాలకు ముఖ్యంగా అధిక డిమాండ్ ఉంది.

## పురుషులు, మహిళలు.. ఎవరి దగ్గర ఎంత బంగారం ఉంచుకోవచ్చు.. కొత్త ఐటీ రూల్స్ ఇవే..




మీ ఇంట్లో బంగారం ఎంతవరకు ఉంచుకోవచ్చు. మహిళల దగ్గర ఎంత ఉండొచ్చు. పురుషుల వద్ద ఎంతవరకు ఉండొచ్చు. పెళ్లి కాని మహిళల వద్ద ఎంత ఉంచుకోవచ్చు. పెళ్లైన మహిళ వద్ద ఎంతవరకు దాచుకోవచ్చు.. ఇలా ఐటీ శాఖ రూల్స్, నిబంధనలు చాలా ఉన్నాయి.

ఇండియాలో బంగారాన్ని ఒక అలంకార వస్తువుగానే కాకుండా ఆస్తిగా పరిగణిస్తారు. భారతీయులకు బంగారం అంటేనే ఓ సెంటిమెంట్. ఇక మహిళలకైతే ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ప్రతిఒక్కరూ తమ ఇంట్లో బంగారాన్ని భద్రపర్చుకుంటూ ఉంటారు. కొంతమంది దగ్గర ఎక్కువగా ఉంటే.. మరికొంతమంది వద్ద తక్కువగా ఉంటుంది.

1 / 5

అయితే ఇంట్లో ఎంతవరకు బంగారం ఉంచుకోవచ్చు.. ఒక వ్యక్తి ఎంత బంగారం తన వద్ద దాచుకోవచ్చు అనే దానిపై చాలామందికి అనుమానాలు ఉంటాయి. అయితే బంగారం ఎంతైనా కలిగి ఉండొచ్చు. కానీ ఇన్‌కమ్ ట్యాక్స్ రూల్స్ ప్రకారం.. కొన్ని పరిమితులు ఉన్నాయి. ఈ పరిమితులకు మించి బంగారం దాచుకున్నప్పుడు ఐటీ రైడ్స్ సమయంలో సరైన ఆధారాలు చూపించాలి.

2 / 5

1994 కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు ప్రకారం పెళ్లైన మహిళలు 50 తులాల వరకు బంగారం తమ వద్ద ఉంచుకోవచ్చు. ఇక పెళ్లి కాని మహిళ 250 గ్రాముల వరకు ఉంచుకోవచ్చు. పురుషుల వద్ద 100 గ్రాముల వరకు ఉంచుకోవచ్చు. ఇంట్లో పేరెంట్స్, పెళ్లి కాని కుమార్తె ఉంటే 850 గ్రాముల వరకు భద్రపర్చుకోవచ్చు. ఈ పరిమితి వరకు ఉన్న బంగారాన్ని సీజ్ చేసే అధికారం ఐటీ శాఖకు లేదు.

3 / 5

ఇక వారసత్వంగా వచ్చే బంగారంపై ఎలాంటి పరిమితులు ఉండవు. కానీ ఐటీ దాడుల సమయంలో వీటికి తగిన ఆధారాలు చూపించాల్సి ఉంటుంది. ఈ పరిమితులకు మించి మీ ఇంట్లో బంగారం ఉంటే తగిన ఆధారాలు లేదా బిల్లులు చూపించాల్సి ఉంటుంది. ఇక కుటుంబసభ్యులకు సంబంధం లేని వ్యక్తి బంగారం మీ ఇంట్లో ఉంటే ఐటీ శాఖ సీజ్ చేయవచ్చు.

4 / 5

ఐటీ శాఖ రూల్స్ కేవలం బంగారు ఆభరణాలకు మాత్రమే వర్తిస్తుంది. ఇక డిజిటల్ గోల్డ్ బార్స్, కాయిన్స్, బిస్కెట్ల వంటి వాటికి నిబంధనలు వేర్వేరుగా ఉన్నాయి. అవి కూడా మీ ఆదాయానికి మించి ఉంటే ఆధారాలు చూపించాల్సి ఉంటుంది. లేకపోతే ఐటీ శాఖ చర్యలు తీసుకుంటుంది.

## పీఎఫ్ ఖాతాదారులకు అదిరిపోయే గుడ్ న్యూస్.. త్వరలోనే అకౌంట్లోకి డబ్బులు.. చెక్ చేసుకోండిలా..




పీఎఫ్ ఖాతాదారులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్న రోజు రానే వచ్చింది. ఈపీఎఫ్ వడ్డీ రేట్లపై కేంద్రం స్పష్టత ఇచ్చింది. సోమవారం ఈపీఎఫ్‌వో ట్రస్టీల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వడ్డీ రేట్లను నిర్ణయించారు. ఈపీఎఫ్ డిపాజిట్లపై వడ్డీ రేటను యథాతథంగా ఉంచారు. ఈపీఎఫ్‌వో ఖాతాదారులు ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న వడ్డీ రేట్లపై క్లారిటీ వచ్చేసింది. ఈపీఎఫ్ బ్యాలెన్స్‌పై 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వార్షిక వడ్డీ రేటును నిర్ణయించారు. ఈ మేరకు సోమవారం జరిగిన సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ సమావేశంలో ఈపీఎఫ్‌వో కీలక ప్రకటన చేసింది. ఈ ఆర్థిక సంవత్సరానికి పీఎఫ్ డిపాజిట్లపై వడ్డీ రేటును 8.25 శాతంగా కొనసాగించాలని నిర్ణయించింది. ప్రస్తుతం ఉన్న వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగించాలని నిర్ణయించారు. దీంతో గత మూడేళ్లుగా వడ్డీ రేట్లలో ఎలాంటి మార్పులు చోటుచేసుకోలేదు. ఈపీఎఫ్‌వో తన నిర్ణయాన్ని ఆర్థికశాఖకు పంపనుంది. ఆర్థికశాఖ నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చాక వడ్డీని ఖాతాదారుల అకౌంట్లలో జమ చేశారు.

### త్వరలోనే జమ

కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిన తర్వాత వడ్డీ సొమ్ము పీఎఫ్ అకౌంట్లలో జమ అవుతుంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 7 కోట్లకుపైగా మంది చందాదారులు ఉన్నారు. వీరందరికీ కేంద్రం నుంచి డబ్బులు జమ కానున్నాయి. మీ అకౌంట్లో ఈ వడ్డీ సొమ్ము జమ అయ్యాయా.. లేదా అనేది సులభంగా తెలుసుకోవచ్చు. ఇందుకోసం 4 మార్గాలు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయి. ఆన్ లైన్ పోర్టల్, ఎస్ఎంఎస్, మిస్డ్ కాల్, ఉమాంగ్ యాప్ ద్వారా పీఎఫ్ బ్యాలెన్స్ చెక్ చేసుకోవచ్చు. ఈ బ్యాలెన్స్ చెక్ చేసుకోవడం ద్వారా మీకు వడ్డీ జమ అయిందా.. లేదా అనేది తెలిసిపోతుంది.

### మిస్డ్ కాల్ ద్వారా..

పీఎఫ్ అకౌంట్‌తో లింక్ అయిన మొబైల్ నెంబర్ నుంచి టెక్స్ట్ రూపంలో మెస్సేజ్ పంపాల్సి ఉంటుంది. "జూఖీూనా మీ ఖాబీ నెంబర్ ఫార్మట్‌లో 7738299899కు ఎస్ఎమ్మెస్ పంపాలి. మీ బ్యాలెన్స్ ఎంత అనేది ఎస్సెమ్మెస్ రూపంలో వస్తుంది. ఇక 9966044425 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇచ్చి కూడా తెలుసుకోవచ్చు.

### ఉమాంగ్ యాప్ ద్వారా..

ఉమాంగ్ యాప్‌ను డౌన్ లోడ్ చేసుకోండి

మీ రిజిస్టర్డ్ మొబైల్ నెంబర్‌తో లాగిన్ అవ్వాలి

ఈపీఎఫ్‌వో సేవలను ఎంచుకుని పాస్ బుక్ ఆప్షన్‌పై క్లిక్ చేయాలి

మీ యూఏఎన్ నెంబర్ ఎంటర్ చేయాలి

రిజిస్టర్డ్ మొబైల్ నెంబర్‌కు వచ్చే ఓటీపీ ఎంటర్ చేయాలి

మీ కంపెనీ రిజిస్ట్రేషన్ ఐడీని ఎంచుకోవాలి

పాస్ బుక్‌ని డౌన్ లోడ్ చేసుకోవాలి

ఈపీఎఫ్‌వో పోర్టల్ ద్వారా..

జూఖీూ అధికారిక వెబ్‌సైట్ వజూటఅఅ‌సఖు.స్త్రశీఙ.అఅను సందర్శించండి

"సేవలు" అనే విభాగంలోకి వెళ్లి ఎంప్లాయిస్ ఆప్షన్ ఎంచుకోండి

పాస్‌బుక్ ఆప్షన్ ఎంచుకుంటే కొత్త లాగిన్ పేజీ తెరవబడుతుంది

మీ ఖాబీ నెంబర్, పాస్‌వర్డ్, క్యాప్చా కోడ్‌ను నమోదు చేయాలి

పాస్ బుక్‌లో మీ బ్యాలెన్స్ చెక్ చేసుకోండి

## ఈ ఒక్క ఆప్షన్ ఎంచుకుంటే ఖచ్చితంగా సీటు కన్ఫార్మ్.. ఆన్‌లైన్‌లో ట్రైన్ టికెట్ బుక్ చేసుకునేవారికి తెలియని సీక్రెట్..



ఆన్‌లైన్‌లో టికెట్ బుకింగ్ చేసుకునే ప్రయాణికులకు రైల్వేశాఖ మంచి అవకాశం కల్పిస్తోంది. అదే వికల్ప్ ఆప్షన్. ఇది ఎంచుకంటే మీకు సీటు లభించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అంతేకాకుండా మీరు ఒకవేళ ప్రయాణం చేయకపోతే రీఫండ్ కూడా పొందవచ్చు. ఈ ఫీచర్ గురించి వివరాలు.. రైళ్లల్లో తరచూ లక్షలాది మంది ప్రయాణిస్తూ ఉంటారు. దేశ నలుమూలలకు రైల్ కనెక్టివిటీ అందుబాటులో ఉండగా.. రైళ్లల్లో రద్దీ విపరీతంగా ఉంటుంది. ఇక పండుగ సమయాలు, ఆక్యుపెన్సీ ఎక్కువగా ఉండే రూట్లలో రద్దీ మరింత ఎక్కువగా ఉంటుంది. దీంతో నెల రోజుల ముందుగానే టికెట్లు బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇక అత్యవసర ప్రయాణం చేయాలంటే తత్కాల్ టికెట్లు ఆన్‌లైన్‌లో ముందు రోజే రిజర్వేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. టికెట్ కన్ఫామ్ అవ్వకపోతే వెయిటింగ్ లిస్ట్ లేదా ఆర్ఏసీ జాబితాలో పడిపోతుంది. రైలు బయలుదేరే కొన్ని గంటల ముందు విడుదల చేసే ఛార్ట్ ప్రిపేర్ అయ్యేలోపు కూడా మీ పీఎన్ఆర్ స్టేటస్ వెయిటింగ్ లిస్ట్ అని చూపిస్తే మీరు ప్రత్యామ్నయ ఏర్పాట్లను చేసుకోవాల్సి ఉంటుంది. అదే ఆర్ఏసీ కోటాలో బెర్త్ కేటాయిస్తే వేరేవారితో బెర్త్ షేర్ చేసుకోవాల్సి ఉంటుంది.

### వికల్ప్ ఆప్షన్

అయితే ప్రయాణికుల కోసం వికల్ప్ అనే స్కీమ్‌ను రైల్వేశాఖ తీసుకొచ్చింది. దీని ద్వారా టికెట్ కన్ఫామ్ అయ్యే అవకాశాలు ఉంటాయి. మీరు ప్రయాణించే రైల్లో కాకపోయినా అదే రూట్లోని వేరే ట్రైన్‌లో అయినా సీటు పొందే అవకాశం ఉంటుంది. దీని కోసం మీరు ఆన్‌లైన్‌లో ట్రైన్ టికెట్ బుక్ చేసుకునే సమయంలో వికల్ప్ అనే ఆప్షన్‌ను ఎంచుకోవాల్సి ఉంటుంది. ఐఆర్‌సీటీసీ పోర్టల్ లేదా యాప్ ద్వారా టికెట్లు బుక్ చేసుకునేవారికి మాత్రమే ఈ ఆప్షన్ కనిపిస్తుంది. మీరు టికెట్ బుకింగ్ సమయంలో దీనికి ఎంచుకోవడం ద్వారా అదే రూట్‌లో ప్రయాణించే వేరే ట్రైన్లలో అయినా సీటు పొందే అవకాశాలు ఉంటాయి. అంతేకాకుండా అదే రూట్‌లో వేరే స్టేషన్ల నుంచి బయల్దేరే ట్రైన్లలో అయినా సీటు లభిస్తుంది.

### తత్కాల్ టికెట్లకు కూడా వికల్ప్

ఇక తత్కాల్ టికెట్లు బుక్ చేసుకునే సమయంలో కూడా వికల్ప్ ఆప్షన్ ఉపయోగపడుతుంది. తత్కాల్ టికెట్లు వెయింట్ లిస్టులో పడిపోయిన సమయంలో వికల్ప్ ఆప్షన్ ఎంచుకోవడం వల్ల టికెట్ కన్ఫార్మ్ అయ్యే ఛాన్స్ ఎక్కువగా ఉంటుంది. వేరే రైల్లో మీరు బెర్త్ కన్ఫార్మ్ అయితే ప్రస్తుత రైల్లోని వెయిటింగ్ లిస్ట్ నుంచి మీ పేరును తొలగిస్తారు. ఇక వేరే రైలులో బెర్త్ కన్ఫార్మ్ అయ్యాక మీరు ప్రయాణించకపోతే రీఫండ్ కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. చాలామందికి తెలియక ఈ ఆప్షన్ ఎంచుకోవడం లేదు. దీంతో టికెట్ కన్ఫార్మ్ అవ్వక చివరి నిమిషంలో వేరే ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంచుకుంటున్నారు. ఇదే వికల్ప ఆప్షన్ ఎంచుకోవడం వల్ల మీకు అదే రూట్‌లో వేర్వేరు స్టేషన్ల నుంచి బయల్దేరే ట్రైన్లలో మీకు బెర్త్ లభించవచ్చు.

# గ్లోబల్ స్టార్ అక్కడ ఫోర్త్ ప్లేస్‌లో కూడా లేడా?



టాలీవుడ్ స్టార్ హీరోల్లో నెంబరింగ్ గేమ్ ప్రధానంగా నడుస్తోంది. పాన్ ఇండియా సినిమాల ప్రవాహం మొదలైన దగ్గరి నుంచి ఏ స్టార్ హీరో బాక్సాఫీస్ సత్తా ఎంత అన్నది ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే కొంత మంది హీరోలు తమ క్రేజీ మూవీలతో బాక్సాఫీస్ వద్ద సోలోగా వందల కోట్ల వసూళ్లని రాబట్టి టాప్ పొజిషన్‌లో ఉన్నారు. అయితే ఈ రేసులో ఇద్దరు ముగ్గురు స్టార్ హీరోలు వెనకబడిపోయారు. వారిలో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ఎక్కడ? ఏ స్థానంలో ఉన్నారన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఆ తరువాత కూడా అదే తరహాలో భారీ పాన్ ఇండియా సినిమాలుచేస్తూ బాక్సాఫీస్‌ని కొల్లగొడుతున్నాడు. ఫస్ట్ ప్లేస్‌లో ప్రభాస్ స్థిరపడిపోవడంతో తరువాతి స్థానం ఎవరిదన్నది ఆసక్తికరంగా మారింది. సన్నీ డియోల్ జోరు మామూలుగా లేదుగా ఆ తరువాత ప్లేస్‌ని ఎవరూ ఊహించని విధంగా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ సొంతం చేసుకుని అందరికి షాక్ ఇచ్చాడు. బన్నీ నటించిన -పుష్ప 2- మూవీ ప్రపంచ వ్యాప్తంగా ఏ స్థాయి సంచలనాలు సృష్టించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. భారీ అంచనాల మధ్య విడుదలై ఆసక్తికరమైన కంటెంట్‌తో బాక్సాఫీస్ వద్ద సంచలనాలు సృష్టించింది. ప్రపంచ వ్యాప్తంగా రూ.1705 కోట్లు రాబట్టి బన్నీని రెండవ స్థానంలో నిలబెట్టింది. ప్రస్తుతం బన్నీ ఈ రేంజ్‌కి మించిన సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రావడానికి రెడీ అవుతున్నాడు. చరణ్ మాస్ పవర్.. సౌత్ ఇండియాలో తిరుగులేని నెంబర్ వన్ హిట్! ఇక మూడవ ప్లేస్‌ని గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ దక్కించుకుంటాడని అంతా భావించారు కానీ ఆ స్థానాన్ని మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ సొంతం చేసుకున్నాడు. కొరటాల శివ దర్శకత్వంలో ఎన్టీఆర్ నటించిన యాక్షన్ డ్రామా -దేవర-. ఎన్టీఆర్ డ్యుయెల్ రోల్‌లో నటించిన ఈ మూవీ భారీ అంచనాల మధ్య విడుదలై ఆశించిన స్థాయిలో మాత్రం వసూళ్లని రాబట్టలేకపోయింది. ఫైనల్‌గా రూ.420 కోట్లని రాబట్టి పాన్ ఇండియా స్టార్‌ల రేస్‌లో వసూళ్ల పరంగా ఎన్టీఆర్‌ని నాలుగవ స్థానంలో నిలబెట్టింది. ెూశ్రీంశీ =ఘుఃు - ఇరాన్ (ఎం) యుఎస్ వార్: స్టార్ హీరో 'ఎయిర్‌లిఫ్ట్' సీక్వెల్ ప్లాన్? ఇదిలా ఉంటే స్టార్ హీరోలంతా పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ల కోసం ఎదురు చూస్తున్న వేళ సైలెంట్‌గా వచ్చేసి తేజ సజ్జ ఫిఫ్త్ ప్లేస్‌ని ఆక్రమించేశాడు. ప్రశాంత్ వర్మ డైరెక్షన్‌లో రూపొందిన ఫాంటసీ యాక్షన్ మూవీ -హను మాన్-. భారీ బడ్జెట్‌తో రూపొందిన ఈ మూవీ పాన్ ఇండియా వైడ్‌గా బ్లాక్ బస్టర్ అనిపించుకుని బాక్సాఫీస్ వద్ద రూ.296 కోట్లు రాబట్టింది. ఈ సంక్రాంతి విడుదలైన -మన శంకరప్రసాద్‌గారు-తో (295 కోట్లు) మెగాస్టార్ ఆరవ ప్లేస్‌ని, రూ.286 కోట్లతో ఓజీ మూవీతో పవన్ కల్యాణ్ ఏడవ ప్లేస్‌ని, సంక్రాంతికి వస్తున్నాం- (260 కోట్లు)తో వెంకటేష్ ఎనిమిదవ ప్లేస్‌ని, -రంగస్థలం- (215 కోట్లు)తో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తొమ్మిదవ ప్లేస్‌ని, సరిలేరు నీకెవ్వరు (210 కోట్లు)తో మహేష్ పదవ ప్లేస్‌ని దక్కించుకున్నారు. రానున్న -పెద్ది-, వారణాసి సినిమాలతో ఈ ప్లేస్‌లు మారే అవకాశం ఉంది.

# అప్పుడు చరణ్ క్లాస్‌మేట్.. కట్ చేస్తే ఇప్పుడు తల్లిగా చేసింది.. ఈ హీరోయిన్ ఎవరో తెలుసా.?



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తన మ్యాసీవ్ మాస్ ఎక్స్‌ట్రావగాంజా 'పెద్ది' తో బాక్సాఫీస్‌ను అదరగొట్టడానికి సిద్ధమవుతున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ షాట్ గ్లింప్స్, అలాగే ఫస్ట్ సింగిల్ "చికిరి చికిరి"కు వచ్చిన సెన్సేషనల్ రెస్పాన్స్‌తో సినిమా దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. టాలీవుడ్‌లో స్టార్ హీరోల కొడుకులు స్టార్ హీరోలు అవుతారనే గ్యారెంటీ ఉండదు. సినిమా పరిశ్రమలో ప్రతిభ ఎంత ముఖ్యమో మనందరికీ తెలిసిందే.. సరైన ప్రతిభ లేకపోతే ఎంత కష్టపడినా కొన్నిసార్లు ఫలితం దక్కకపోవచ్చు. అయితే, మెగాస్టార్ చిరంజీవి తనయుడు రామ్ చరణ్ తండ్రిని మించిన తనయుడిగానే ఎదిగారు. ఆయన పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపును సంపాదించుకొని, తండ్రికి తగ్గ తనయుడిగా తన సత్తాను చాటుకున్నారు. సినిమా సినిమాకు వేరియేషన్స్ చూపిస్తూ ప్రేక్షకులను అలరిస్తూ గ్లోబల్ స్టార్ గా పేరు తెచ్చుకున్నారు చరణ్.

**ఒకే ఒక్క సీన్ సినిమా రేంజ్‌నే మార్చేసింది.. కట్ చేస్తే రూ.400కోట్ల బ్లాక్ బస్టర్**

ప్రస్తుతం చరణ్ పెద్ది సినిమాలో నటిస్తున్నారు. బుచ్చి బాబు సన దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతుంది. ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలవాలని అభిమానులు కోరుకుంటున్నారు. ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్స్, సాంగ్స్ సినిమా పై అంచనాలను భారీగా పెంచేశాయి. అయితే, రామ్ చరణ్‌కు సంబంధించిన ఒక ఆశ్చర్యకరమైన విషయం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఆయన క్లాస్‌మేట్ అయిన ఒక హీరోయిన్ ఆయనకు ఒక సినిమాలో తల్లిగా నటించారని మీకు తెలుసా.? వినడానికి ఆశ్చర్యంగా అనిపించినా ఇది నిజం. ఆ హీరోయిన్ మరెవరూ కాదు, టాలీవుడ్ హాట్ బ్యూటీ శ్రియా శరన్. స్టార్ హీరో రామ్ చరణ్, హీరోయిన్ శ్రియా శరన్ ఇద్దరూ నటనకు సంబంధించి ఒకేచోట శిక్షణ తీసుకున్నారు. ఈ విధంగా వారు క్లాస్‌మేట్స్ అయ్యారు. కాగా ఆర్ఆర్ఆర్ సినిమాలో రామ్ చరణ్ చిన్నప్పటి పాత్రకు శ్రియ తల్లిగా నటించింది. శ్రియ చరణ్ కంటే మూడేళ్లు పెద్దది కావడం గమనార్హం. శ్రియ చరణ్ కంటే చాలా సంవత్సరాల ముందే సినిమా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి, సీనియర్ నటిగా తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పర్చుకుంది. మెగా హీరోలతో శ్రియ నటించిన మెజారిటీ సినిమాలు బాక్స్ ఆఫీస్ వద్ద విజయం సాధించాయి. శ్రియ సీనియర్ హీరోయిన్ అయినప్పటికీ, యువతలో ఆమెకు ఉన్న క్రేజ్ ఏ మాత్రం తగ్గలేదు. ఆమె ప్రస్తుతం నటనకు ప్రాధాన్యం ఉన్న పాత్రలకే ప్రాధాన్యత ఇస్తున్నారు.



## రామ్ చరణ్ డ్యాన్స్ పై చిరు రియాక్షన్.. పెద్ది గురించి స్పెషల్ ట్వీట్..

రామ్ చరణ్ డ్యాన్స్ లో ఉండే గ్రేస్, పవర్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. మరోసారి తన డ్యాన్స్ తో కుమ్మేశాడు చెర్రీ. తాజాగా విడుదలైన రై రై రా రా సాంగ్ లో మాస్ గెటప్ లో చరణ్ చేసిన డ్యాన్స్ మరో లెవల్ అన్నట్లు ఉంది. ఇక వాయిస్ తో ఏఆర్ రెహమాన్ మరోసారి మ్యాజిక్ క్రియేట్ చేశాడు. ప్రస్తుతం ఈ సాంగ్ వీడియో యూట్యూబ్ లో దూసుకుపోతుంది. తాజాగా చెర్రీ డ్యాన్స్ పై చిరు ట్వీట్ చేశారు. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తన మ్యాసీవ్ మాస్ ఎక్స్‌ట్రావగాంజా 'పెద్ది' తో బాక్సాఫీస్‌ను అదరగొట్టడానికి సిద్ధమవుతున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ షాట్ గ్లింప్స్, అలాగే ఫస్ట్ సింగిల్ "చికిరి చికిరి"కు వచ్చిన సెన్సేషనల్ రెస్పాన్స్‌తో సినిమా దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. దర్శకుడు బుచ్చిబాబు సానా ఈ చిత్రాన్ని ఎపిక్ స్కేల్‌లో తెరకెక్కిస్తూ, రామ్ చరణ్‌ను పూర్తిగా రగ్గడ్ అవతార్‌లో చూపిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌ను వెంకట సతీష్ కిలారు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. సంగీతాన్ని ఆస్కార్ విజేత ఎఆర్ రెహ్మాన్ సమకూరుస్తున్నారు. తాజాగా మేకర్స్ రెండో సింగిల్ "రై రై రా రా"ను విడుదల చేశారు. ఏఆర్ రెహ్మాన్ స్వయంగా ఆలపించిన ఈ పవర్ ఫుల్ డ్యాన్స్ నంబర్ పల్సేటింగ్ బీట్స్, ఇన్‌ఫెక్షియస్ రిథమ్‌తో అదిరిపోయే మాస్ ఎనర్జీని అందిస్తోంది. స్టార్ ఎంట్రీ సాంగ్ ఎలా ఉండాలో కొత్త బెంచ్‌మార్క్ సెట్ చేస్తూ, భారతీయ సినిమాలోనే అత్యంత భారీ, ఎలక్ట్రిఫైయింగ్ ఇంట్రడక్షన్ నంబర్‌లలో ఒకటిగా నిలిచేలా రూపుదిద్దుకుంది. రామ్ చరణ్ తన ట్రేడ్‌మార్క్ మాస్ ఎనర్జీ, గ్రేస్‌ఫుల్ ఫినెస్ తో అదరగొట్టారు. ఆయన ఫ్లూయిడ్ మూవ్‌మెంట్స్, పవర్‌ఫుల్ ఫుట్‌వర్క్, కరిస్మాటిక్ ఎక్స్‌ప్రెషన్స్ ఈ పాటను ఇన్‌స్టంట్ చార్ట్‌బస్టర్‌గా మార్చేశాయి. జానీ మాస్టర్ అందించిన డైనమిక్ కొరియోగ్రఫీ విజువల్ ట్రీట్ గా నిలిచింది. అనంత శ్రీరామ్ రాసిన సాహిత్యం పూర్తి మాస్ అప్పీల్‌తో ఆకట్టుకుంది, ప్రతి లైన్ రామ్ చరణ్ స్క్రీన్ ప్రెజెన్స్‌ను మరింత ఎలివేట్ చేస్తోంది. ప్రొడక్షన్ డిజైనర్ అవినాష్ కొల్లా అందించిన విజువల్ సెటప్, సినిమాటోగ్రాఫర్ =. రత్నవేలు గ్రాండియర్ లెన్సింగ్‌తో ఈ సాంగ్ లార్జ్ స్క్రీన్ ఫీస్ట్‌గా నిలిచింది. ఈ భారీ స్టార్ ఎంట్రీ నంబర్ రామ్ చరణ్ అద్భుతమైన స్క్రీన్ ప్రెజెన్స్‌ను సెలబ్రేట్ చేస్తూ, సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లింది. భారతీయ సినీ చరిత్రలోనే బిగ్గెస్ట్ ఇంట్రడక్షన్ సాంగ్‌లలో ఒకటిగా నిలిచింది. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తోంది. శివ రాజ్ కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మ, బోమన్ ఇరానీ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. పెద్ది ఏప్రిల్ 30న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ కానుంది. సమ్మర్ హాలిడే సీజన్‌ను డామినేట్ చేయడానికి ఇది పర్ఫెక్ట్ టైం. ఇదిలా ఉంటే.. రామ్ చరణ్ డ్యాన్స్ పై చిరంజీవి రియాక్ట్ అయ్యారు. రామ్ చరణ్ ను ఇలా చూడటం నాకు అపారమైన గర్వాన్ని నింపుతుంది. అతను కదిలే విధానం చూడటానికి ఆనందంగా ఉందని ట్వీట్ చేశారు.




## దళపతి విజయ్‌తో విడాకులు.. భరణంగా సంగీతకు ఎన్ని కోట్లు రానున్నాయంటే?

**కోలీవుడ్ స్టార్ హీరో, టీవీకే పార్టీ అధినేత విజయ్ దళపతి విడాకుల వ్యవహారం ఇప్పుడు సినిమా ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. విజయ్ తో విడాకులు కావాలంటూ ఆయన భార్య సంగీత దాఖలు చేసిన పిటిషన్ త్వరలోనే విచారణకు రానుంది. కోలీవుడ్ స్టార్ హీరో, టీవీకే పార్టీ అధినేత దళపతి విజయ్ నుంచి విడాకులు కావాలంటూ ఆయన భార్య సంగీత కోర్టు మెట్లెక్కిన సంగతి తెలిసిందే. ఈ మేరకు ఆమె తమిళనాడులోని చెంగల్పట్టు ఫ్యామిలీ కోర్టులో విడాకుల పిటిషన్ దాఖలు చేసింది. ఈ సందర్భంగా ఓ ప్రముఖ నటితో విజయ్ కు అఫైర్ ఉందని సంగీత ఆరోపించింది. ఈ క్రమంలో తన కుటుంబ పోషణ, జీవనోపాధి కింద విజయ్ ఆస్తుల్లో 50 శాతం చెల్లించాలని ఆమె కోర్టును కోరింది. కాగా దళపతి విజయ్ ఆస్తుల విలువ సుమారు రూ. 600 కోట్లు. మరి ఇప్పుడీ ఆస్తుల్లో 50 శాతం అంటే సంగీతకు దక్కుతుందా? అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. సోషల్ మీడియాలో ఎక్కువగా చర్చకు వస్తున్న ప్రశ్న ఏమిటంటే..ఒక వేళ తీర్పు సంగీతకు అనుకూలంగా వస్తే, విజయ్ తన ఆస్తులలో 50% ఇవ్వాల్సి వస్తుందా? లేదా? అనేది ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం జోహో సీఈవో శ్రీధర్ వెంబు, ప్రమీలా శ్రీనివాసన్ డైవోర్స్ దేశంలో అత్యంత ఖరీదైన విడాకులుగా పరిగణిస్తున్నారు. అలాగే హృతిక్ రోషన్, సుస్సాన్ ఖాన్ విడాకుల సమయంలో, అతను తన భార్యకు దాదాపు రూ.380 కోట్ల విలువైన ఆస్తిని ఇచ్చాడు. ఇప్పుడు విజయ్ కూడా రూ.600 కోట్ల ఆస్తులలో సంగీతకు 50% వాటా ఇస్తాడా? అన్నది ప్రధాన ప్రశ్న. అయితే పాశ్చాత్య దేశాలలో లాగా భారత చట్టం ఆస్తిని 50-50 శాతం విభజించడాన్ని తప్పనిసరి చేయలేదు. విడాకులు తీసుకున్న తర్వాత భార్యకు తన భర్త ఆస్తిలో 50% ఇవ్వాలని భారత చట్టం ఆదేశించదు. '50-50 ఆస్తి విభజన' నమూనా కొన్ని పాశ్చాత్య దేశాలలో సాధారణం, కానీ భారతదేశంలోని చట్టాలు భిన్నంగా ఉంటాయి. భార్యాభర్తలిద్దరి ఆదాయం, ఇంటి ఖర్చులు, పిల్లల అవసరాలు తదితర అంశాలను కోర్టు నిశితంగా పరిశీలిస్తుంది. ప్రతి కేసు భిన్నంగా ఉంటుంది. అలాగే, దళపతి విజయ్ సంపాదించిన ఆస్తిలో అతని సొంత ఆస్తి? అతని తండ్రి సంపాదించిన ఆస్తి ఎంత? మొదలైన అంశాలను పరిగణణలోకి తీసుకుంటుంది. ఆ తర్వాతే విడాకుల భరణంపై ఓ అంచనాకు వస్తున్నారా?**



## జిమ్‌లో టోన్డ్ బాడీ కోసం సంయుక్త కష్టం చూసారా?






తాజాగా బ్లూ బాడీ ఫిట్ జిమ్నాస్టిక్ దుస్తులను ధరించి సంయుక్త జిమ్ లో చెమటలు చిందిస్తున్న ఫోటోలు వైరల్ గా మారుఉన్నాయి.

టాలీవుడ్ గోల్డెన్ లెగ్ సంయుక్త మీనన్ గురించి తెలుగుసుకునే కొద్దీ ఇంట్రెస్టింగ్ విషయాలున్నాయి. టాలీవుడ్‌లో వరుస విజయాలతో దూసుకుపోతున్న మలయాళ ముద్దుగుమ్మ సంయుక్త మీనన్ ఇటీవల తన ఫిట్‌నెస్ మంత్రంతో నెటిజన్ల గుండెల్లో మంటలు రేపుతోంది. జిమ్‌లో కఠినమైన కసరత్తులు చేస్తూ, చెమటలు చిందిస్తున్న ఫోటోలను ఈ బ్యూటీ నిరంతరం సోషల్ మీడియాలో షేర్ చేస్తోంది. తాజాగా బ్లూ బాడీ ఫిట్ జిమ్నాస్టిక్ దుస్తులను ధరించి సంయుక్త జిమ్ లో చెమటలు చిందిస్తున్న ఫోటోలు వైరల్ గా మారుఉన్నాయి. దీనికి -ఫీల్ ది బర్న్ బేబి- అంటూ ఇచ్చిన క్యాప్షన్ తన శ్రమకు అద్దం పడుతోంది. పర్ఫెక్ట్ ఫిజిక్ కోసం సంయుక్త పడుతున్న తపన చూస్తుంటే.. అందగత్తెలకు కేవలం అదృష్టం మాత్రమే కాదు.. అంకితభావం కూడా ఉండాలని నిరూపిస్తోంది. గ్లోబల్ స్టార్ అక్కడ ఫోర్త్ ప్లేస్‌లో కూడా లేడా? ెూఎజవతీఅంవవఎవత్ జిమ్‌లో సంయుక్త చేస్తున్న వర్కవుట్స్ చూస్తుంటే ఫిట్‌నెస్ విషయంలో ఈ భామకు ఉన్న మక్కువ అర్థమవుతోంది. టైట్ ఫిట్ జిమ్ వేర్‌లో హాలి గాళ్ కనిపిస్తున్న తీరు, ఆ బాడీ లాంగ్వేజ్ అభిమానుల మనసు దోచుకుంటున్నాయి. అందానికి ప్రతిభ తోడవ్వడమే కాదు.. నిరంతరం కష్టించే తత్వం ఉండటం వల్లే ఈరోజు పరిశ్రమలో అగ్ర హీరోయిన్ హోదా దక్కుతోంది. ఈ ఫోటోషూట్ ఇప్పుడు కుర్రకారులో కొత్త స్ఫూర్తిని నింపుతూ.. సోషల్ మీడియాలో ట్రెండింగ్‌గా మారింది. ెూశ్రీంశీ =ఘుఃు - కథ నచ్చితే చిన్న పాత్రలైనా చేస్తా సంయుక్త మీనన్ కెరీర్‌లో దిగ్గజ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ అండదండలు, సపోర్ట్ పెద్ద ప్లస్ పాయింట్‌గా నిలిచాయి. తనలోని నటనను గుర్తించి వరుసగా అవకాశాలు కల్పించడంలో మాటల మాయావి పాత్ర కీలకం. సరైన కథలను ఎంచుకుంటూ.. తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును తెచ్చుకుంటున్న ఈ బ్యూటీ అటు గ్లామర్ పరంగా, ఇటు పెర్ఫార్మెన్స్ పరంగా ఇండస్ట్రీలో ఒక వెలుగు వెలుగుతోంది. సంయుక్త గోల్డెన్ లెగ్ ప్రయాణం! కేరళకు చెందిన సంయుక్త మీనన్ మలయాళ చిత్ర పరిశ్రమ ద్వారా సినీ రంగ ప్రవేశం చేసింది. మొదట చిన్న చిన్న పాత్రలతో తన ప్రస్థానాన్ని మొదలుపెట్టినా, తనలోని నటనతో అతి త్వరగానే గుర్తింపు పొందింది. -తీవండి- వంటి చిత్రాలు ఆమెకు మలయాళంలో మంచి బ్రేక్ ఇచ్చాయి. భాష ఏదైనా పాత్రలో లీనమై నటించడమే ఈ భామ విజయ రహస్యం. తెలుగులోకి -భీమ్లా నాయక్- చిత్రంతో అడుగుపెట్టిన సంయుక్త, మొదటి సినిమాతోనే టాలీవుడ్ ప్రేక్షకుల మనసు గెలుచుకుంది. ఆ తర్వాత వచ్చిన బింబిసార, సార్, విరూపాక్ష చిత్రాలు వరుసగా బాక్సాఫీస్ వద్ద ఘనవిజయాలు సాధించడంతో ఆమెను ఇండస్ట్రీ -గోల్డెన్ లెగ్-గా పిలవడం మొదలుపెట్టింది. నటించిన ప్రతి సినిమా సూపర్ హిట్ కావడంతో స్టార్ హీరోల కళ్లలో పడింది. సన్నీ డియోల్ జోరు మామూలుగా లేదుగా సంయుక్త కెరీర్‌లో వైవిధ్యం స్పష్టంగా కనిపిస్తుంది. కేవలం అందాల ప్రదర్శనకే పరిమితం కాకుండా, కథలో ప్రాధాన్యత ఉన్న పాత్రలను మాత్రమే ఎంచుకుంటోంది. గ్రామీణ యువతిగా, మోడ్రన్ అమ్మాయిగా, భయపెట్టే పాత్రలో ఇలా ప్రతి పాత్రలోనూ వైవిధ్యం చూపిస్తూ నటిగా తన స్థాయిని పెంచుకుంది. అందుకే నేడు తనకు భారీ బడ్జెట్ చిత్రాల్లో అవకాశాలు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుత సినిమాలు.. నిఖిల్ సిద్ధార్థ్ హీరోగా నటిస్తున్న ప్రతిష్టాత్మక పీరియడ్ డ్రామా -స్వయంభు-లో సంయుక్త మీనన్ కథానాయికగా నటిస్తోంది. ఈ సినిమా కోసం సంయుక్త ప్రత్యేకంగా గుర్రపు స్వారీ, యుద్ధ విద్యల్లో శిక్షణ తీసుకుంది. ప్రస్తుతం ఈ చిత్ర షూటింగ్ శరవేగంగా సాగుతోంది. ఇందులో ఆమె లుక్ చాలా పవర్‌ఫుల్‌గా ఉండబోతోందని సమాచారం. మహారాగ్ని: క్వీన్ ఆఫ్ క్వీన్స్ అనే హిందీ చిత్రంలోను నటిస్తోంది. బాలీవుడ్ లెజెండ్ కాజోల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామాతో సంయుక్త బాలీవుడ్‌లోకి అడుగుపెడుతోంది. ఇందులో సంయుక్త -మోహిని- అనే కీలక పాత్రలో నటిస్తోంది. ప్రభుదేవా కూడా ఈ చిత్రంలో ఒక ముఖ్య పాత్ర పోషిస్తున్నారు. చరణ్ మాస్ పవర్.. సౌత్ ఇండియాలో తిరుగులేని నెంబర్ వన్ హిట్! ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ ముంబై పరిసరాల్లో జరుగుతోంది. ఉత్తరాది ప్రేక్షకులను కూడా ఆకట్టుకోవడానికి సంయుక్త సిద్ధమైంది. మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ - దర్శకుడు జీతూ జోసెఫ్ కాంబినేషన్‌లో వస్తున్న భారీ యాక్షన్ థ్రిల్లర్ రామ్ లోను నటిస్తోంది. లోకేష్ కనగరాజ్ సమర్పణలో, రాఘవ లారెన్స్ హీరోగా నటిస్తున్న -బెంజ్-లో సంయుక్త కథనాయిక. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. స్లమ్ డాగ్: 33 టెంపుల్ రోడ్ అనే మరో వైవిధ్యమైన ప్రాజెక్ట్ లోను సంయుక్త నటిస్తోంది.

# అంటార్కిటికాలో వారణాసి

ఇటీవలే జార్జియాలో 'వారణాసి' చిత్రం తాలూకు మేజర్ షెడ్యూల్ పూర్తయింది. అక్కడ రామాయణం నేపథ్య కీలక ఘట్టాలను తెరకెక్కించినట్లు తెలిసింది. మహేష్‌బాబు కథానాయకుడిగా రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ గ్లోబల్ యాక్షన్ అడ్వెంచర్ మూవీ శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్నది. వచ్చే ఏడాది ఏప్రిల్ 7న వరల్డ్‌వైడ్‌గా ఈ సినిమా విడుదలకానుంది. ఈ సినిమా షూటింగ్ షెడ్యూల్‌కు సంబంధించిన తాజా అప్‌డేట్‌ను చిత్ర కథానాయిక ప్రియాంకచోప్రా తన సోషల్‌మీడియా ద్వారా పంచుకుంది. ఆమె తాజా హాలీవుడ్ చిత్రం 'ది బ్లఫ్' ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఇందులో ప్రియాంకచోప్రా అభినయాన్ని ప్రశంసిస్తూ మహేష్‌బాబు ఓ పోస్ట్ పెట్టారు. దీనికి ప్రియాంక చోప్రా 'థాంక్యూ మై ఫ్రెండ్.. త్వరలో అంటార్కిటికాలో కలుద్దాం' అని రిప్లై ఇచ్చింది. దాంతో 'వారణాసి' తదుపరి షెడ్యూల్‌పై అప్‌డేట్ వచ్చిందంటూ అభిమానులు ఈ న్యూస్‌ను షేర్ చేస్తున్నారు. భూమిపై అత్యంత శీతల ప్రాంతమైన అంటార్కిటికాలో షూటింగ్ జరపడం కష్టసాధ్యంగా భావిస్తారు. రవాణా సౌకర్యాలతో పాటు అక్కడ వసతి ఏర్పాట్లు చేసుకోవడం సవాళ్లతో కూడుకున్న వ్యవహారం. అందుకే కొన్ని హాలీవుడ్ సినిమాలు తప్ప ఇప్పటివరకు ఏ భారతీయ సినిమా అక్కడ షూటింగ్ జరుపుకోలేదు. తొలిసారి ఈ ప్రయత్నం చేస్తున్నారు దర్శకుడు రాజమౌళి. భారతీయ పురాణాలు, టైమ్ ట్రావెల్ కలబోసిన సాహసగాథగా అత్యంత భారీ వ్యయంతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ప్రియాంకచోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ తదితరులు ప్రధాన పాత్రల్ని పోషిస్తున్నారు.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com